Published from Kakinada

PRGI NO:APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కాకినాడ | సంపుటి:01 | సంచిక:298 | శనివారం | డిసెంబరు 13, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

KAKINADA | Vol.No.01 | Issue No.298 | Saturday | 13,December 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

## భూకంపాల నివారణ కోర్టు పనా?

### పిటిషనర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



న్యూఢిల్లీ:భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌ను తిరస్కరిస్తూ, "అయితే ఇప్పుడు ప్రతి ఒక్కరినీ చంద్రుడిపైకి తరలించాలా?... అయినా భూకం పాల నివారణ కోర్టు పనా?" అని ఘాటుగా వ్యాఖ్యానిం చింది. భారత్‌లో సుమారు 75 శాతం మంది ప్రజలు భూకం పాలు సంభవించే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్నారని, వారి భద్రత కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఓ పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జపాన్‌లో భూకం పాలు వచ్చినా అక్కడి ఆధునిక సాంకేతికత, పటిష్టమైన భవన నిర్మాణాల వల్ల నష్టం తక్కువగా ఉంటుందని పిటిషన్‌లో ప్రస్తావిం చారు. అదే తరహాలో ఇక్కడ కూడా ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, విపత్తు నిర్వహణ చర్యలు చేపట్టేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు.జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వాదనలను తోసిపుచ్చింది. "మన దేశ పరిస్థితులను జపాన్‌తో ఎలా పోలుస్తారు? అలా పోల్చాలంటే ముందు మన దేశంలోకి అగ్నిపర్వతాలను తీసుకురావాలి. భూకంపాల నష్టాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాల్సింది ప్రభుత్వం... న్యాయస్థానం కాదు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెబుతూ పిటిషన్‌ను కొట్టివేసింది.హిమాలయాల కారణంగా భారతదేశం కూడా భూకంప ప్రభావిత దేశమని, ప్రమాదకర ప్రాంతాల్లో భవన నిర్మాణ నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు ఎప్పటినుంచో సూచిస్తున్నారు.

"పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన విశాఖపట్నం, ఇప్పుడు టెక్నాలజీ హబ్‌గా రూపుదిద్దుకుంటోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో బలమైన ఐటీ పర్యావరణ వ్యవస్థను (ఎకో సిస్టం) నిర్మిస్తున్నామని, అందులో భాగంగానే ప్రపంచ ప్రఖ్యాత ఐటీ సంస్థలు విశాఖకు తరలివస్తున్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో కాగ్నిజెంట్ సీఈఓ రవి కుమార్ కీలక ప్రకటన చేశారు. తమ సంస్థ ద్వారా విశాఖలో 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.కాగ్నిజెంట్ సంస్థ మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో ఈ అత్యాధునిక క్యాంపస్‌ను నిర్మించ నుంది. 2033 నాటికి మూడు దశల్లో నిర్మాణం పూర్తి కానుండగా, మొదటి దశను 2026 నాటికి అందుబాటులోకి తీసుకురానున్నారు. అప్పటివరకు తాత్కాలిక కార్యాలయంలో కార్యకలాపాలు కొనసాగుతాయి. ఈ క్యాంపస్‌లో ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి భవిష్యత్ సాంకేతికతలపై దృష్టి సారించనున్నారు."




# టూరిజానికే కాదు..!!

2 లో

# టెక్నాలజీకి కేంద్రంగా విశాఖ

135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా విశాఖ ఎకనమిక్ రీజియన్

కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ కంపెనీల కార్యకలాపాలకు శ్రీకారం

విశాఖను టెక్నాలజీ కేంద్రంగా, నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దుతామన్న సీఎం

కాగ్నిజెంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని సీఎం సమక్షంలో కాగ్నిజెంట్ సీఈఓ ప్రకటన

కొత్త కంపెనీల రాకతో రూ.3,740 కోట్ల పెట్టుబడులు, 41,700 ఉద్యోగాలు

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్ నగర పర్యటనలో ఉన్న అఖిలేశ్ యాదవ్, జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిరువురు జాతీయ రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం.రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అఖిలేశ్ యాదవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సపోర్ట్ లేకపోతే కేంద్రంలో బీజేపీ ఉండేది కాదు: అఖిలేశ్ యాదవ్



హైదరాబాద్ సదర్ సమ్మేళనంలో పాల్గొన్న అఖిలేశ్ యాదవ్

ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం

వచ్చే ఎన్నికల్లో యూపీలో జెండా పాతేస్తామని ధీమా

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ మద్దతు లేకపోయి ఉంటే, కేంద్రంలో బీజేపీ కూటమి తిరిగి అధికారంలోకి వచ్చేదే కాదని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగిన సదర్ సమ్మేళనం ఉత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అఖిలేశ్ మాట్లాడుతూ, "మనం వేర్వేరు రాజకీయ పార్టీల్లో ఉండొచ్చు, కానీ మనమంతా ఒక్కటే. ఇవాళ మనం ఇక్కడ రాజకీయాలకు అతీతంగా కలుసుకున్నాం" అని అన్నారు.
భవిష్యత్తులో ఈ ఉత్సవాన్ని మరింత గొప్పగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.

## పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్



రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సువర్ణవకాశం

పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో అనుమతులు

స్పీడ్ ఆఫ్ బిజినెస్ కు ప్రభుత్వ హామీ

పెట్టుబడులకు రాష్ట్రం స్వర్గ ధామం

రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
దేశంలోనే పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రం అనుకూలంగా ఉందని ఈ అవకాశాన్ని పెట్టుబడిదారులు అందిపుచ్చుకుని పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్ లో మూడు రోజుపాటు నిర్వహించే ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్ పో 2025 ను శుక్రవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

## ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పురోగతిపై సీఎం చంద్రబాబు ఏరియల్ విజిట్



ఐటీ, టూరిజం హబ్ సహా భోగాపురం ఎయిర్ పోర్టు పనుల్ని హెలికాప్టర్ నుంచి తిలకించిన సీఎం

విశాఖ ఎకనామిక్ రీజియన్ లో కనెక్టివిటీపై అధికారులకు సూచనలు



## మరోసారి అన్నాహజారే నిరాహార దీక్ష

జనవరి 30న నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు వెల్లడి



## విశాఖ నగరాలతో కాదు... ప్రపంచంతో పోటీ పడుతోంది మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం:
విశాఖపట్నం ఇప్పుడు దేశంలోని ఇతర నగరాలతో కాకుండా ప్రపంచంతో పోటీ పడుతోందని, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు విశాఖను ఒక పవర్‌హౌస్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ విశాఖలో తన శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయడం చారిత్రక మైలురాయి అని ఆయన అభివర్ణించారు. శుక్రవారం నాడు విశాఖ మధురవాడలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్న తీరును, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.

## కాపుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు పెద్దపీట



బ్రాహ్మణ, ఆర్యవైశ్య, కమ్మ, రెడ్డి, క్షత్రియ, ఇతర ఈబీసీ కులాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

త్వరలో నూతన విధానంలో విదేశీ విద్యా పథకం పునరుద్ధరణ : మంత్రి సవిత

ఈడబ్ల్యూఎస్ చైర్మన్లు, డైరెక్టర్లతో మంత్రి సవిత ఆత్మీయ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :
బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరహాలో అన్ని ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ లో కూడా క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీల ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూ ఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్తను తీర్చిదిద్దే లక్ష్యం లో భాగంగా ప్రతి నియోజక వర్గం లోనూ ఏర్పాటు చేయనున్నట్లు ఎంఎ స్ఎంఈ పార్కుల్లో ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గీయులకు ప్రాధాన్యమిస్తున్నామని వెల్లడిం చారు. అమరావతిలో రాష్ట్ర సచివాలయంలో ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లతో మంత్రి సవిత శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గీయుల ఆర్థిక వృద్ధికి ఆయా కార్పొరేషన్ల ఆధ్వర్యంలో చేపట్టాలని సంక్షేమ పథకాల అమలుపై సమావేశంలో చర్చించారు. ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ఆయా కుల సంఘాల ప్రతినిధులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించి, అభిప్రాయాలు తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కాపు, బ్రాహ్మణ, ఆర్యవైశ్య, కమ్మ, రెడ్డి, క్షత్రియ, ఇతర ఈబీసీ కులాల సాధికారితకు పలు సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ఈడబ్ల్యూ ఎస్ కులాల అభ్యున్నతే సీఎం చంద్రబాబు ప్రధాన లక్ష్యమన్నారు. వివిధ పథకాల అమలులో భాగంగా 2025-26 బడ్జెట్ లో ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్లకు కూటమి ప్రభుత్వం రూ.10,608.61 కోట్లు కేటాయించిందన్నారు. వాటిలో ఈబీసీలకు రూ. 915.28 కోట్లు, కమ్మ కార్పొరేషన్ కు రూ.1,711.42 కోట్లు, రెడ్డి కార్పొరేషన్ కు రూ.1,946.36 కోట్లు,

# సంపాదకీయం

## ఐదేళ్లలో 9 లక్షలు.. పౌరసత్వం వదులుకున్న భారతీయులు




14 ఏళ్లలో 20 లక్షలు.. ఇదీ భారత పౌరసత్వం వదులుకున్న వారి సంఖ్య. వీరిలో గత ఐదేళ్లలోనే 9 లక్షల మంది ఉన్నారు. అంటే, 2011 నుంచి 2020 వరకు 9 సంవత్సరాలలో 11 లక్షల మంది భారతీయులు తమకు ఈ దేశ పౌరసత్వం వద్దు అని అంటే... గత ఐదేళ్లలోనే అందులో 80 శాతం మంది పౌరసత్వం త్యజించారు. ఈ గణాంకాలను తాజాగా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ పార్లమెంటుకు వెల్లడించారు. దేశ పౌరసత్వం విషయంలో పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత పౌరసత్వం వదులుకుంటున్న వారి రికార్డులను ఏటా భద్రపరుస్తున్నట్లు చెప్పారు. ఈ లెక్కన 2011-19 మధ్య 11.89 లక్షల మంది పైగా పౌరసత్వం వద్దని చెప్పినట్లు పేర్కొన్నారు.పద్నాలుగేళ్లలో 20 లక్షలమంది పౌరసత్వం త్యజించారంటే.. వీరంతా విదేశీ పౌరసత్వాన్ని ఎంచుకున్నట్లే. ఇక 5 ఏళ్లలో 9 లక్షల మంది భారత పౌరసత్వ కాదని విదేశీ పౌరసత్వం ఎంచుకున్నట్లు స్పష్టమవుతోంది. వీరంతా ఏ దేశంలో స్థిరపడింది? అనేది వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా 3.5 కోట్ల మంది భారతీయులు వివిధ దేశాల్లో ఉన్నారు. అత్యధికం పశ్చిమాసియాలోనే...భారతీయులు సహజంగా ఎంచుకునేది అమెరికానే. ఈ లెక్కనే ఆ దేశంలోనే మనవారు అధికంగా ఉంటారని భావిస్తే అది సరికాదు. భారతీయులు ఎక్కువగా పశ్చిమాసియాలో కావడం గమనార్హం. అదికూడా యూఏఈ, సౌదీ అరేబియాల్లోనే అత్యధికంగా ఉన్నారు. ఆ తర్వాత స్థానాల్లో అమెరికా, కెనడాలో స్థిరపడ్డారు. ఆగ్నేయాసియా దేశాలు మలేసియా, సింగపూర్, యూకే దేశాలు భారతీయులకు గమ్యస్థానంగా ఉన్నాయి. గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు చేయాలనే భారత యువత ఆశలను ఆసరాగా చేసుకుని నకిలీ ఆఫర్లతో మోసాలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంటోంది. చాలావరకు సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను చూసి మోసపోయినవారేనని కేంద్ర మంత్రి కీర్తివర్ధన్ తెలిపారు. ఆర్థికంగా స్థిరపడాలని... విదేశాల్లో స్థిరపడాలని భావిస్తున్న భారతీయులు తమ పౌరసత్వాలను వదులుకుంటున్న వైనం గత కొన్నేళ్లుగా పెరుగుతున్నట్లు స్పష్టం అవుతోంది. ఆర్థిక అవకాశాలు, విద్యా సౌకర్యాలు, మెరుగైన జీవనం కోరుకుంటున్నవారు విదేశాలకు వెళ్లిపోయి అక్కడే స్థిరపడుతున్నట్లు స్పష్టం అవుతోంది.

# టూరిజానికే కాదు... టెక్నాలజీకి కేంద్రంగా విశాఖ

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం: విశాఖలో ఐటీ ఎకో సిస్టం ఏర్పడుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల విశాఖ ఐటీ కేంద్రంగా అవతరిస్తోందని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. విశాఖపట్నంలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. 25 వేల మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణాన్ని కాగ్నిజెంట్ పూర్తి చేసుకోనుంది. అప్పటివరకు తాత్కాలిక కార్యాలయంలో కాగ్నిజెంట్ కార్యకాలపాలు కొనసాగనున్నాయి. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది. కాగ్నిజెంట్ క్యాంపస్ శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఇన్ హౌస్ కంపెనీగా ఉన్న కాగ్నిజెంట్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా పనిచేస్తోంది. చెన్నై, హైదరాబాద్, బెంగుళూరు, కలకత్తా, పూణేలో కాగ్నిజెంట్ సంస్థ కార్యకలాపాలు ఉన్నాయి. ఇప్పుడు విశాఖకూ కాగ్నిజెంట్ అడుగుపెట్టింది. హ్యాపెనింగ్ సిటీ విశాఖకు రావాలని కాగ్నిజెంట్ ను ఆహ్వానించాం. త్వరలో 25 వేల మందితో పనిచేసే కేంద్రంగా కాగ్నిజెంట్ త్వరలోనే తయారు కావాలి. 34 బిలియన్ డాలర్ల పెట్టుబడితో కాగ్నిజెంట్ కార్యకలాపాలను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తోంది. కాగ్నిజెంట్ లో 85 శాతం మంది భారతీ యులే. ఆ సంస్థ సీఈఓ కూడా భారతీయుడే కావటం విశేషం. భవిష్యత్తులో విశాఖ క్యాంపస్ లో లక్ష మంది ఉద్యోగులతో పని చేయాలి. ప్రపంచవ్యాప్తంగా ఫాస్టెస్ట్ గ్రోయింగ్ కంపెనీగా కాగ్నిజెంట్ ఎదుగుతోంది. గతంలో హైదరాబాద్ లో నాటి టీడీపీ ప్రభుత్వం రూపొందించిన ఎకో సిస్టంతో ఐటీ నిపుణులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించారు. 3 దశాబ్దాల క్రితం చేసిన విజన్ తోనే దిగ్గజ ఐటీ కంపెనీలకు భారతీయులు నాయకత్వం ఇస్తున్నారు. 1995లో వచ్చిన ఇంటర్నెట్ రివల్యూషన్ తో పాటు ఐటీ ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకున్నాం. అందుకే ఐటీకి బ్యాక్ బోన్ గా భారతీయులు నిలిచే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు ఏఐ విషయంలో కూడా ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకోవాలని భావిస్తున్నాం. ఆ దిశగానే ఏఐ, డేటా సెంటర్లతో విశాఖ ఐటీ డెస్టినేషన్ గా నాలెడ్జి ఎకానమీ కేంద్రంగా తయారవుతోంది."అని సీఎం వెల్లడించారు.

### బెస్ట్ కనెక్టివిటీ... మోస్ట్ లివబుల్

"విశాఖ నగరానికి బెస్ట్ కనెక్టివిటీ ఉండడం తోపాటు... మోస్ట్ లివబుల్ సిటీగా ఉంది. భోగాపురం విమానాశ్రయం, మెట్రో లాంటి అంతర్జాతీయ స్థాయి సదుపాయాలు వస్తాయి. ప్రపంచంలోనే మోస్ట్ హ్యాపెనింగ్ సిటీగా విశాఖ రూపుదిద్దుకుంటుంది. నౌకాదళ కేంద్రం నుంచి టూరిజం కేంద్రంగా, ఇప్పుడు టెక్ సిటీగా విశాఖ ఎదిగింది.కాగ్నిజెంట్ తోపాటు 8 సంస్థలకు ఇవాళ భూమి పూజ చేశాం. గూగుల్ కూడా త్వరలోనే డేటా సెంటర్ ను ఏర్పాటు చేయబోతోంది. ఇప్పటికే విశాఖలో 150 టెక్ కంపెనీలు పనిచేస్తున్నాయి. ఈ ప్రాంతంలో నైపుణ్యం సాధించిన యువత ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడ్డారు. దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే 20 శాతం జీవన వ్యయం కూడా తక్కువ. ప్రపంచంలోనే బెస్ట్ అండ్ మోస్ట్ లివబుల్ సిటిగా విశాఖను తీర్చిదిద్దుతాం. దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షిత నగరం కూడా విశాఖే. 2032కి 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా విశాఖ ఎకనామిక్ రీజియన్ తయారవుతుంది. ఎకరా భూమి 99 పైసలకే ఐటీ కంపెనీలకు ఇవ్వటం ఓ గేమ్ ఛేంజర్. గుజరాత్ లో టాటా నానో కారు తయారీ కేంద్రానికి కూడా 99 పైసలకే ఎకరా చొప్పున భూమి ఇచ్చారు. ఇటీవలే భాగస్వామ్య సదస్సులో 613 ఎంఓయూల ద్వారా రూ. 13.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అలాగే ఎస్ఐపీబీల ద్వారా మరో రూ .8.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆమోదించాం. నేషనల్ క్యాంటం మిషన్ ను అందిపుచ్చుకుని ఏపీలోని అమరావతిలో క్యాంటం వ్యాలీని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ కేంద్రం అమరావతిలో ఏర్పాటు కాబోతోంది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థలు తమ ప్రధాన కార్యాలయాలను భారతదేశంలో పెట్టుకుంటున్నారు. భారత్ దేశం వైపు ప్రస్తుతం ప్రపంచం మొత్తం చూస్తోంది. ఈ క్రమంలో ఏపీని, విశాఖను మరింతగా అభివృద్ధి చేస్తున్నాం. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థలు విశాఖకు వస్తున్నాయి. కాగ్నిజెంట్ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని కూడా విశాఖలో పెట్టాలని కోరుతున్నాను. రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ జోన్లు ప్రపంచస్థాయి ఉత్పత్తులు తయారు చేస్తున్నాయి. పరిశ్రమలకు ప్రోత్సా హకాలను ఇచ్చేందుకు ఎస్క్రో ఖాతా ను పెడుతున్నాం. ఈ తరహాలో ఆలోచించే ప్రభు త్వాలు ఉండవు. ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ లకు నూతన ఆవిష్కరణలకు నాంది పలుకు తున్నాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులను కూడా రూపొందిస్తున్నాం. 15 శాతం వృద్ధి రేటు సాధించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తోంది.

### 8 వేలు కాదు... 25 వేలు

కాగ్నిజెంట్ కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమంలో ఆ సంస్థ సీఈఓ రవికుమార్ కీలక ప్రకటన చేశారు. విశాఖ కాగ్నిజెంట్ సంస్థలో 25 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించారు. 8 వేల మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వంతో కాగ్నిజెంట్ సంస్థ ఒప్పందం చేసుకుంది. అయితే శంకుస్థాపన కార్యక్రమానికి ముందుగా రవికుమార్ తో సీఎం చంద్రబాబు కొద్దిసేపు సంభాషించారు. 8 వేల ఉద్యోగాలు కాదని... విశాఖ క్యాంపస్ లో 25 వేల మం దికి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ మేరకు శంకుస్థాపన కార్యక్ర మం వేదిక గా చంద్రబాబు సమక్షంలో 25 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని రవికు మార్ ప్రకటిం చారు. విశాఖకు రావడం తన సొంతింటికి వచ్చినట్టుందని రవికుమార్ అన్నారు.

### మరో 8 సంస్థలకు శంకుస్థాపనలు

కాగ్నిజెంట్ సంస్థతో పాటు త్వరలోనే విశాఖ నుంచి మరికొన్ని సంస్థలు కూడా కార్యాకలాపాలు మొదలు పెట్టనున్నాయి. వీటిల్లో కొన్నింటికి శుక్రవారం నాడే శంకుస్థాపనలు జరిగాయి. టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్క్స్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ వంటి సంస్థలకు శంకుస్థాపనలు జరిగాయి. త్వరలో విశాఖలో తమ కార్యకలాపాలు చేపట్టనున్నట్టు ఆయా సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సంస్థల ద్వారా రాష్ట్రానికి రూ. 3,740 కోట్ల పెట్టుబడులు, దాదాపు 41,700 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ప్రస్తుతం విశాఖలో 150కి పైగా టెక్ కంపెనీల కార్యకలాపాలు సాగిస్తుండడంతో రాష్ట్రంలో ఐటీ నిపుణులకు విస్తృతంగా అవకాశాలు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో ఒక్క విశాఖలోనే రూ.1.34 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు వచ్చాయి. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, డీబీవీ స్వామి, ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు ఘంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి, కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్, ఐటీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మరోసారి అన్నాహజారే నిరాహార దీక్ష

న్యూఢిల్లీ:ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే (88) మరోసారి నిరాహార దీక్షకు సిద్ధమయ్యారు. మహారాష్ట్రలోని తన స్వగ్రామమైన రాలేగావ్‌సిద్ధిలో జనవరి 30న ఈ నిరసనను చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజా సంక్షేమానికి లోకాయుక్త ఎంతో ముఖ్యమైనదని, అయినప్పటికీ ప్రభుత్వం పదేపదే హామీలు ఇచ్చి విస్మరిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వైఖరికి నిరసనగా తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తాను చేపట్టబోయే ఈ దీక్ష ఆఖరి నిరసన అవుతుందేమోనని కూడా ఆయన పేర్కొన్నారు.లోకాయుక్త చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2022లో అన్నాహజారే తన స్వగ్రామంలో నిరాహార దీక్ష చేపట్టారు. లోకాయుక్తను అమలు చేస్తామని అప్పట్లో ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో ఆయన దీక్షను విరమించారు. ఆ తర్వాత ఒక కమిటీ చట్టాన్ని రూపొందించింది. ఈ బిల్లును మహారాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. అయితే ఈ చట్టం ఇంకా క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నాహజారే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లోకాయుక్త చట్టం అమలుపై ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌కు తాను ఏడు లేఖలు రాసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని ఆయన విమర్శించారు. లోకాయుక్తను ఇప్పటికీ క్షేత్రస్థాయిలో ఎందుకు అమలు చేయడం లేదో తనకు అర్థం కావడం లేదని ఆయన అన్నారు.

## ఏపీ సపోర్ట్ లేకపోతే కేంద్రంలో బీజేపీ ఉండేది కాదు

మొదటిపేజీ తరువాయి

ఉత్తరప్రదేశ్‌లో బీజేపీని తాము వెనక్కి నెడుతున్నామని, రాబోయే ఎన్నికల్లో అక్కడ మళ్లీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.నగర పర్యటనకు విచ్చేసిన అఖిలేశ్ యాదశ్, ఈ రాత్రికి తాజ్ కృష్ణా హోటల్‌లో బస చేయనున్నారు. శనివారం ఓ ప్రైవేటు సమావేశంలో పాల్గొని, సాయంత్రం 4 గంటలకు లక్నో తిరుగు ప్రయాణమవుతారు. అఖిలేశ్ పర్యటనకు నగరంలోని యాదవ సంఘాలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి.

## ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పురోగతిపై సీఎం చంద్రబాబు ఏరియల్ విజిట్

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖ:

ఉత్తరాంధ్రలోని వివిధ ప్రాజెక్టుల పురోగతి తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏరియల్ సర్వే నిర్వహించారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో సమీక్ష అనంతరం ఆ ప్రాంతంలోని వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతిని సీఎం హెలికాప్టర్ ద్వారా వీక్షించారు. నిర్మాణ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విశాఖ ఐటీ సెజ్ విస్తరించిన కాపులుప్పాడ వద్ద ఐటీ హబ్, జీసీసీ ప్రాజెక్టుల నిర్మాణాలను సీఎం పరిశీలించారు. సాగర తీరాన్ని ఆనుకుని భీమిలి వద్ద ఏర్పాటు అవుతున్న టూరిజం హబ్ ప్రాంతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు హెలికాప్టర్ నుంచి తిలకించారు. అక్కడకు సమీపంలోనే భోగాపురం వద్ద నిర్మాణంలో ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయ పనుల పురోగతిని పరిశీలించారు. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు రహదారుల కనెక్టివిటితో పాటు అనుసంధానంగా టౌన్ షిప్ అభివృద్ధి తదితర పనులకు సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. అలాగే భోగాపురం వద్దే ఎడ్యుకేషన్ హబ్ లో భాగంగా ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విశాఖలోని ఆనందపురం వద్ద వివిధ డేటా సెంటర్లకు కేటాయించిన భూములను కూడా సీఎం ఏరియల్ విజిట్ ద్వారా పరిశీలన చేశారు. వీటితో విశాఖ ఎకనామిక్ రీజియన్ లో భాగంగా సబ్బవరం, పెందుర్తి మండలాల్లో వచ్చే వివిధ పరిశ్రమలకు సంబంధించి ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు భూముల లభ్యత గురించి కూడా ముఖ్యమంత్రి ఆరా తీశారు. హెలికాప్టర్ ద్వారా ఏరియల్ విజిట్ చేసిన సీఎం విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో ఐటీ, ఫార్మా, ఇండస్ట్రియల్ తదితర క్లస్టర్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులకు రోడ్డు, రైల్ కనెక్టివిటితో పాటు లాజిస్టిక్స్ కు సంబంధించి కూడా అధికారులకు సూచనలు చేశారు.

## పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని అందుకు ప్రభుత్వం పెట్టుబడులు పెట్టేవారి కోసం సింగిల్ విండో ద్వారా 21 రోజుల లోపుగానే అనుమతులు ఇస్తుందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఆయన ప్రతినిధిగా బిజినెస్ ఎక్స్ పో 2025 కు హాజరుకావడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పారదర్శక విధానాలు, పెట్టుబడులకు అనుకూల వ్యవస్థ, విజనరీ లీడర్ షిప్ కారణంగా రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి ప్రభుత్వం ఇప్పుడు స్పీడ్ ఆఫ్ బిజినెస్ నినాదంతో ముందుకు సాగుతోందన్నారు. పరిశ్రమలు స్థాపనకు పెట్టుబడిదారులు ఆలోచన చేయగానే వారి అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా వారికి మార్గనిర్దేశానికి సింగిల్ విండో విధానంతో ప్రభుత్వం చురుగ్గా అనుమతులు ఇస్తుందన్నారు. పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, నమ్మకాన్ని చూరగొనటం ద్వారా యువతకు లక్షలాది ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు.దేశంలోనే మొట్టమొదటి క్వాంటం దిశగా అడుగు..క్వాంటం సాంకేతికతలో రాష్ట్రం విప్లవాత్మకమైన ముందగుడు వేసిందని, ముఖ్యంగా దేశంలోనే మొట్టమొదటగా క్వాంటం కంప్యూటర్‌ను స్థాపించబోయే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కావడం గర్వంగా ఉందన్నారు. దీనికి సంబంధించిన సన్నాహాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. క్వాంటం అభివృద్ధికి కేంద్రం కేటాయించిన రూ. లక్ష కోట్ల నిధిని ఉపయోగించుకుంటున్న మొట్టమొదటి రాష్ట్రం కూడా ఆంధ్రప్రదేశ్ అని మంత్రి అన్నారు. కేవలం క్వాంటం కంప్యూటర్‌ను దిగుమతి చేసుకోవడమే కాకుండా క్వాంటం కంప్యూటర్ ను రాష్ట్రంలోనే తయారు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పెట్టుబడులకు భద్రత కల్పించటంలో భాగంగా ఎస్క్రో ఖాతా ద్వారా పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలను (Incentives) సకాలంలో అందించడానికి ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం తీసుకోని విధంగా, పరిశ్రమలకు ఎస్క్రో అకౌంట్ (Escrow Account) ను తెరవడం జరిగిందన్నారు. దీని ద్వారా గతంలో మాదిరిగా ప్రోత్సాహకాలు అందక ఆర్థిక ఇబ్బందులు పడే పరిస్థితి ఉండదని, నిర్ణీత సమయంలోనే ప్రోత్సాహకాలు అందుతాయని అని అన్నారు.సమగ్ర పారిశ్రామిక విధానాలు..రాష్ట్రంలో సమగ్ర పారిశ్రామిక విధానాలు అందుబాటులో ఉన్నాయని 972 కిలోమీటర్ల తీర ప్రాంతం, సహజసిద్ధ సారవంతమైన భూములు, మానవ వనరులతో పాటు 25 కు పైగా సమగ్ర విధానాలను (Policies) తీసుకొచ్చిందన్నారు. వీటిలో ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్, ఐటీ, క్వాంటం, మౌలిక సదుపాయాల రంగాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ పెట్టుబడిదారులకు అందుబాటులో ఉంటుందన్నారు. ఎన్డీఏ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని అనుమతులు, సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. నూజివీడు నియోజకవర్గంలో ఫుడ్ ప్రాసెసింగ్, పర్యాటక రంగాల్లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయా రంగాల్లో ఇతోధికంగా పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

## కాపుల అభ్యున్నతికి సీఎం పెద్దపీట

మొదటిపేజీ తరువాయి

క్షత్రియ కార్పొరేషన్ కు రూ.260.20 కోట్లు, కాపు కార్పొరేషన్ కు రూ.4,884.83 కోట్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్ కు రూ.545.05 కోట్లు. బ్రాహ్మణ కార్పొరేషన్ కు రూ.345.46 కోట్లు కేటాయించామన్నారు. కాపుల అభ్యున్నతికి పెద్దపీటకాపుల అభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. 2014-19లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం రూ.172 కోట్లతో మంజూరు చేసిన 13 జిల్లా స్థాయి కాపు భవనాలను, 487 మినీ కాపు భవనాలు/కాపు కమ్యూనిటీ హాళ్లను గాలి కొదిలేసిందన్నారు. తొమ్మి జిల్లా స్థాయి కాపు భవనాలను మరియు 421 మినీ కాపు భవనాలు/కాపు కమ్యూనిటీ హాళ్లను రద్దు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నం, నెల్లూరు జిల్లా స్థాయి కాపు భవనాలను, అయిదు కాపు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను పూర్తి చేసిందన్నారు. 50 శాతం పనులతో అసంపూర్తిగా నిలిచిపోయిన తిరుపతి, కర్నూలు జిల్లా స్థాయి కాపు భవనాలను, 70 శాతం పూర్తయిన 39 కాపు మినీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కాపులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని మంత్రి సవిత స్పష్టంచేశారు. త్వరలో విదేశీ విద్యా పథకం పునరుద్ధరణవిదేశాల్లో చదువుకోవాలనే ఈడబ్ల్యూఎస్ విద్యార్థుల కల నెరవేరుస్తూ, విదేశీ విద్యా పథకానికి త్వరలో శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం ద్వారా 2014-19 మధ్య అయిదేళ్లలో 2,234 విద్యార్థులు విదేశాల్లో విద్యనభ్యసించారన్నారు. ఇందుకోసం అప్పటి చంద్రబాబు ప్రభుత్వం రూ.244 కోట్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. తరవాత వచ్చిన జగన్ విదేశీ విద్యా పథకాన్ని నీరుగార్చారన్నారు. నిబంధనల పేరుతో కేవలం 60 మంది విద్యార్థులకు మాత్రమే విదేశీ విద్య చదువుకునే అవకాశం కల్పించారన్నారు. నూతన విధానంలో విదేశీ విద్యా పథకానికి పునరుద్ధరించడానికి సీఎం చంద్రబాబునాయుడు చర్యలు చేపట్టారని మంత్రి సవిత తెలిపారు.కో అపరేటివ్ క్రెడిట్ సొసైటీల ఏర్పాటుబ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మాదిరిగా అన్ని ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ లో కూడా క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీల ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. 2014-19 మధ్య ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గీయుల కోసం అమలు చేసిన అన్నిపథకాలను తిరిగి పున:ప్రారంభిస్తామని తెలిపారు. ఆర్యవైశ్యుల కోరిన విధంగా కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారిక కార్యక్రమంగా నిర్వహించామన్నారు. వైశ్యుల ఆత్మగౌరవానికి పెద్దపీట వేస్తూ.. కన్యకాపరమేశ్వరి మాతా జన్మస్థలమైన పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండను వాసవీ మాత పేరు మీద జీవో జారీచేసిన విషయాన్ని గుర్తు చేశారు. కోమటి, గుప్తా, శెట్టి వంటి పేర్లకు బదులు అందరినీ ఆర్యవైశ్యులుగా సంభోదించేలా త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆయా ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ల చైర్మన్లు కొత్తపల్లి సుబ్బారా యుడు, డూండీ రాకేశ్, బ్రహ్మయ్య చౌదరి, బుచ్చి రాంప్రసాద్, సూర్యనారాయణ రాజు, డైరెక్టర్లు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.సునీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ నగరాలతో కాదు... ప్రపంచంతో పోటీ పడుతోంది

మొదటిపేజీ తరువాయి

విశాఖ ఐటీ రంగంలో చారిత్రక ఘట్టం




ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ సుమారు రూ.1500 కోట్ల పెట్టుబడితో విశాఖలో తన కార్యకలాపాలు ప్రారంభించడం ఒక కొత్త టెక్ యుగానికి నాంది అని లోకేశ్ అన్నారు. ఈ పెట్టుబడి ద్వారా తొలుత 8 వేల మందికి, భవిష్యత్తులో 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఇప్పటికే వెయ్యి మందితో తాత్కాలిక క్యాంపస్‌ను కూడా ప్రారంభించామని, ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని, కాగ్నిజెంట్‌కు, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మధ్య బలమైన భాగస్వామ్యానికి ఆరంభమని పేర్కొన్నారు.

ఈ కేంద్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతలపై దృష్టి సారిస్తుం దని, తద్వారా విశాఖ డిజిటల్ ఎకోసిస్టమ్ మరింత బలోపేతం అవుతుందని వివరించారు. ఈ క్యాంపస్‌లోని ప్రతి సీటు కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, మన యువత కలలకు, భవిష్యత్తుకు వేదిక అని అన్నారు.

### యువతకు పిలుపు.. చంద్రబాబు, మోదీ స్ఫూర్తి

కాగ్నిజెంట్‌లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని 25 ఏళ్ల యువకుల్లా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వారి నుంచి యువత స్ఫూర్తి పొందాలని సూచించారు. రాష్ట్రంలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఆంధ్రప్రదేశ్, విశాఖ, తెలుగు ప్రజలు గర్వపడేలా చేద్దామని అన్నారు.

ప్రజాభూమి

జనరల్ 3

శనివారం 13, డిసెంబర్ 2025

# విద్యుత్ ఆదాపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగించాలి

## జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



విద్యుత్ పర్యవేక్షక ఇంజనీర్ పి. సాల్మన్ రాజ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్), కె. ఎం. అంబేద్కర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్), టి.శశిధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా**

విద్యుత్ అదా చేసే విధానంపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లో శుక్రవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల వాల్ పోస్టర్, కరపత్రాలను ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విద్యుత్ ఆదా చేయడం విద్యుత్ ను ఉత్పత్తి చేయడమేనని, సాంప్రదాయ ఇంధన వనరుల వినియోగం, పొదుపు పై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు పెద్దఎత్తున నిర్వహించాలని, స్టార్ రేటెడ్ ఉన్న ఎల్.ఈ.డి., బల్బులు, నాణ్యమైన విద్యుత్ పరికరాల వినియోగం, విద్యుత్ పొదుపు చేయడంపై ప్రజలకు అవగాహన సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో

# ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన మాక్ అసెంబ్లీ










**ప్రజాభూమిప్రతినిధి – ఏలేశ్వరం**

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాక్ అసెంబ్లిని పోలిటికల్ సైన్స్, ఎకనమిక్స్,హిస్టీరి విభాగాల ఆధ్వ ర్యంలో చాలా శుక్రవా రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డా. డి . సునీత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు అన్ని రంగాలలో అవగాహన తో పాటు గా చైతన్యం కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో మాక్ అసెంబ్లి వంటి చైతన్య కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. దీని వల్ల విద్యార్థులలో విషయ జ్ఞానం పెరుగుతుందని తెలిపారు. కొంతమంది విద్యార్థులు వివిద శాఖల మంత్రులుగా కొందరు ప్రతి పక్ష నాయకులుగా మరికొందరు శాసన సభ్యులుగా మిగతా విద్యార్థులుగా ఉంటూ ప్రశ్నోత్తరాల సమయంలో అనేక సమస్యలపై సభలో లేవనెత్తారు నిజమైన

## విద్యార్థులు దేశ నాయకులుగా ఎదగాలి : ప్రిన్సిపాల్ డా. డి . సునీత

సభలా సాగినది. స్పీకర్ వారిని చాలా హుందాగా సముదాహిస్తూ సభను నిర్వహించారు. స్పీకర్ స్థానంలో జగదీశ్వరి ముఖ్య మంత్రి స్థానంలో అభిషేక్, ప్రతి పక్ష నేతగా పరిమళ ఆకట్టుకున్నారు. మొత్తం కార్యక్రమం డా. శివ ప్రసాద్, వీర భద్ర రావు, మేరీ రోజలీనా పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు కె. సురేశ్ వి. రామ రావు , మదీనా, శ్రీ లక్ష్మి, పుష్పా. డా. బంగార్రాజు, సతీశ్, రాజేష్. సత్యనారాయణ ధర్మ రాజు దివ్య,రామలక్ష్మి కమల కళావతి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించిన వ్యవసాయ అధికారిణి



**ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం**

మండలంలోని చుచిరేవుల గూడెం రైతు సేవ కేంద్రం నందు సర్పంచ్ నిరోష అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. మండలంలో మొత్తం మూడు కేంద్రాల్లో – చుచిరేవుల గూడెం, కరకగూడెం, పెద్దార్కూరు కేంద్రంలలో కొనుగోలు ప్రారం భించడం జరిగింది. ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకొని ప్రభుత్వం నిర్ణయించిన సాంబమసూరి ధాన్యం 2389,లావు ధాన్యం ధరకు క్వింటాలకు 2369, రూపాయలు కొనుగోలు చేయటం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని దళారుల మాట నమోదని ఎవరైనా దళారులు ధాన్యం కొనుగోలు చేస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని అని మండల వ్యవసాయ అధికారిని సి హెచ్ దేవి తెలియజేయటం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, ఎంపీటీసీ కారం జయసుధ, బిజెపి మండల అధ్యక్షులు నోముల రామారావు, జనసేన మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర,నోములు సత్యనారా యణ, కరటం శ్రీను,సొసైటీ శివ,అగ్రికల్చరల్ సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# భాష్యం స్కూల్ లిటిల్ చాంప్స్ విద్యార్థులు సేవా కార్యక్రమంలో దివ్యాంగుల పిల్లలకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్‌ను పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి – పిఠాపురం**

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం భాష్యం స్కూల్ లిటిల్ చాంప్స్ విద్యార్థులు సేవా కార్యక్రమంలో భాగంగా దివిలి శాంతి వర్ధన దివ్యాంగుల ఆశ్రమంలోని దివ్యాంగుల పిల్లలకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్‌ను అందజేశారు.ఈ కార్యక్రమానికి తమ పాఠశాల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు అని,సమాజంపై బాధ్యత భావాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.వారి చేతుల ద్వారా అందించిన,ఈ చిరు కానుకలు అక్కడి పిల్లల ముఖాల్లో ఆనందాన్ని నింపాయి.పిల్లల్లో సేవాభావం, పంచుకునే గుణం, కరుణ వంటి విలువలు ఈ చిన్న వయసు నుంచె పిల్లలకు తెలుపడం తమ ప్రధాన ఉద్దేశ్యం అని పాఠశాల ప్రిన్సిపల్ పోలపర్తి వేణు,ప్రైమరీ హెచ్ఎం అరుణ తెలిపారు.సమాజానికి తోడు నిలిచే ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు తమ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పరీక్షా పే యాప్ ద్వారా ప్రధానితో మాట్లాడే అవకాశం: డివైఈఓ

- బ్రోచర్‌ని మోడరన్ జి.వి.రావుతో కలిసి ఆవిష్కరించిన డివైఈఓ
- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**

ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఆన్లైన్ లో పరీక్షా పే చర్చ యాప్‌లో నమోదు చేసుకుని ప్రధాని నరేంద్ర మోదీతో నేరుగా మాట్లాడే అవకాశం పొందవచ్చని డివైఈఓ పి. రామలక్ష్మణమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో కార్యక్రమ జిల్లా కో –ఆర్డినేటర్ కె. శ్రీకృష్ణ సాయి,మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావుతో కలిసి ఈ కార్యక్రమ బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం డివైఈఓ మాట్లాడుతూ ఒత్తిడి లేని ఆలోచన విధానం, పరీక్షల పట్ల భయాన్ని తొలగించడం ఈ కార్యక్రమ ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమం కేంద్రమానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం తొమ్మిదవ ఎడిషన్ జరగనుందని పేర్కొన్నారు.అనంతరం కార్యక్రమ జిల్లా కో–ఆర్డినేటర్ శ్రీకృష్ణ సాయి మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో భాగంగా పరీక్షా పే యాప్ ద్వారా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. 500 అక్షరాలా లోపు ఉండేలా ప్రశ్నకు సంబంధించిన అంశాన్ని వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పాల్గొనవచ్చు అని తెలిపారు. వీటిలో ఉత్తమ ప్రశ్నలు ఎంపిక చేసి అర్హులను విజేతలుగా ప్రకటిస్తారన్నారు. విజేతలుగా నిలిచిన వారు నేరుగా ప్రధానమంత్రిని కలుసుకునే అవకాశం పొందుతారని పేర్కొన్నారు. ప్రతి విజేతకు ప్రత్యేక కిట్ తో పాటు ప్రశంసా పత్రం అందజేస్తారని పేర్కొన్నారు అలాగే ప్రధానమంత్రి ఆటోగ్రాఫ్, ఫోటోతో కూడిన డిజిటల్ సావనీర్ పొందే అవకాశం ఉందన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లాలో విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని డివైఈవో రామలక్ష్మణ మూర్తి, కార్యక్రమ కోఆర్డినేటర్ శ్రీకృష్ణ సాయి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# సైబర్ క్రైమ్ సొసైటీ సేవలు పై అవగాహన

## కోలంక సొసైటీ వద్ద బుర్రకథ ద్వారా రైతులకు పలు సూచనలు




**ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు**

కాకినాడ డీసీసీబీ బ్యాంకు సౌజన్యంతో నిర్వహించబడిన మిరియాల రమేష్ కళా బృందంచే డీసీసీబీ బ్యాంకు, సొసైటీలో నిర్వహించిన లోన్స్ ,సైబర్ క్రైమ్స్ , వివిధ రకాల సేవలుపై అవగాహన సదస్సు నిమిత్తం కోలంక సొసైటీ వద్ద బుర్రకథ రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈమేరకు శుక్రవారం కాజులూరు మండలం కోలంక గ్రామంలో గల పిఎసిఎస్ కార్యాలయం వద్ద ఈకార్యక్రమం నిర్వహించగా ఈఅవగాహన సదస్సుకు పలువురు రైతులు హాజరై సైబర్ క్రైమ్, సొసైటీ ద్వారా అందించే పలుసేవలు బుర్రకథ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పండా వెంకట నరసింహా నాయుడు,జనసేన కాజులూరు మండల అధ్యక్షులు బొండా వెంకన్న, పెద్ద కాపు, సొసైటీ సీఈవో బొండా రామన్న, కోలంక సొసైటీ సిబ్బంది,కోలంక, నామవానిపాలెం,పెదలంక గ్రామాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు ఈసంర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం విజయవంతం చేసిన రైతులందరికి సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయం యథావిధిగా కొనసాగించాలి

## పార్టీలకు అతీతంగా పలువురు డిమాండ్



**రామచంద్రపురం, ప్రజా భూమి ప్రతినిధి**

రామచంద్రపురంలో ఉన్న ఆర్డీవో కార్యాలయం, డిఎస్పీ ఆఫీస్, నీటిపారుదల కార్యాలయం ఇతరచోటుకు తరలించే అవకాశాల ఉన్న నేపథ్యంలో,ఆ కార్యాలయాలను రామచంద్రపురంలోనే యథావిధిగా కొనసాగించాలంటూ పార్టీ లకు అతీతంగా పలువురు డిమాండ్ చేసారు రామచంద్రపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ ,పలు ప్రజాసంఘాలు , జెఏసి నాయకులుతో శుక్రవారం రామచంద్రపురం పురపాలక సంఘ భవనం ఎదుట నిర్వహించిన సమావేశం విజయవంతంగా ముగిసింది. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలు, ప్రాంతీయ అవసరాలు తోపాటు ప్రజా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఆయా కార్యాలయాలు ఇక్కడే కొనసాగడం అవసరమని పూర్వం నుండి రామచంద్రపురం తాలూకా ప్రధాన కేంద్రంగా ఉంటూ ఈ ప్రాంతానికి సహజమైన పరిపాలనా కేంద్రంగా అభివృద్ధి చెందిందనని పలువురు పేర్కొన్నారు. గత 12 సంవత్సరాలుగా ఆర్డీవో కార్యాలయం ప్రజలకు అందిస్తున్న సేవలు, పరిపాలనా సౌలభ్యం, భూమి–రెవెన్యూ సమస్యల పరిష్కారం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే, ఈ కార్యాలయాలను తరలించడం జరిగితే ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులను కలగనున్నాయని కార్యక్రమానికి హాజరైన పలువురు తమతమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం వైఎస్ఆర్సిపి నియోజకవర్గఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు , సిపిఐ ఎంఎల్ జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు వెంటపల్లి భీమశంకరం, బీజేపీ స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ సలాది సతీష్ నాయుడు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ జాన్ విక్టర్ నంద, డాక్టర్ స్టాలిన్ , నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి ఎర్రంశెట్టి రామ రాజు , సీనియర్ అడ్వకేట్ మల్లి హరినాథ్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై, రామచంద్రపురంలో ఉన్న ఈ ముఖ్య కార్యాలయాలు తప్పనిసరిగా యథాతథంగా కొనసాగాలంటూ డిమాండ్ చేశారు.

# మల్లికార్జున స్వామి,కనకదుర్గమ్మ అమ్మవార్లకు విశేష పూజలు

**ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**



మార్గశిర మాసం కృష్ణపక్ష అష్టమి సందర్భంగా శుక్రవారం ఆగిరిపల్లి శోభనగిరి గట్టుపై గల స్వయంభూ బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేతమల్లికార్జున స్వామివార్ల ఆలయంలో మహాన్యాసపూర్వక ఏకవారాభిషేకం, పంచామృత ఫలాభిషేకాలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు. వరాహ పుష్కరిణి సమీపంలోని స్వయంభూ కనకదుర్గమ్మ ఆలయంలో లలితా సహస్రనామార్చన, కుంకుమార్చన, అష్టోత్తర శత నియమావళి పూర్తయ్యాక అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి చేత నీరాజన–మంత్రపుష్ప–తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఈ సమస్త పూజా కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వాహణాధికారి సిహెచ్. సాయి పర్యవేక్షణలో శ్రద్ధాభక్తులతో సాగాయి.

# అమరవీరుల ఉద్యమ స్ఫూర్తిని మనం నడవాలి

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్




**ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం**

కూటూరు గ్రామంలో అమరజీవి మీడియం మల్లయ్య స్తూపం దగ్గర శాఖ సభ్యులు సోడె శ్రీరాములు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కొరకు అనాడు ప్రభుత్వ నిర్బంధాలు,వెట్టి చాకిరీ మేకల పుల్లరి కి వ్యతిరేకంగా అలాగే తూనికి ఆకు రేటు కొరకు సిపిఎం అనేక పోరాటాలు చేసే దానిలో మన అమరవీరులు నాయకత్వం వహించి ముఖ్యభూమిక పోచించారని కొనియాడారు,అనేక రాజకీయ నిర్బంధాలు ఎదుర్కొంటూనే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి విద్య వైద్యం రోడ్లు సాగునీటి కొరకు ప్రభుత్వాలు పై పోరాటాలు చేయబట్టే ఈ నాడు ఈ మాత్రం సాధించ గలిగాం అని అన్నారు,అమర వీరుల ఆశయ సాధనలో మనమంత నడవాలి, అలాగే అమర వీరులు స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు పాయం సీతారామయ్య మండల కార్యదర్శి బాబు బొర్రయ్య మడకం నాగమణి మండల కమిటీ సభ్యులు పాయం సత్యనారాయణ తెల్లం తమ్మయ్య మడేం బాబురావు శాఖ కార్యదర్శి నూపరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాలు అంతా బోగస్ - మాజీ ఎమ్మెల్యే వర్మ

## – కోటి సంతకాల సేకరంతో ప్రజలను పట్టిస్తున్న వైసిపి



**ప్రజా భూమి ప్రతినిధి – పిఠాపురం**

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోమాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ రాజావారి కోట ఆవరణలో గల తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు ప్రెస్ సమావేశం ఏర్పాటు చేసి వైసీపీ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణగా విమర్శిస్తోందని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పది కొత్త ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యం పి పి పీ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించింది. ప్రభుత్వం దీనిని మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఒక వ్యూహంగా పేర్కొంటుండగా, ప్రతి పక్ష వైసీపీ దీనిని మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణగా విమర్శిస్తోందని మండిపడ్డారు. కోటి సంతకాలు ఉద్యమం అంతా భోగస్ అని ఆరోపించారు. పిఠాపురం నుండి సంతకాలు సేకరణ ఉద్యమం చేస్తునామని వ్యాఖ్యలు చేస్తున్నారు, ఇవి ఎవ్వరికి రాసేసారో తెలియజేయాలని, తప్పుడు ప్రచారాలు చేయడంలో ముందంజలో ఈ వైసిపి జగన్ రెడ్డి ఉన్నారని, నోటికి ఏది వస్తే అది ఇష్టానుసారంగా మాట్లాడం మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రభుత్వం సుమారు 10 మెడికల్ కళాశాలలను పి పి పి మోడల్ పద్ధతిలో పూర్తి చేసి నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ప్రతిపాదించింది, ఈ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం లేదని, ఇవి ప్రభుత్వ పర్యవేక్షణలోనే ఉంటాయని స్పష్టం చేశారు. కేవలం భూమి ఇచ్చినంత మాత్రాన ప్రైవేటీకరణ కాదని వర్మగారు పేర్కొన్నారు. పి పి పి మోడల్‌లో ఉన్నప్పటికీ, అవుట్‌పేషెంట్ ఓ పి సేవలు ఉచితంగా అందుతాయని అన్నారు. ఈ మోడల్ ద్వారా ప్రతి ఏటా ఏపీ విద్యార్థులకు అదనంగా 110 మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయని, ఒక్కో కళాశాలలో కన్వీనర్ కోటా కింద సీట్లను 64 నుంచి 75కి పెంచుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం బ్రహ్మాండంగా వైద్య, ఆరోగ్య సంభదించిన విషయాలలో ముందుకు తీసుకువెళ్తుంది అని అన్నారు. పిఠాపురం విషయానికి వస్తే నా హయాంలో ప్రభుత్వ హాస్పిటల్ రెండున్నార కోట్ల రూ.లతో 30 పడకల నిర్మాణం చేపట్టామని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 100 పడకలకు ఆసుపత్రి అవుతుందని అన్నారు. అది కూటమి ప్రభుత్వం యొక్క పనితీరని కొనియాడారు. అదే విధంగా వైసిపి ఇంచార్జి వంగ గీత ఈ మధ్య కాలంలో ఏమి చేసారు. ఏమి తీసుకురాకుండా, వైసిపి ప్రజా ప్రతినిధులు ఇద్దరూ కూడా జగనన్న పట్టాలు దాంట్లో ల్యాండ్ ఫిల్లింగ్ పేరుతొ మట్టి దోపిడీ, తక్కువ రేటు గల భూములను అధిక రేటులకు కొనుగోలు చేసి అవినీతికి పాల్పడ్డారు. నియోజకవర్గంలో గల అన్ని చెరువులు తాటిచెట్టంత లోతుకి తవ్వి మట్టిని అక్రమంగా తరలించారు. ఈ కార్యక్రమంలో బొజ్జా సతీష్, సకుమళ్ళ గంగాధర్, కొండేపూడి ప్రకాష్, సోము సత్యనారాయణ, కోరుప్రోలు శ్రీను బర్ల అప్పారావు, కౌన్సిలర్ అల్లవరపు నగేష్, కోళ్ళ బంగారుబాబు, రాయుడు శ్రీను, గాది రాజుబాబు, సురవరపు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## వ్యక్తిగత పరిశుభ్రత వల్ల అంటు వ్యాధులు వ్యాప్తి




**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని అప్పుడే అంటు వ్యాధులు మన దరి చేరవని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లీగల్ సెల్ ఆధారిటీ జిల్లా జడ్జ్ శ్రీ టి రత్న ప్రసాద్ అన్నారు. ఏలూరు స్థానిక లంబాడి పేట ప్రాంతంలో జరుగుచున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు.అనంతరం లంబాడి పేట పట్టణ ఆరోగ్యంగా వైద్యాధికారి డాక్టర్ ట్వింకిల్ మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వలన డెంగు మలేరియా కామెర్లు టైఫాయిడ్ అతిసార మొదలు అంటు వ్యాధులు మన దరి చేరవని కాబట్టి ప్రజలు వారానికి ఒకసారి నీటి నిల్వ ప్రాంతాలు ఆయిన డ్రమ్ములు నీళ్ల తొట్టెలు, ఎయిర్ కూలర్స్ ఫ్రిజ్ బాక్స్, పరిశుభ్రపరచుకోవాలని సూచించారు. ప్రజలకు ఫ్రైడే డ్రై డే ఆవశ్యకత వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు, డెమో బి. శ్రీనివాసరావు హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు లీగల్ కన్సల్టెంట్ వడ్డీ రవి ల్యాబ్ టెక్నీషియన్ చిట్టిబాబు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినులకు వాకర్స్ క్లబ్, పాలకొల్లు ఆర్థిక సాయం




**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ఇటీవల ప్రమాదానికి గురై ఫిజియోథెరపీ వైద్య చికిత్స పొందుతున్న పాలకొల్లు చాంబర్స్ కళాశాలకు చెందిన పేద డిగ్రీ విద్యార్థిని నల్లా లీలా సాయిలక్ష్మికి 10 వేల రూపాయలు, అదే కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న పేద విద్యార్థిని పోతాబత్తుల కీర్తనకు ఫీజు నిమిత్తం 6 వేల రూపాయలను వాకర్స్ సభ్యులు సమకూర్చగా అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు వాటిని ఆ విద్యార్థినులకు శుక్రవారం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు ఎదురైనా వాటిని అధిగమించి అమ్మాయిలు చదువులో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, జవ్వాజి కల్యాణ్, గుడాల హరిబాబు, బాసినసత్యనారాయణ, వట్టంగణేష్, బాసిన గున్నేశ్వరరావు,మానెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా నిపుణ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూనే యువత తమ జీవితాలను ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. అందుకు అవసరమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెండుగా కల్పించేందుకు కూటమి ప్రభుత్వాధినేతలు విశేషంగా కృషిచేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఏలూరులోని సర్ సీఆర్ రెడ్డి కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ - మెప్మా, నిపుణ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లోని 21 ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ జాబ్‌మేళాలో అభ్యర్థుల ఎంపికలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఇచ్చిన హామీలో




భాగంగా 20లక్షల మంది యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందన్నారు. గతంలో అర్హులు ఉద్యోగాలను వెతుక్కుంటే వెళ్ళేపరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హతకలిగిన అభ్యర్థులను వెతుక్కుంటూ ఉద్యోగావకాశాలే క్యూకడుతున్నాయన్నారు. చిన్నదనే సాకుతో ఉద్యోగాన్ని వదులుకోకుండా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అర్హతలకు తగ్గ అనుభవాన్ని గడించిన అనంతరం సొంత ఆలోచనలకు ప్రాధాన్యతనిస్తే బావుంటుందని ఆయన హితవు పలికారు. జాబ్‌మేళాల్లో ఉద్యోగాలు పొందిన వారంతా ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఎమ్మెల్యే చంటి ఆకాంక్షించారు. నగర మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల సభ్యుల పిల్లలకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఆలోచనతోనే జాబ్‌మేళకు శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు. అనంతరం స్వయంగా ఆయా కంపెనీల ప్రతినిధుల వద్దకెళ్ళిన ఎమ్మెల్యే చంటి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యుల కుటుంబాల్లోని నిరుద్యోగ యువత కోసం నిర్వహించిన ఈ జాబ్‌మేళాలో మహిళా అభ్యర్థునులే అధికంగా ఇంటర్వ్యూలకు హాజరుకావడం విశేషం. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, మెప్మా పిడి మాధవి, డిస్ట్రిక్ట్ మిషన్ కో-ఆర్డినేటర్ మహాలక్ష్మి,టౌన్ కో-ఆర్డినేటర్ ఝాన్సీ, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ పిళ్ళా రాజేశ్వరి, నిపుణ మేనేజింగ్ డైరెక్టర్ కార్తీక్, కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ డి. శ్రీనివాస్, టిడిపి సీనియర్ నాయకులు బెల్లపుకొండ కిషోర్, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టుల్లో సాంకేతిక సమస్యల నివారణకు చర్యలు తీసుకోవాలి

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో ప్రస్తుతం ఉన్న ఐ పి - ఆధారిత ఆటోమేటిక్ మెసేజ్ సెర్చింగ్ సిస్టం (ఏ ఎం ఎస్ ఎస్) స్థానంలో కొత్త ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్ మెసేజ్ హ్యాండ్లింగ్ సిస్టం (ఏ ఎమ్ హెచ్ ఎస్) ను ప్రవేశ పెడుతున్నట్టు కేంద్రం పౌర విమానాయాన శాఖ సహాయ మంత్రి మురలీధర్ మొహల్ తెలిపారు. గత నెల నవంబర్ 6న ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ ఆటోమేషన్ సిస్టంలో సమస్య ఏర్పడిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. నవంబర్ 6న ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం 11 గంటల సమయంలో ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ ఆటోమేషన్ సిస్టం, ఇతర ట్రాఫిక్ సర్వీస్ సందేశాల ప్రాసెసింగ్ మరియు డెలివరీలో జాప్యం ఏర్పడిన మాట వాస్తవమేనని చెప్పిన మంత్రి, ఎయిర్ డిఫెన్స్ క్లియరెన్స్ సహా, ఏరోనాటికల్ ఫిక్స్డ్ టెలి కమ్యూనికేషన్ నెట్వర్క్ (ఏ ఎఫ్ టి ఎల్) సందేశాల డెలివరీలో ఆలస్యం జరిగిందన్నారు. దీనిపై ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఎస్) సాంకేతిక బృందంతో సమస్యను విశ్లేషణ చేసి రెండు రోజుల్లో ఈ



వ్యవస్థను పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. ఇటువంటి సాంకేతిక సమస్యల నివారణకు తీసుకున్న చర్యలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నించగా ఇప్పటికే ఉన్న కోర్స్ స్విచ్ లు మరియు డేటాబేస్ సర్వర్లను అప్ గ్రేడ్ చేసిన వెర్షన్లతో భర్తీ చేసినట్లు మంత్రి చెప్పారు. అంతేగాకుండా అన్ని విమానాశ్రయాలలోని కమ్యూనికేషన్ నావిగేషన్ సర్వేలెన్స్ పరికరాల పరిస్థితి, వాటి నిర్వహణను అంచనా వేయడానికి సమగ్ర ఆడిట్ నిర్వహించవలసిందిగా ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాను ఆదేశించినట్లు కూడా మంత్రి సమాధానం ఇచ్చారు. ఇటువంటి సాంకేతిక సమస్యల నివారణకు తీసుకుంటున్న శాశ్వత చర్యలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నించగా.. ప్రస్తుతం ఉన్న ఐ పి- ఆధారిత ఆటోమేటిక్ మెసేజ్ సెర్చింగ్ సిస్టం (ఏ ఎం ఎస్ ఎస్) స్థానంలో కొత్త ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్ మెసేజ్ హ్యాండ్లింగ్ సిస్టంను ప్రవేశపెట్టినట్లు కేంద్రం పౌర విమానాయాన శాఖ సహాయ మంత్రి మురలీధర్ మొహల్ ఏలూరు ఎంపీకి రాతపూర్వకంగా తెలియచేశారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కొలుసు పార్థసారధి

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడు ఎం. సురేష్ మరణించిన విషయం తెలుసుకొని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలు



అందజేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా తక్షణ సహాయక చర్యలు వెంటనే చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారుల రక్షణ, భద్రత సామాజిక బాధ్యతగా భావించాలి

### -ఎంపిడివో కె.జ్యోతి




**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

సమాజంలో చిన్నారుల రక్షణ, భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని బుట్టాయిగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.జ్యోతి అన్నారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టే అంశంపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి మాట్లాడుతూ బాలికల ప్రవర్తనలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు గుర్తించుట, వారికి అవసరమైన సూచనలు చేయడం ప్రధాన బాధ్యతగా గుర్తించాలన్నారు. బాల్యం నుండే సామాజికంగా ఎదురయ్యే ఇబ్బందులను, వాటిని ఎదుర్కొనే ధైర్యాన్ని బాలికలకు అందించాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి తెల్లం బాబురావు మాట్లాడుతూ చిన్నారులపై లైంగిక దాడులు అనేది అతి సున్నితమైన అంశమని, దీనిపై చిన్నారుల తల్లిదండ్రులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. ఏ స్థాయిలోను చిన్నారులు మానసికంగానూ శారీరకంగానూ లైంగిక దాడులకు గురికాకుండా అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. రిసోర్స్ పర్సన్ వి హిమబిందు, సోషల్ వర్కర్ కె. కమల మాట్లాడుతూ చిన్నారులు మానసిక ఒత్తిడి, కుటుంబ పరిస్థితులు, ఆందోళన, నిరాశను ఎదుర్కొనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పి ఓ పద్మావతి, ప్రధానోపాధ్యాయుడు కె ఎస్ఆర్ ఎస్ వి. శాస్త్రి, అంగన్వాడి, వసతి గృహాల, పాఠశాలల, పోలీసు, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం పట్ల అధికారుల శ్రద్ధ వహించాలి

## రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం.

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. పోలవరం నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం బూసరాజుపల్లి లోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహించారు. నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు అందించారు. ఈ క్రమంలో బుట్టాయగూడెం మండలం రెడ్డి గణపవరం,జైనవారిగూడెం (తోటపల్లి), వెల్తురు వారి గూడెం, వాడపల్లి కాలనీ లకు చెందిన సుమారు 120 మంది సమీపంలో గల భూమి మొత్తం 24 ఎకరాల 21 సెంట్లు, భూమిని, 1992 నుండి ఎన్నో కుటుంబాలు ఆ భూమిని,సాగుచేస్తూ ఆ భూమ్మీద తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని, ఆ భూమికి సాగులో ఉన్న తమకు భూ హక్కు పట్టా, 1 బి అడంగల్, పట్టాదారు పాస్ బుక్కులు మంజూరు చేయవలసిందిగా బొరగం శ్రీనివాసులును కోరారు.రెడ్డిగణపవరం పంచాయతీ పరిధిలో గల 1/70 యాక్ట్ భూములను గుర్తించి 2005 నుంచి సాగు చేస్తున్న తమకు, గత ప్రభుత్వాలు వన్ బి అడంగల్ పట్టా పాస్




బుక్ లో మంజూరు చేశారని, మా పట్టాదారు పాస్ బుక్ అడంగల్ లో, డిజిటల్ సిగ్నేచర్ తమకు తెలియకుండానే తొలగిస్తూ యాడ్ చేస్తున్నారు కాబట్టి, ఆ భూములను రెవెన్యూ రికార్డు నుండి తొలగించకుండా డిజిటల్ సిగ్నేచర్ చేసి తమకు అప్పగించవలసిందిగా కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ట్రైకార్ చైర్మన్ బొరగం సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక తహసిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బుట్టాయగూడెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, నియోజవర్గ పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, పార్టీ నేతలు జారం చాందిని, బచ్చల వెంకటేశ్వరరావు, సుబ్బు తారక్, కొండ్రెడ్డి పూర్ణ, కేరం వెంకటేశ్వరావు, దువ్వెల దుర్గారావు,తాతి దుర్గ,, మానికిల శ్రీను, మాటూరి ముసలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన భాషా పండితుల వ్యాయామోపాధ్యాయుల హోదా

### -హర్షం వ్యక్తం చేసిన ఎ.టి.ఎ

**ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.**

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న భాషా పండితుల, వ్యాయామమోపాధ్యాయుల హోదా పెంపుపై మంత్రిమండలి ఆమోదం తెలపడం పట్ల ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఎ టి ఎ) హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో శుక్రవారం ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు మాట్లాడుతూ భాషా పండితుల వ్యాయామో



ఉపాధ్యాయుల హోదా పెంచడం పట్ల ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకు, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. దీర్ఘకాలంగా ఆర్థిక శాఖ అనుమతి కోసం ఎదురుచూస్తున్న ఈ అంశం పరిష్కారం కావడంలో, మంత్రి ఆమోదం కోసం ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి చేసిన కృషి మరవలేనిదని అన్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలో, మంత్రి మండలి ఆమోదం కోసం అహర్నిశలు శ్రమించారని, ఎమ్మెల్సీ గోపి మూర్తి పోరాట ఫలితంగానే గిరిజన సంక్షేమ శాఖలో భాషా పండితుల, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుల హోదా పెంపుకు మార్గం సుగమం అయిందని గుర్తు చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుల, భాషా పండితుల హోదా పెంపుతో పాటు విధులు, బాధ్యతలు,అధికారాలు, ప్రయోజనాలు కూడా మారతాయని అన్నారు. జిల్లా పరిషత్, మున్సిపల్ యాజమాన్యాలలో హోదా పెంపు ప్రక్రియ మొదలైన తొలినాళ్ళ నుండి అన గా 2016 సంవత్సరం నుండి ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఎంతగానో కృషి చేసిందని ఉద్య మ ప్రస్థానాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తెల్లం రాములు, ఏలూరు జిల్లా గౌరవాధ్యక్షుడు సోదెం రాజు, ఏలూరు జిల్లా అధ్యక్షుడు సరియం నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కుంజం రమేష్, జిల్లా సహా అధ్యక్షుడు తెల్లం గంగరాజు, తదితరులు పాల్గొన్నారు

# ఉత్సాహంగా ప్రారంభమైన హేలాపురి బాలోత్సవం 6వ పిల్లల సంబరాలు

- పిల్లల్లో సృజనాత్మకత,వారిలో దాగి ఉన్న కళలను వెలికి తీసే వేదిక హేలాపురి బాలోత్సవం
- బాలోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో వక్తలు

**ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు**

బాలబాలికల కేరింతలు నృత్య ప్రదర్శనలు విచిత్ర వేషధారణలు మ్యాజిక్ షోలు పద్యాలు జానపద నృత్యాలు లు తో హేలాపురి ఆరవ బాలోత్సవం అత్యంత ఉత్సాహపూరితమైన వాతావరణంలో ప్రారంభమైంది. ఏలూరు జిల్లా పెదపాడు మండలం వట్లూరు సిద్ధార్థ క్వెస్ట్ విద్యాసంస్థల ఆవరణలో ఆవరణలో డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు ప్రాంగణంలో బాలోత్సవం కోలాహలంగా జరిగింది. బాలోత్సవం ప్రారంభం సందర్భంగా జాతీయ జెండాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుమూడి కోటేశ్వరరావు ఆవిష్కరించారు. బాలోత్సవం పతాకాన్ని ఇటీవల డీఎస్సీ ఫలితాలలో 5 సబ్జెక్టులో ఉద్యోగాలు సాధించిన వేలేరుపాడు గ్రామానికి చెందిన నాగుల



మంగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభ సందర్భంగా సిఆర్ రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు చేసిన రోప్ స్కిప్పింగ్ అందరినీ ఆకట్టుకున్నది బాలల వేషధారణలు విన్యాసాలు కళలు సాంస్కృతిక వైభవం కోలాటాలు దేశ స్వాతంత్ర ఉద్యమ నాయకుల వేషధారణన లతో చిన్నారుల ప్రదర్శనతో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో బాలోత్సవం కొనసాగింది.వ్యాసరచన పద్యం భావం సందేశాత్మక గీతాలాపన ఏకపాత్రాభినయం లఘునాటిక అంతర్జాలంలో అన్వేషణ వాయిద్య పరికరాలతో విన్యాసం సందేశాత్మక గీతాలు నృత్యం జానపద గీతాలు నృత్యం వంటి అంశాలలో విద్యార్థులు ప్రదర్శనలు అమితంగా ఆకట్టుకున్నాయి. ప్రారంభ సభలో ఎల్లాప్రగడ సుబ్బారావు చిత్రాలను "మహోన్నత ఘట్టాలు"" షిరోస్ " పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు బాలోత్సవము అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆరేళ్లుగా హేలాపురి బాలోత్సవాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు.బాలల్లో ఉన్న సృజనాత్మకతను వివిధ కళలను వెలికి తీసే పెద్ద వేదికను బాలోత్సవం కల్పించినందుకు గర్వపడుతున్నామన్నారు. పెదపాడు ఎంఈఓ ఎస్ నరసింహమూర్తి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో అన్ని పోటీలలో పాల్గొనడం విద్యార్థులకు అవసరం అన్నారు బాలోత్సవం అటువంటి పోటీలకు విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఉపయోగపడుతుందన్నారు. సభలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన మోరాళ మహేష్ మరియు డీఎస్సీలో ఐదు ఉద్యోగాలు సాధించిన నాగుల మంగరాణి లకు నిర్వాహకులు ఇచ్చి సత్కరించారు మొదటి రోజు 350 పాఠశాల నుండి 8000 మంది విద్యార్థులు పాల్గొన్నారు 53 మరియు కల్చరల్ యాక్టివిటీ జరిగాయి ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కోనేరు సురేష్ బాబు విజిఎంఆర్ కృష్ణారావు మహమ్మద్ అలీ ఎమ్మెస్ కాంతారావు హేలాపురి కళాకారుల సంఘం అధ్యక్షులు పెదపాటి రామకృష్ణ బాలోత్సవం ప్రధాన కార్యదర్శి దేవరకొండ వెంకటేశ్వర్లు కార్యనిర్వాహ కార్యదర్శి గుడిపాటి నరసింహారావు మేతర అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ ఇలాకాలో పంజా విసురుతున్న కబ్జా రాయుళ్లు

- కోట్ల రూపాయలు విలువ చేసే మున్సిపల్ భూమిని కబ్జా చేసిన జనసేన నేత ముఖ్య అనుచరుడు
- కబ్జా స్థలంలో డాబా నిర్మించేందుకు ప్రయత్నం
- నిర్మాణాలపై కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి-పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం అనగానే రాష్ట్రం అంతా గుర్తుకు వచ్చేది డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ పేరు అటువంటి ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత నియోజకవర్గం లో మున్సిపల్ ప్రభుత్వ స్థలాలు కబ్జా కి గురి కావడం అది సొంత పార్టీ నాయకులు కనుసన్నల్లోనే జరగడంతో అధికారుల సైతం పట్టించుకోకపోవడంతో కబ్జా రాయుళ్లు బరితెగిస్తున్నారు. వివరాల్లోకి వెళితే స్థానిక పిఠాపురం పట్టణం నుండి కాకినాడ వెళ్లే ప్రధాన రహదారి లో కోట్ల రూపాయలు విలువచేసే మున్సిపాల్టీ కి సంబంధించిన ఖాళీ స్థలం ఉంది ఆ స్థలం పై ఇటీవల (వైసిపీ) నుండి జనసేన పార్టీ లో కీలకం గా వ్యవహరిస్తున్న ముఖ్యనేత అనుచరుడు కన్ను పడింది. ఇక అంతే "దొర "ల అండ ఉంటే దోపిడి చేయడం పెద్ద కష్టం ఏమికాదని అనుకున్నాడో ఏమో కానీ వెంటనే ఆ స్థలంలో డాబా ఏర్పాటుకి ప్లాన్ వేశాడు ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే మున్సిపల్ స్థలం లో పనులు చక చకా మొదలు పెట్టేశాడు అధికారులు సైతం అటువైపు చూడకపోవడంతో ఆశ్చర్యానికి గురిచేస్తుంది స్థానిక ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ నియోజకవర్గానికి అందుబాటులో లేకపోవడం తో చోట మోటా కార్యకర్తలు సైతం ఎక్కడ ఖాళీ స్థలం కనబడితే అక్కడ కబ్జా చేసేస్తున్నారు ఎవరు అయినా అడ్డుకుంటే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు అధికారులను సస్పెండ్ ట్రాన్స్ఫర్ పేర్లతో బెదిరిస్తున్నారు ఇంత జరుగుతున్నా పార్టీ అధినాయకుడు దృష్టి కి వెళ్లే అవకాశం లేకపోవడంతో దోపిడీ కూడా దొర తనం గా చేస్తున్నారు మరో వైపు జనసేన ఆవిర్భావం నుండి పార్టీకి సేవ చేస్తూ పార్టీ పైనా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన అభిమానం పెంచుకున్న కార్యకర్తలు మాత్రం ఈ కబ్జారాయాళ్లు చేసే పని నచ్చుట్లేదు ఇటీవల వైసిపి నుండి వచ్చి జనసేన ముసుగులో కబ్జాలు సెటిల్మెంట్లు నిర్వహించడం దానిని నియోజక వర్గముఖ్య నాయకుడు సమర్ధనించడం తో ముందు ముందు పార్టీ భవిష్యత్ ఎలా ఉండబోతుందో అని జనసేన శ్రేణులు డిలా పడుతున్నారు ఇప్పటికే ఈ కబ్జా రాయుడు పిఠాపురం లో జగ్గయ్య చెరువు లో పలు స్థలాలను కబ్జా చేసి బిల్డింగ్ లు సైతం నిర్మించాడు అని ప్రచారం జోరుగా జరుగుతోంది ఇది ఇలా కొనసాగుతూ ఉంటే పిఠాపురంలో శ్మశానాలు సైతం దోచుకొంటారని పలువురు ఆరోపిస్తున్నారు

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## టిడిపి నేత డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

రైతు సంక్షేమమే కోటం ప్రభుత్వం ప్రధాని టిడిపి నేత డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.కాకినాడ రూరల్ కరప మండలం యండమూరు పంచాయతీ వడ్డిపాలెం గ్రామానికి చెందిన వనుం విమలావతి ఇటీవల కూటమి ప్రభుత్వం నియమించిన ఆత్మ కమిటీ డైరెక్టర్ గా నియమితులు అయిన సందర్భంగా ఈ పదవి రావడానికి సహాయపడిన రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డా. చప్పిడి వెంకటేశ్వరరావు ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా డా. చప్పిడి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని అలాగే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీ వ్యవస్థను ఇంకా అభివృద్ధి చేసే దిశగా ఇంకా ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు కూటమి ప్రభుత్వం ప్రజాసేవ కోసం అహర్నిశలు పాటుపడుతుందని అన్నారు అలాగే కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు పంతం నానాజీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపునిస్తూ పాలన సాగిస్తున్నారని అందులో భాగంగా ఆత్మ కమిటీని నియమించి చైర్మన్ గా గొల్లపల్లి చంద్రశేఖర్ ను నియమించి 21 మంది డైరెక్టర్లను కూడా నియమించడం జరిగిందని ఈ డైరెక్టర్లలో యండమూరు పంచాయతీ వడ్డిపాలెం గ్రామానికి చెందిన వనుం విమలావతిని డైరెక్టర్ గా నియమించడం జరిగిందని. ఈ పదవి ద్వారా రైతులకు అందుబాటులో ఉంటూ వారికి వ్యవసాయంలో ఎటువంటి పద్ధతులు తీసుకోవడం ద్వారా ఎక్కువ దిగుబడి పొందవచ్చు వంటి కార్యక్రమాలను, వ్యవసాయంలో నూతన పద్ధతులను, ఆఖ్వారంగంలో నూతన పద్ధతులను ఇలా అనేక వ్యవసాయ అనుబంధ సంస్థలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలలో ఆత్మ కమిటీ ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం విమలావతి మాట్లాడుతూ ఈ పదవి ద్వారా రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సేవా కార్యక్రమాలు చేపడతామని, అలాగే ఈ బాధ్యతను అప్పగించిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కి, డా. చప్పిడి వెంకటేశ్వరరావుకి, గ్రామ సర్పంచ్ మారెళ్ల శివకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ మద్దా వికాష్, అలయన్స్ క్లబ్స్ సౌత్ మల్టీఫుల్ ట్రెజరర్ వనుం శ్రీనివాస్ వనుం ఏడుకొండలు, కురుపూడి విజయతార,వనుం ఉపేంద్రనాథ్,వనుం అనంత రాజ్యలక్ష్మి, మేడిశెట్టి పాండురంగ, గుబ్బల వీరబాబు, పిల్లి లోవరాజు, పాలిక చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# డి.ఆర్.ఓ.ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డిసెంబర్ 25వ తేదీ క్రిస్టమస్ 30 వ తేదీ ముక్కోటి ఏకాదశి డిసెంబర్ 31 రాత్రి నుండి జనవరి1వ తేదీ వరకు నూతన సంవత్సరం, వేడుకలు, పోలీస్ రక్షణ వ్యవస్థ ద్వారా అధికారులు సమన్వయంతో శాంతి యుతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కొత్త మాధవి అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ఉత్సవాలు నిర్వహణ శాంతి కమిటీ సమావేశం జిల్లా స్థాయిలో అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్సవాలు నిర్వహణలో శాంతిభద్రతల పరిరక్షణ కొరకు పోలీసు యంత్రాంగం పాత్ర కీలకమని సూచించారు. ప్రతి ఈవెంట్ ను శాంతియుత వాతావరణంలో ప్రజానీకం నిర్వహించుకునేలా అధికారులు పూర్తి సమన్వయం పాటించాలన్నారు. జనవరి మాసంలో సంక్రాంతి మూడు రోజులు పర్వ దినాలు డిసెంబర్ 31 ముక్కోటి ఏకాదశి, జనవరి 31వ తేదీ శని త్రయోదశి మందపల్లి శనీశ్వరాలయం లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ నిర్వహించాలన్నా రు. జనవరి 29వ తేదీ భీష్మ ఏకాదశి పర్వదినం శాంతి యుతంగా నిర్వహించాలన్నారు. జనవరి 25 నుండి ఫిబ్రవరి రెండో తేదీ వరకు దక్షిణ కాశీగా పేరుగాంచిన అంతర్వేది శ్రీ లక్ష్మీనరసిం హస్వామి వారి తిరుకల్యా ణోత్సవాలను అత్యంత వైభవపేతంగా అంగరంగ వైభవంగా నిర్వహణకు సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పి. శ్రీకర్ డి అఖిల జిల్లా స్థాయి అధికారులు డిఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో

# ప్రజాదర్బార్‌కి వెల్లువెత్తిన ప్రజానీకం

## స్వయంగా వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆలమూరు - ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మండలంలోని 18 గ్రామాల నుంచి విశేష సంఖ్యలో ప్రజలు తరలివచ్చి వినతులు అందజేశారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. జాతీయరహదారి కి బడుగువానిలంక గ్రామం వద్ద సర్వీస్ రోడ్డు నిర్మించాలని ఆ గ్రామానికి చెందిన నాయకులు ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సర్వీస్ రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను ఓపికగా విన్నారు. సంబంధిత శాఖల అధికారులకు సదరు సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్ల వ్యవహార శైలిపై కొందరు ఫిర్యాదు చేయగా సంబంధిత డాక్టరుతో ప్రజలకు ఏ ఇబ్బంది తలెత్తకుండా సేవలు అందించాలని మరలా రోగుల నుంచి ఏదైనా ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. పెనికేరులో పంట పొలాల ముంపునకు కారణం అవుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. రెవెన్యూ తో సహా ప్రజల నుంచి అందిన సమస్యలను వెంటనే అధికారులు పరిష్కరించాలని, సమస్యలు పరిష్కారం కాకుంటే అధికారులపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 149 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారుకు కృతజ్ఞతలు తెలిపిన అగ్నికుల క్షత్రియ సంఘాలు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం పాలక మండలిలో ప్రత్యేక ఆహ్వానితులుగా అగ్నికుల క్షత్రియులైన కొత్తపేట మండలం వానపల్లికి చెందిన మాస్కపల్లి త్రిమూర్తులును నియమించినందుకు ఎమ్మెల్యే బండారుకు ఆ సామాజిక వర్గీయులు కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో వారంతా ఎమ్మెల్యేను కలుసుకుని ధన్యవాదాలు తెలిపారు. పాలకమండలిలో పాయకరావుపేటకు చెందిన గోశాల అప్పలనరసమ్మ ఇప్పటికే సభ్యులుగా స్థానం పొందారని, మాస్కపల్లి త్రిమూర్తులును ప్రత్యేక ఆహ్వానితులుగా సైతం అవకాశం కల్పించడం సంతోషదాయకమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. వాడపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాత పినపోతు గజేంద్రుడు విగ్రహాన్ని ఆలయం వద్ద ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వారికి తెలిపారు. అగ్నికుల క్షత్రియ సామాజికవర్గానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలియజేశారు.

# మండల పార్టీ అధ్యక్షులు అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలి

-కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - నాయకత్వ పటిమ, పార్టీ పట్ల అంకితభావంతో, అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు వెళ్తూ పార్టీ బలోపేతానికి మండల పార్టీ అధ్యక్షులు కృషి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుల కోసం నిర్వహించిన అవగాహన తరగతులకు గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. క్యాడర్ నిర్వహణతో పాటు లబ్ధిదారులకు పథకాల కార్యాచరణ సక్రమంగా అమలు జరిగేలా చూడాలని, సోషల్ మీడియాల బాధ్యతాయుతమైన వినియోగంపై విలువైన సూచనలు అందించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడంలో మండల పార్టీ అధ్యక్షుల పాత్ర ఎంతో కీలకమన్నారు.

# గ్రామ సమస్యలని ప్రజా ప్రతినిధులు నా దృష్టికి తీసుకొని రావాలి

ప్రజాభూమి ప్రతినిధి-మలికిపురం

మలికిపురం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో నిర్వహించిన సర్వ సభ్య సాధారణ సమావేశంలో శాసన సభ్యులు దేవ వర ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికా రులు మరియు ప్రజా ప్రతిని ధులతో మండల పరిధిలో జరగవలసిన అభివృద్ధి పనులు మరియు సమస్యలు తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ప్రజలు తన వద్దకు సమస్యలు పట్టు కుని వస్తున్నారని ప్రజల కన్నా ముందే మనం గ్రామంలో సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చేసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో సుమారు వెయ్యి రోడ్ల నిర్మాణం చేయాలన్నది నా లక్ష్యం అని దానికి మీరందరూ సహకరించాలని కోరారు. పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తున్నాం అని తెలిపారు.ప్రజా ప్రతినిధులందరూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలకు తెలియ జేయాలని అన్నారు. ఎన్ని రోడ్లు వేసాం ఇంకా ఎన్ని రోడ్లు వేసుకోవాలి, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వా రా గ్రామంలో ఎంతమందికి లబ్ధి చేకూరింది ఎంతమందికి అవకాశం ఉండి లబ్ధి పొందలేక పోయారు అనే విషయాలపై దృష్టి సారించాలని కోరారు. వీటితో పాటు కరెంట్, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, పెన్షన్లు తదితర వాటిపై కసరత్తు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# నాణ్యత ప్రమాణాలతో కూడిన రేషన్ నిత్యావసరాలను సరఫరా చేయాలి

## జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి



ప్రజా భూమి ప్రతినిధి-అమలాపురం

నాణ్యతా ప్రమాణాలతో కూడిన రేషన్ నిత్యావసరాలను పూర్తి బరువుతో, నిర్ణయిత ధరకు అందించి ప్రజాసంతృప్తి స్థాయిలను మెరుగుపరచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి రేషన్ డీలర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు రేషన్ ఎల్పిజి గ్యాస్ డీలర్లతో జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించి డీలర్లు మంచి ప్రవర్తనతో కూడిన సేవలను పారదర్శకంగా అందించి ప్రజాసంతృప్తి స్థాయి మెరు గుపరచాలని సూచించారు. డిజిటల్ పారదర్శకత ఎల్పీజీ గ్యాస్ డీలర్లు రేషన్ డీలర్లు విధి విధానాలు సజావుగా అమలు చేస్తూ లబ్ధిదారులకు సేవలు సమయానికి అందించడంలో కీలక భూమిక పోషించాలన్నారు. దీనివల్ల ప్రజా సంతృప్తి గణనీయంగా మెరుగుపడుతుందన్నారు. గ్యాస్ డీలర్లు మంచి సత్ ప్రవర్తన కలిగిన డెలివరీ బాయ్లను నియ మించుకొని అదనపు సొమ్ములు లబ్ధిదారుల నుండి వసూలు చేయ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని లేనిపక్షంలో క్యూఆర్ కోడ్ ఐవిఆర్ఎస్ల ద్వారా ఫిర్యాదులు ఉత్ప న్నమయ్యే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. డెలివరీ బాయ్ లకు ప్రవర్తన పట్ల కౌన్సిలింగ్ చేసినప్పటికీ పరిస్థితి మారకపోతే డెలివరీ బాయ్ స్థానంలో వేరొక వ్యక్తిని నియమించుకోవాలని డీలర్లు కు సూచించారు. సత్ప్ర వర్తన కలిగిన వారితో మంచి ఫీడ్బ్యాక్ వచ్చేందు కు అవకాశాలు మెరుగుపడ తాయన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ.ఉద య భాస్కర్ ప్రసంగిస్తూ పారదర్శక సరఫరా వ్యవస్థ గ్యాస్ సిలిండర్ బుకింగ్, డెలివరీ వివరాలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. మీటర్‌తో తూకం వేయడం సిలిండర్ సీల్ సరిగా ఉందో లేదో లబ్ధిదారుల ఎదుటే చూపాలన్నారు.అదనపు రవాణా సర్వీస్ ఛార్జీలు విధించడం నిషేధమన్నారు. ప్రతి నెలా రేషన్ స్టాక్ వివరాలను బహిరంగ ప్రదర్శన బోర్డులో చూపాలనీ. ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ నవీకరించి చూపగలగాలన్నారు.

**రేషన్‌ను పూర్తి బరువుతో, నిర్ణయిత ధరకు అందిస్తూ . డిజిటల్ పారదర్శకత**

ఆధార్ అదేంటికేషన్ ద్వారా రేషన్ సరఫరా, డి బి టి ద్వారా గ్యాస్ సబ్సిడీ ఈ రెండూ మోసాలను తగ్గిస్తా యన్నారు,సరఫరా వివరాలు ఎస్ఎంఎస్, వాట్సాప్ ద్వారా లబ్ధిదారులకు చేరడం వలన అవగాహన పెరుగుతుందన్నారు. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం, టోల్ ఫ్రీ నంబర్లు, హెల్ప్‌లైన్, మొబైల్ యాప్స్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించి వేగంగా పరిష్కరించాల న్నారు.డీలర్ల పై వచ్చిన ఫిర్యాదులను సమయానికి విచారించి చర్యలు తీసుకోవడంతో ప్రజా నమ్మకాన్ని పెంచుతుందన్నారు. నాణ్యత బరువు సక్రమంగా ఉండటంగ్యాస్ సిలిండర్లకు సరైన బరువు, రేషన్‌లో అద్భుతమైన నాణ్యత ఉన్న ధాన్యాలు ఇవ్వడం లబ్ధిదారుల విశ్వాసాన్ని పెంచుతుందన్నారు.

**రేషన్ దుకాణాల్లో ఎలక్ట్రానిక్ కాటాలు తప్పనిసరన్నారు సేవా ధోరణి, వ్యవహార శైలి**

లబ్ధిదారులను గౌరవంతో, ఓర్పుతో సంప్రదించడంతో పాటుగావృద్ధులు, వికలాం గులు, మహిళలకు ప్రాధాన్యత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.దుకాణాల పని సమయాలు స్పష్టత ఉండాలని, రేషన్ షాప్స్, గ్యాస్ ఏజెన్సీల పని సమయాలను బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. సమయానికి తెరవడం మూసివేయడం, దినసరి వినియోగదా రులకు సౌకర్యం కల్పించ డం.రేషన్ ధాన్యాలను బ్లాక్ మార్కెట్‌కు మళ్లించడం, గ్యాస్ సిలిండర్లను వాణిజ్య వినియోగానికి అక్రమంగా అమ్మడం వంటి కార్యక లాపాలను పూర్తిగా నిరోధించాలన్నారు.సామాజిక బాధ్యతతోవ్యవహరిస్తూ లబ్ధిదారులకు స్కీమ్‌లు, హక్కులు, ధంలు, సబ్సిడీ వివరాలపై అవగాహన కల్పించాలన్నారు.ప్రభుత్వ విధానాలు, భద్రతా సూచనలు తెలియజేయడం.ప్రజా సంతృప్తి పెరుగుతుందన్నారు.

సమయపాలన మాన వతా ధోరణి నాణ్యత సక్రమ సేవలతోసరఫరా ప్రక్రి య అమలు అయితే లబ్ధిదారులకు సేవలు సజావుగా చేరుతూ, ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందన్నారు, ప్రజా సంతృప్తి స్థాయిల ను ఎప్పటికప్పుడు విశ్లేషించి జిల్లాకు రేషన్ ఎల్పిజి గ్యాస్ పంపిణీలో మంచి పేరు ప్రఖ్యా తులు తీసుకుని రావాలని ఆయన డీలర్లకు ఉద్బోధించారు. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రభుత్వపరంగా చురుగ్గా సాగుతోందని కొనుగోలు చేసిన వెంటనే ఎఫ్ టి ఓ జనరేట్ చేసి 24 గంటల్లోపు నిధులు రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు బాబి, త్రినాధ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
శనివారం 13 డిసెంబర్ 2025

# బ్యాంకర్లు రుణాల లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలి

## లక్ష్యసాధనలో నిర్లక్ష్యం ఉండరాదు

## బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలి జిల్లా కలెక్టర్, ఎంపీ అంబికా

ప్రజా భూమి,అనంతపురము ప్రతినిధి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధించి కేటాయించిన రుణాల లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిస్థాయిలో ఖచ్చితంగా చేరుకోవాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం (సెప్టెంబర్ 2025 క్వార్టర్)లో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం ముద్ర యోజన (పీఎంఎంవై), పీఎం సూర్యఘర్ యోజన, పీఎంఈజిపి, తదితర కేంద్ర, రాష్ట్ర పథకాలకు సంబంధించిన రుణాల లక్ష్యాలను ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. పలువురు బ్యాంకర్లు లక్ష్యాలను చేరుకోవడంలో పురోగతి తక్కువగా ఉందని, వెంటనే పురోగతి తీసుకురావాలన్నారు. పీఎం ముద్ర యోజన కింద లక్ష్యాలను చేరుకోవాలని చెప్పామని, అయితే పురోగతి తక్కువగా ఉందన్నారు. సిటీ యూనియన్ బ్యాంక్, బంధన్ బ్యాంక్, కోటక్ మహేంద్ర బ్యాంక్,




తదితర బ్యాంకులు ఒకటి కూడా పీఎం ముద్ర యోజన రుణాలు మంజూరు చేయలేదని, వచ్చే సమావేశం నాటికి ఇందులో పురోగతి రావాలని, లేకపోతే తమ నుంచి ఎలాంటి సహకారం అందించమన్నారు. సమావేశానికి రాని బ్యాంకర్లకు మెమోలు ఇవ్వాలని, సమావేశానికి హాజరు కాలేదని వారి గురించి ఎస్ఎల్బీసీకి రాయాలన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఒక బ్యాంకు బ్రాంచ్ ను, ఏటీఎంను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. డిమాండ్ ఉన్నచోట మరూరు, నెలగొండ, సంతేకొండాపురం, తదితర బ్యాంకులు లేని గ్రామాల్లో ఆయా బ్యాంకులు నూతన బ్యాంకు బ్రాంచ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పీఎం సూర్యఘర్ యోజన కింద సిబిల్ స్కోర్ చూసి రుణాలు ఇవ్వకూడదని, సిబిల్ స్కోర్ చూసి రుణాలు ఇస్తాను అని ఏ బ్యాంకు అయినా చెబితే ఈ విషయం ఎస్ఎల్బీసీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. పీఎం సూర్యఘర్ యోజన కింద ఆయా బ్యాంకులకు వెళ్లి రిజెక్ట్ అయిన 512 దరఖాస్తులకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈకి పంపించి వాటిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. పశుసంవర్ధక మత్స్య రైతులకు కేసిసి కార్డులను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎంఈజీపీ కింద బ్యాంకుల వద్ద 255 దరఖాస్తుల పెండింగ్ ఉండగా, వాటిని పరిశీలన చేసి అర్హులైన వారికి రుణాలు అందించేలా చూడాలన్నారు. జిల్లాలో పీఎంఎఫ్ఎంఈ కింద కొత్త దరఖాస్తుదారులను నిబంధనల ప్రకారం గుర్తించాలన్నారు. బ్యాంకర్లు ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి బ్యాంకర్లు వారికి కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆయా బ్యాంకులు సిఎస్ఆర్ నిధులను ఉపయోగించుకోవాలన్నారు. పీఎంఈజీపీ కింద 20 లక్షలు వరకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, నిరుద్యోగులకు ఉపాధి చూపించాలనేది ఈ పథకం లక్ష్యంఅని, ఆ లక్ష్యం చేరుకునేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బ్యాంకర్లు వారికి వచ్చిన దరఖాస్తులలో రుణాల మంజూరుకు ఉన్న సమస్యలను తెలియజేయాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో, శెట్టూరు మండల కేంద్రంలో, దర్గాహొన్నూరు, తదితర అవసరం ఉన్నచోట ఆయా బ్యాంకులు బ్రాంచ్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం నరేష్ రెడ్డి, ఆర్.బి.ఐ అధికారి రోహిత్ అగర్వాల్, నాబార్డు ఏజిఎం అనురాధ, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఏడిసిసి బ్యాంక్ సీఈవో సురేఖ రాణి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, జిల్లా పరిశ్రమల శాఖ జెడ్ఎం శ్రీనివాసరావు, మెప్మా పిడి విశ్వజ్యోతి, రూడ్ సెట్ డైరెక్టర్ విజయలక్ష్మి, ఫిషరీష్ డిడి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా స్కిల్ అధికారి ప్రతాప్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, ఆయా బ్యాంకుల అధికారులు, ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహం ఆవిష్కరణ

ప్రజా భూమి, అనంతపురము ప్రతినిధి



శుక్రవారం అనంతపురము నగరంలోని గుత్తి రోడ్డులో భారత మాజీ ప్రధాని మంత్రి, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహం ఆవిష్కరణ చేశారు. అనంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు వాజ్



పేయి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అటల్ – మోదీ సుపరిపాలన యాత్ర (అటల్ ఆశయం – మోదీతో సుసాధ్యం ) కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, పభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, బిజెపి నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 22న అయ్యప్ప స్వామి మండల పూజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని రైల్వే రోడ్డులో వెలసిన నందు అయ్యప్ప స్వామి సన్నిధానంలో ఈ నెల 22వ తేదీ మండల పూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండల పూజకు హాజరుకావాలని వైకాపా నేత గుడ్డంపల్లి వేణురెడ్డిని ఆహ్వానించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు వైకాపా కార్యాలయంలో గురు స్వామి బాలాజీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి మండల పూజా కార్యక్రమాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంపై కౌన్సిల్ లో ఏకగ్రీవ తీర్మానం చేయాలి

## -విన్నవించిన జిల్లా సాధన కమిటీ నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురాన్ని జిల్లా కేంద్రం చేయాలని మున్సిపల్ కౌన్సిల్ లో ఏకగ్రీవ తీర్మానం చేయాలని జిల్లా సాధన కమిటీ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాధన కమిటీ నాయకులు ఇందాద్, ఉమర్ ఫరూక్ ఖాన్ మాట్లాడుతూ, హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి అనే ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌ను నెరవేర్చేందుకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సహకరించాలన్నారు. హిందూపురం మున్సిపాలిటీ కౌన్సిలర్ల ఆమోదం కోసం అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. హిందూపురం భౌగోళిక పరిస్థితులు, అభివృద్ధి అవకాశాలు, ప్రజాసంఖ్య, ఆర్థిక స్థితి, ప్రభుత్వ కార్యాలయాల అవసరం వంటి అంశాలను వివరంగా ప్రస్తావించడం జరిగిందన్నారు. ప్రజల సౌకర్యాలు, పట్టణ అభివృద్ధి, రవాణా సౌకర్యాలు, ప్రాంతీయ ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని హిందూపురాన్ని జిల్లాకేంద్రంగా ప్రకటించాలని కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం జిల్లా సాధన కమిటీ ప్రతినిధులు బాబావలి, శ్రీరాములు, నూర్ మహమ్మద్, ఫరూఖ్ ఖాన్, శంకర్, రవికుమార్, నరసింహమూర్తి, ఇమ్రాన్, ఇంతియాజ్, న్యాయవాదులు ఉదయసింహ రెడ్డి, అతీక్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి

## -మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో గుత్తేదారులు నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ధర్మపురంలో జరుగుతున్న మురికి కాలువల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పదవ ఆర్థిక సంఘం నిధులు రూ.6 లక్షల వ్యయంతో గతంలో ఉన్న చిన్న మురికి కాలువల స్థానంలో పెద్ద మురికి కాలువలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గుత్తేదారులు అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ అధికారులకు కూడా ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుత్తేదారులు, పలువురు మున్సిపల్ అధికారులు ఉన్నారు.



# రాయలసీమ సమగ్రాభివృద్ధికి లక్ష కోట్లు కేటాయించాలి

## -ప్రాంతీయ సదస్సు కరపత్రాలు విడుదల



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాయలసీమ అభివృద్ధి కోసం లక్ష కోట్లు కేటాయించాలని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి కోరారు. కడప నగరంలో ఈ నెల 18వ తేదీన జరిగే రాయలసీమ ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయాలని శుక్రవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, రాయలసీమ సమగ్రాభివృద్ధికి లక్ష కోట్ల రూపాయలు కేటాయించడంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. రాయలసీమ వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాలయాలను ఏర్పాటు చేసి విద్య పరంగా సమగ్రాభివృద్ధి చేయాలని కోరారు. నిరుద్యోగుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి, ఉద్యోగ కల్పనకు ప్రత్యేకమైన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాయలసీమ సమగ్రాభివృద్ధికి కోసం పోరాటానికి ఈ రాయలసీమ ప్రాంతీయ సదస్సును ఏర్పాటు చేస్తున్నామని, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ విద్యార్థి సంఘం నాయకులు అనుదీప్, నాజీర్, పార్థు, భరత్, శశి, ప్రణీత్, అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులు రాణించాలి

## -కలెక్టర్ శ్యాంప్రసాద్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తిలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం లో భాగంగా మెప్మా అవనీ మ్యాగ్ జైన్ ఆవిష్కరణ, విభిన్న ప్రతిభావంతులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విభిన్న ప్రతిభావంతుల్లోనూ ఏదో ఒక రకమైన ప్రత్యేక వైవిధ్యం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు వాటిని గుర్తించి ఆ దిశగా వారిని ప్రోత్సహించాలన్నారు. వికలాంగుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేయడం జరుగుతోందని, అర్హత ఉన్న వారందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 51 మందికి రూ.63.45 లక్షలు మెగా చెక్కు అందించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ పద్మావతి, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకురాలు అర్చన, డీఎంసీ గంగులయ్య, డీపీఎంయు ఉద్యోగులు రమాదేవి, మాధవి లత, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, పద్మావతి, కాంతమ్మ, రామ తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజలు ఆరోగ్య పరిరక్షణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వక్తలు సూచించారు. శుక్రవారం ప్రభుత్వాసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించే అవకాశం ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఏమైనా జబ్బులు వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యాధికారులను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దీనికి తోడు ప్రాణాంతకమైన వ్యాధులు సంక్రమించిన సమయాల్లో అధైర్య పడకుండా సకాలంలో వైద్య చికిత్సలు చేయించుకుంటూ ధైర్యంగా ఉండాలన్నారు. వైద్య సేవల కోసం ప్రభుత్వాలు ఖర్చు చేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సంతోషి కుమారి, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, పారా లీగల్ వాలంటీర్లు రవికాంత్, మాళప్ప తదితరులు పాల్గొన్నారు.



# డాక్టరేట్ గ్రహీత కు ఘన సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండల విద్యాశాఖ అధికారి, బహుముఖ ప్రజ్ఞాశాలి , గాయకుడు, కవి, రంగస్థల నటులు గంగప్ప నేషనల్ కౌన్సిల్ ఫర్ పీస్, ఊటీ , తమిళనాడు సంస్థ నుండి డాక్టరేట్ అందుకోవడాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఓరియంటల్ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఎంఈఓ గంగప్ప సేవలు కేవలం విద్యారంగానికే పరిమితం కాకుండా సాహిత్య, కళా రంగాలలో కూడా విస్తరించడం ప్రశంసనీయమని కొనియాడారు. అనంతరం గంగప్పను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధగిరి శ్రీనివాస్, రాష్ట్ర గౌరవ సలహాదారు పెన్నోబిలం, హిందూపురం శాఖ అధ్యక్ష, కార్యదర్శులు, మహమ్మద్ అన్సర్, గోవర్ధన్, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, ఆర్థిక కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, బాలా నారాయణస్వామి రామాంజనేయులు, కేశవరెడ్డి, జనార్ధన్, శంకరయ్య, మహిళా ఉపాధ్యాయులు అనిత వాణి, సువర్చల, మాధవి, మంజుల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందచేసిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్, ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజా భూమి, అనంతపురము ప్రతినిధి



అనంతపురం నగరపాలక సంస్థ ఆవరణలో డిస్కవరీ అనంతపురం స్వచ్ఛంద సంస్థ శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్,



తదితరులతో కలిసి పాల్గొని పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛంద సంస్థ ఉచితంగా అందిస్తున్న సేఫ్టీ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా డిస్కవరీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అనిల్ ను చైర్మన్ అభినందించారు. అలాగే పర్యావరణహిత బట్ట సంచులను, షూ, కళ్ళ జోల్లు, మాస్క్ లు, గ్లోవ్స్ తదితర పరికరాలను పలువురు పారిశుధ్య కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్ధ్య కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్మికులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఐపై చర్యలు తీసుకోవాలని న్యాయవాదులను నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు పై వెంటనే చర్యలు తీసుకోవాలని శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వన్నేరువప్ప ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. మూడు రోజులపాటు విధులు బహిష్కరించిన న్యాయవాదులు స్థానిక న్యాయస్థానం ఎదుట నిలబడి సిఐకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులు న్యాయవాదిని కించపరిచి అవమానక రీతిలో వ్యవహరించిన సిఐ రాజగోపాల్ నాయుడు పై చర్యలు తీసుకునే వరకు తమ ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామచంద్రారెడ్డి, నాగరాజు రెడ్డి, ఇందాద్, శివశంకర్, అజ్మతుల్లా, రకీబ్, ఉదయ సింహారెడ్డి, అబ్దుల్లా, అజయ్, అభిలాష్, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# అఖండ-2 సినిమాను తిలకించిన మడకశిర ఎమ్మెల్యే రాజు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం శాసనసభ్యులు, ప్రముఖ కథానాయకులు నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ-2 చిత్రాన్ని శుక్రవారం హిందూపురం శుక్రవారం మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు తిలకించారు. చలనచిత్రాన్ని హిందూపురంలోని లక్ష్మీ థియేటర్ లో తిలకించేందుకు ఆయన ఇక్కడికి చేరుకున్నారు. శాసనసభ్యులు బాలకృష్ణ నటించిన సినిమాలో హిందూపురంలో తిలకించడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రాజు పేర్కొన్నారు. రాజుతోపాటు స్థానిక నాయకులు సుమోశీనా, మోదా శివ, మహేష్, నాజర్, తదితరులు ఉన్నారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

శనివారం 13 డిసెంబర్ 2025


# బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

## -మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్

ప్రజాభూమి అన్నమయ్య జిల్లా బ్యూరో



బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీ లక్ష్యమని లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనుమల మధన్ మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం పల్లె బాట కార్యక్రమంలో నాలుగోరోజు అప్పకొండయ్యగారిపల్లి గ్రామం చింతకుంతపల్లి,ఉత్తరమిట్ట హరిజనవాడ, గంగనపల్లి లో పర్యటించారు. గ్రామ ప్రజలు అడుగడుగున ఆత్మీయ స్వాగతాలతో పాటు గజమాలలు దుసలవాలతో సత్కరించి బాణసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకుని వారికి కావాల్సినటువంటి త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ కాలవలు మొదలైనటువంటి మౌలిక వసతులను మంత్రి సోదరులతో మాట్లాడి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తెలుగుదేశం పార్టీతోనే ప్రజా సమస్యలు తిరుతాయిని ప్రజా సమస్యల కోసంకూటమి పెద్దపేట వేస్తుందని అన్నారు . మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడి ఇండ్లు లేని పేదలకు పక్కా గృహాలు నిర్మించేందుకు కృషి చేస్తానని అర్హులైన ప్రతి ఒక్క ఒక్కరికి 3 సెంట్ల ప్రభుత్వ స్థలం తో పాటు పక్క ఇండ్లు నిర్మించడమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కడిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ తో పాటు, తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు శంకరపు జయరాం ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బీజేపీ కృష్ణ, డీలర్ అన్వర్ సాధట్, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులేసు,పక్కీరయ్య రామచంద్ర, గురుస్వామి గురుస్వామి వెంకటేశ్వర్లు, చింతకుంటపల్లి బాబు, పాలెం ధన, కిరణ్, గజేంద్ర రెడ్డి, నారాయణ రెడ్డి, శ్రీనివాసులు, లలితమ్మ, సునీల్, రెడ్డెన్న, ధర్మారెడ్డి, ధర్మరాజు, చలపతి, పెద్దచెరువు నీటి సంగం ఛైర్మెన్ మోహన్ రెడ్డి, బోరెవెల్స్ మల్లయ్య,గంగనపల్లి ప్రభాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

# అంధుల ఆశ్రమంలో చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం,పండ్లు పంపిణీ

ప్రజాభూమి,పులివెందుల టౌన్



పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు,కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ ఆధ్వర్యంలో చవ్వా దుష్యంత్ రెడ్డి 47వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్లు చిన్నప్ప ,రసూల్, చంద్రమౌళి లు హాజరై ఆయన జన్మదిన కేకును కట్ చేసి వారికి పంపిణీ చేశారు. అనంతరం వారికి అన్నదానం చేసిన తర్వాత,పండ్లనుఅందించారు. ఈ సందర్భం గా కిషోర్ మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నాయకత్వంలో, పులివెందుల వైకాపా ఇన్చార్జిలు వైఎస్ మనోహర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి ల ఆధ్వర్యం లో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. జరగబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీ గెలుపే ధ్యేయంగా వార్డు కమిటీలను నియమించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ రామకృష్ణ, కనక , రాముడు, సాక్షి శీను, చెర్లోపల్లి శీను, భాస్కర్ రెడ్డి, ప్రశాంత్, భరత్ , లతీఫ్, రాయుడు,తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి కమిటీలే అస్త్రం

## - వైస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డి వి శశికాంత్ రెడ్డి





ప్రజా భూమి తొండూరు:

కడప జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణ వేగం పెంచుకుంది. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచనలతో గ్రామ గ్రామన పార్టీ కమిటీలు ఏర్పాటులో చురుకుదనం కనబడుతోంది. శుక్రవారం అగడురు, ఊడవగండ్ల గ్రామాల్లో కొత్త గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలకు తొండూరు మండల వైసీపీ కన్వీనర్లు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు భారీగా హాజరై కార్యక్రమాన్ని ఉత్సాహభరితం చేశారు. గ్రామ స్థాయిలోనే పార్టీ శక్తిని పెంచడం, ప్రజలకు ప్రభుత్వ పథకాల సమాచారాన్ని చేరవేయడం, ప్రతి ఇంటికీ పార్టీ ఆదర్శాలు పరిచయం చేయడం ఈ కమిటీల ప్రధాన లక్ష్యమని జిల్లా ఉపాధ్యక్షులు డి.వి. శశికాంత్ రెడ్డి తెలిపారు. గ్రామ కమిటీలు ఏర్పాటుతో వైసీపీ గ్రామాల్లో మరోసారి బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నట్లు పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

# చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ

## యువసేవాతత్పరుడు దుష్యంత్ రెడ్డి అని కొనియాడిన వైయస్ మనోహర్ రెడ్డి






ప్రజాభూమి, పులివెందుల

స్నేహశీలి, కార్యదక్షుడు, ప్రజానాయకుడిగా, సేవా తత్పరుడిగా, ప్రజాక్షేత్రంలో అలుపెరుగని పోరాట పటిమగల విలక్షణనేతగా, అందరి ఆదరాభిమా నాలు చూరగొన్న జననేతగా జగనన్న అడుగుజా డల్లో నడుస్తున్న నిస్వార్థ ప్రజాసేవకుడు చవ్వా దుష్యంత్ రెడ్డిని ప్రజలందరూ పెద్ద మనసుతో ఆశీర్వదిం చాలని, ఆయన ప్రజాసమస్యల పరి ష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటారని, ఆయనకు హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వైయస్ఆర్సీపీ సీనియర్ నేత వైయస్ మనోహర్ రెడ్డి తెలిపారు. వైయస్సార్సీపి పులివెందుల మున్సిపల్ ఇంచార్జి చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బైపాస్ రోడ్డులోని వైయస్ మనోహర్ రెడ్డి స్వగృ హంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీనాయ కులు, కార్యకర్తల సమక్షంలో మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ తదితరులు దుష్యంత్ జన్మదిన కేక్ కట్ చేసి కార్యకర్తలకు, దివ్యాంగులకు అందించారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలు దుష్యంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లింగాల మండల వైఎస్ఆర్సిపి నాయకుడు అంబకపల్లె క్రిష్టిపాటి గంగిరెడ్డి సమకూర్చిన నిత్యవసర సరుకులు 25 మంది దివ్యాంగుల కుటుంబాలకు నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా దుష్యంత్ రెడ్డి జన్మదినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, అవయవాలులేని వికలాంగులకు చేయూతనిచ్చిన క్రిష్టిపాటి గంగిరెడ్డిని వైయస్ మనోహర్ రెడ్డి ఇతర నాయకు లు అభినందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, లింగాల మండల నాయకులు అంబకపల్లి బాబు రెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్, భాకరాపురం రాజా, లక్ష్మీప్రసన్న, చంద్ర మౌళి, ఇతర నాయకులు కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి, చాగలేటి భాస్కర్, బ్యాటరీ ప్రసాద్, వాల్మీకి బాలుడు, కనక, శ్రీరాములు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా కొంగనపల్లి విజయ్ కుమార్




ప్రజాభూమి,పులివెందుల టౌన్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీగా కొంగనపల్లి విజయ్ కుమార్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయ్ కుమార్ , గండి దేవస్థానం చైర్మన్ తేజ, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, సోపాల వీర, రవి, మురళి, వెంకటసుబ్బయ్య, సాయి లు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను కలిసి దుశ్శాలవాతో,గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కి, వైఎస్ మనోహర్ రెడ్డి కి, వైయస్ మదన్మోహన్ రెడ్డికి, దుష్యంత్ రెడ్డి కి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టి నందుకు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తాను అన్నారు. జరగబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేస్తా అన్నారు. అధికార పార్టీ తప్పులను చూపుతూ సోషల్ మీడియాలో ప్రజలకు వివరిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు,నాగ శేఖర్,హరి, బలిజ సంఘీయు లు,తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ షెడ్ పనులకు జల హారతి

## మండల తెదేపా బాధ్యులు యనమల మదనమోహన్



ప్రజా భూమి అన్నమయ్య జిల్లా బ్యూరో

హాలో వాటర్ షెడ్ పనులు వలన కోనంపేట బి ఎర్రగుడి ప్రాంతాలలో గణనీయంగా భూగర్భ జలాలు పెరిగాయని రైతులకు ఎంత ఉపయోగకరంగా ఉంటాయని లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ యనమల మదన్మోహన్ పేర్కొన్నారు. ఎర్రగుడి ప్రాజెక్టు కోనంపేట పంచాయతీ నందు వాటర్ షెడ్ లో చేసిన పనులను టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదనమోహన్ గారు జల హారతి ఇచ్చి జాతికి అంకితం అంకితం చేశారు వాటర్షెడ్ పనుల వలన భూగర్భ జలాలు గణనీయంగా పెరగడంతో గ్రామాల రైతులు ఆనందం వెల్లి విరిసిందని అన్నారు. ఫారం ఫండ్ గుంతకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ నాయక్ లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు చెల్లు శ్రీనివాసులు యాదవ్ రాష్ట్ర దళిత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు దక్కిరెడ్డిపల్లి ఓబులేసు,తెలుగుదేశం పార్టీ, కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ గారు, దప్పేపల్లి సర్పంచ్ కేశవయ్య, టిడిపి నాయకులు వెంకటనారాయణ, అబ్దుల్ రజాక్,యోగాంజనేయులు రెడ్డి, నాగమల్లయ్య నాయుడు, మాజీ ఎంపీటీసీ చిన్న గంగయ్య, కావలి ఆంజనేయులు, బిజెపి కృష్ణయ్య,కావలి వెంకటరమణ, పీరయ్య,తెలుగు యువత అధ్యక్షుడు ధర్మారెడ్డి, ఫకీరయ్య, ఐటిడిపి అధ్యక్షుడు రౌతు శివశంకర్, బాలే పెద్ద రెడ్డప్ప, పెండ్యం రామాంజ నేయులు, మహిళా నాయకురాలు లలితమ్మ, చలపతి,వాటర్ షెడ్ చైర్మన్లు కమిటీ మెంబర్లు, పిఓ వెంకట్రామిరెడ్డి , జేఈ నరసింహారెడ్డి, టివో వెంకటరమణ, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా సెమి గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయఅధ్యక్షుడు, చైర్మన్ కోలా ప్రసాద్




ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలో ఆంధ్ర ప్రదేశ్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోసెమీ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ , మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ లు హాజరయ్యారు. ఈ సందర్భం గా వారు ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. అనంతరం ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో పాస్టర్స్ ప్రకాశం, ఏపీడి సమస్త వారు పాస్టర్ ప్రశాంత్, దేవరాజ్, కృప రాజ్ , డేవిడ్ రాజ్, క్రాంతి రాజు ,అశోక్ , ఉదయ్ కిరణ్ , అశోక్ తరుణ్ ,విజయ్ ప్రకాష్, రాజ్ ,డీజే మణి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ దుష్యంత్ రెడ్డి 47 వ జన్మదిన వేడుకలు

## -కేక్ కట్ చేసిన నూర్ భాషా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఓతూరు రసూల్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాల యం సమీపంలో మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ దుష్యంత్ రెడ్డి 47వ జన్మదిన వేడుకలను జిల్లా వైకాపా సంయుక్త కార్యదర్శి నూరుల్లా ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నూర్భాష సంఘ అధ్యక్షుడు ఓతూరు రసూల్, క్రిష్టి పాటి గంగిరెడ్డి లు హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తల కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దుష్యంత్ రెడ్డి రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వైయస్ మనోహర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి ల నాయకత్వంలో మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర మౌళి, రమణారెడ్డి, ఎస్టి నాయకుడు అంజన్నప్ప, వాసు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంచార్జ్ చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

## క్రిష్టిపాటి గంగిరెడ్డి చేతుల మీదగా వృద్ధులకు అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందులమున్సిపల్ వైకాపా ఇన్చార్జ్,యువ నాయకులు చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదినం పురస్కరిం చుకొని లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధా శ్రమంలో వైకాపా నాయకుడు క్రిష్టిపాటి గంగిరెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందుగా దుష్యంత్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసి వారికి పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు భోజనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ సౌమ్యుడు, మృదుస్వభావి, స్నేహశీలి, మంచికి మారుపేరుగా, మహోన్నత వ్యక్తిత్వం గల మానవతామూర్తిగా, సేవాతత్పరుడిగా, ఎందరో నిరుపేదలు, అనాథలు, అభాగ్యులు, వికలాంగుల సంక్షేమం కోసం నిరంత రం శ్రమిస్తున్న మన అభిమాన నాయకుడు చవ్వా దుష్యంత్ రెడ్డి జన్మదిన సందర్భంగాఆయనకు ప్రజల ఆశీస్సులతోపాటు, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లుఆయన తెలిపారు.


# రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా కొంగనపల్లి విజయ్ కుమార్





ప్రజాభూమి,పులివెందుల టౌన్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీగా కొంగనపల్లి విజయ్ కుమార్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయ్ కుమార్ , గండి దేవస్థానం చైర్మన్ తేజ, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, సోపాల వీర, రవి, మురళి, వెంకటసుబ్బయ్య, సాయి లు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను కలిసి దుశ్శాలవాతో,గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కి, వైఎస్ మనోహర్ రెడ్డి కి, వైయస్ మదన్మోహన్ రెడ్డికి, దుష్యంత్ రెడ్డి కి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టి నందుకు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తాను అన్నారు. జరగబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేస్తా అన్నారు. అధికార పార్టీ తప్పులను చూపుతూ సోషల్ మీడియాలో ప్రజలకు వివరిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు,నాగ శేఖర్,హరి, బలిజ సంఘీయు లు,తదితరులు పాల్గొన్నారు.


# బస్సు ప్రమాద దుర్ఘటనపై జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ దిగ్భ్రాంతి



ప్రజాభూమి,పులివెందుల

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమా దంలో పలువురు యాత్రికులు మృతి చెందడం పై దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతోమాట్లాడుతూ ఈ బస్సు ప్రమాదం ఘటన మనసును కలిసి వేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు న్నాను అన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగా త్రులను ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరణించిన వారికి 20 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నా రు. గాయపడిన వారికి చికిత్స తో పాటు పది లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు.

## భద్రాచలం సమీపంలో ఘోర రోడ్డుప్రమాదం

- 9మంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు మృతి
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు



ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు బ్యూరో

భద్రాచలం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ యాక్సిడెంట్లో చిత్తూరు ఉమ్మడి జిల్లాకు చెందిన 9 మంది మృత్యువాత పడ్డారు. ఈ ఘటనపై న్యూఢిల్లీ పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తక్షణం స్పందించారు.రోడ్డు ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..,మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.

## నో హెల్మెట్ నో పెట్రోల్ - వాకాడు సి.ఐ షేక్.హుసేన్ భాష



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ వాకాడు పోలీస్ కార్యాలయం నందు తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్.హుసేన్ భాష మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలోంచుకొన్ని కోట,వాకాడు,చిట్టమూరు మండలాల్లోని ప్రజలకు నో హెల్మెట్ నో పెట్రోల్ కార్యక్రమములలో ప్రతి పెట్రోల్ బంకులో హెల్మెట్ లేకపోతే ఆయిల్ పట్టకూడదు అని ఆదేశాలు జారీచేశారు ఆయన ద్విచక్ర వాహన దారులకు పెట్రోల్ పట్టుకుంటే బంకులోని సి సీ కెమెరా ద్వారా చూసి ఫైన్ వేయడం జరుగుతుంది ఫైన్ తరువాత మరల పట్టుబడినయడల పదే పదే వేయడం జరుగుతుంది అని తెలియజేశారు.వాహనదారులు హెల్మెట్ ధరించి నడపాలని వారి ప్రాణాలను కాపాడుకోవాలని తెలియజేశారు..

## విధులను బహిష్కరించిన న్యాయవాదులు

### నగరిలో న్యాయవాదుల నిరసన

ప్రజాభూమి ప్రతినిధి, నగరి:

పోలీసుల తీరును నిరసిస్తూ నగరి కోర్టు న్యాయవాదులు శుక్రవారం విధు లను బహిష్కరించి, నిరసన కార్యక్రమాలు చేప ట్టారు. స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేలాయుధం మాట్లాడుతూ హిందూపురం వన్టైన్ సీఐ న్యాయవాది అబ్దుల్ రహీంను అసభ్యకరంగా మాట్లాడుతూ అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సివిల్ కేసులో జోక్యం చేసుకోవడంతోపాటు దురుసుగా ప్రవర్తించిన సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం లో ప్రతిరోజూ ఏదో ఒకచోట న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని దీనిని న్యాయ వాదులందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిం చాలని కోరారు. అనంతరం నగరి కోర్టు ఆవరణ ముందు పోలీసుల జులుం నశించాలంటూ నినాదాలు చేస్తూ నిర సన వ్యక్తం చేశారు. కార్యక్రమలో ఉపాధ్యక్షులు ఎం నాగరాజ్. సెక్రటరీ జాన్ జోస్. జాయింట్ సెక్రెటరీ కే తిరుమల. ట్రెజర్ ఎం అరుణ్. తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## టీటీడీకి ద్విచక్ర వాహనం విరాళం



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

హీరో మోటో కార్ప్ సంస్థ హీరో గ్లామర్ ద్విచక్ర వాహనాన్ని శుక్రవారం టీటీడీకి విరాళంగా అందించింది. ఆ సంస్థ ప్రతినిధులు విజయ్ కన్నన్, గణేష్ కుమార్‌లు శ్రీవారి ఆలయం వద్ద వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తాళాలను ఆలయ పేష్కార్ రామ కృష్ణకు అందజేశారు.

## తిరుపతి, తిరుమల స్థానికులకు ఈ డిప్ ద్వారా వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు

### -డిసెంబర్ 25 నుండి 27 వరకు ఈ డిప్ నమోదుకు అవకాశం

### -29వ తేదిన టోకెన్లు కేటాయింపు



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల


తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల్లో జనవరి 6, 7, 8వ తేదిల్లో రోజుకు 5వేల టోకెన్ల చొప్పున తిరుమల, తిరుపతి, రేణిగుంట, చంద్రగిరి ప్రాంతాల వారికి స్థానికుల కోటా కింద కేటాయించాలని టీటీడీ నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో డిసెంబర్ 25వ తేది ఉదయం 10 నుండి 27 వ తేది సాయంత్రం 5 గంటల వరకు ఈ– డిప్ నమోదుకు టీటీడీ అవకాశం కల్పించనుంది. తిరుమల, తిరుపతి, రేణిగుంట, చంద్రగిరికి చెందిన స్థానికులు పైన పేర్కొన్న తేదీల్లో 1ం3 విధానంలో ఈ–డిప్ కోసం టీటీడీ వెబ్ సైట్, మొబైల్ యాప్, వాట్సాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. డిసెంబర్ 29న మధ్యాహ్నం 2 గంటలకు ఈ–డిప్ ద్వారా టోకెన్లు కేటాయించడం జరుగుతుంది. ఇందులో రోజుకు తిరుపతి, రేణిగుంట, చంద్రగిరి స్థానికులకు 4500, తిరుమల స్థానికులకు 500 టోకెన్లు చొప్పున కేటాయించనున్నారు. ఈ విషయాన్ని గమనించి స్థానికులు టోకెన్ల కోసం ఈ–డిప్ ద్వారా నమోదు చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేయడమైనది.

## కరకంఠేశ్వర స్వామి దర్శనం నా భాగ్యం - నటి విజ్జి




ప్రజాభూమి ప్రతినిధి – నగరి

పట్టణంలో ఐదు వందల సంవత్సరాల క్రితం నిర్మించిన కరకంఠేశ్వర స్వామి ఆలయ దర్శనం నా భాగ్యం అని నటి విజ్జి చంద్రశేఖర్ భావోద్వేగంతో అన్నారు. శుక్రవారం విడుదలైన అఖండ 2 తాండవం చిత్రంలో హీరో నందమూరి బాలకృష్ణ తల్లిగా నటించిన విజ్జి నగరి శ్రీనివాసా థియేటర్ లో ప్రేక్షకులతో పాటు సినిమా చూడాలని తన మేనేజర్ చలపతితో పాటు నగరికి వచ్చారు . మొదట నగరి గ్రామ అధిదేవత సామాలమ్మ ఆలయంలో పూజలు చేసిన అనంతరం, కరకంఠేశ్వర స్వామి ఆలయ దర్శనం చేసుకున్నారు .ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం ఆమెను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా నటి విజ్జి మాట్లాడుతూ నగరి ఆలయ దర్శనాలు, అఖండ చిత్రలో నటించడం తన జీవితంలో మరచిపోలేనని ఆమె తెలిపారు.



# టిటిడి ఆలయాలలో అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు : టిటిడి



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

టిటిడి ఆలయాలలో భక్తులకు నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాద వితరణ చేసేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. టిటిడి ఆధ్వర్యంలోని 60 ఆలయాలలో అన్నప్రసాద వితరణ చేపట్టేందుకు టిటిడి యంత్రాంగం ఏర్పాట్లను సిద్ధం చేస్తోంది.

**అన్నప్రసాద వితరణ నేపథ్యం**

తిరుమల శ్రీవారి భక్తులకు ఉచితంగా అన్నప్రసాదాలు అందించేందుకు ఏప్రిల్ 06, 1985 తేదీన టిటిడి శ్రీకారం చుట్టింది. తొలుత ఎస్వీ నిత్య ప్రసాద స్కీం క్రింద 2 వేల మందికి అన్నప్రసాదరణ కార్యక్రమాన్ని అప్పటి ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు ప్రారంభించారు. ఆ తరువాత 1994, ఏప్రిల్ 1న శ్రీవేంకటేశ్వర నిత్యాన్నదానం ట్రస్టుగా ఏర్పాటైంది. ఇటీవల దీనిని శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుగా ఏప్రిల్ 01, 2014న నామకరణం చేశారు. మొదటగా తిరుమలలో కల్యాణకట్ట ఎదురుగా గల పాత అన్నదానం కాంప్లెక్స్‌లో అన్నదానం జరిగేది. 2011, జులై 7 నుంచి తిరుమలలో అత్యాధునిక వసతులతో నిర్మించిన మాత శ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో అన్నప్రసాదంఅందిస్తున్నారు. ఈ భవనాన్ని అప్పటి రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభాపాటిల్ ప్రారంభించారు.నవంబర్ 15 నాటికి రూ. 2,316 కోట్లు ఈ ట్రస్ట్‌కు డిపాజిట్ గా జమ అయ్యాయి.

**తిరుమలలో**

తిరుమలలోని శ్రీ మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద వితరణ కేంద్రంతో పాటు, రాంబగీచ బస్టాండు, ఏఎంసీ, సిఆర్వో, పిఏసి–1 వద్ద ఫుడ్ కౌంటర్లు, పీఏసీ - 2, పీఏసీ - 4, పీఏసీ - 5 హాల్స్, వైకుంఠం క్యూకాంప్లెక్స్ -1, 2లోని కంపార్ట్‌మెంట్లు, నారాయణ గిరి షెడ్స్, బయటి క్యూ లైన్స్ లలో అన్నప్రసాద వితరణ జరుగుతోంది. తిరుమలలో సాధారణ రోజులలో రోజుకు 1.80 లక్షల ముండి 1.90 మంది, వారాంతపు రోజులలో రోజుకు 2 లక్షల నుండి 2.10 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు. తిరుమలలో జనవరి 1న నూతన ఆంగ్ల సంవత్సరాది, వైకుంఠ ఏకాదశి, రథసప్తమి పర్వదినాలు, బ్రహ్మోత్సవాలలో గరుడసేవ రోజున సరాసరి 2 లక్షల మందికి పైగా భక్తులకు టిటిడి అన్నప్రసాదాలు పంపిణీ చేస్తోంది.

**తిరుపతిలో**

తిరుచానూరులోని అన్నప్రసాద వితరణ కేంద్రం, తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ సమీపంలోని అన్నప్రసాదరణ వితరణ కేంద్రం, శ్రీనివాసం, విష్ణునివాసం, శ్రీనివాసం, విష్ణునివా సం, ఆసుపత్రులలో, ఒంటిమిట్టలోని శ్రీ కోందర రామ స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ జరుగుతోంది. సదరు కేంద్రాలలో సాధారణ రోజులలో 15 వేల నుండి 16 వేలకు మంది, వారాంతపు రోజులలో 18 వేల నుండి 20 వేలమంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు.

**త్వరలో 60 టిటిడి ఆలయాలలో**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు, టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పర్యవేక్షణలో త్వరలో60 టిటిడి ఆలయాలలో భక్తులకు అన్నప్రసాదర చేసేందుకు టిటిడి పటిష్ట ఏర్పాట్లు చేపట్టింది. అన్నప్రసాద వితరణకు ఇప్పటికే టిటిడి ఈవో పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. అన్నప్రసాదం వితరణ, తయారీ కి ధార్మిక సంస్థలు, మఠాలుముందుకు వచ్చే వారితో అవగాహణ చేసేందుకు టిటిడి చర్యలు చేపట్టింది.

# స్వగ్రామం భీముని చెరువు గ్రామంలో ఎమ్మెల్యే ఆదిమూలం ఆకస్మిక తనిఖీలు

- ఉదయం 10.30 గంటల వరకు తాళాలు తీయని గ్రామ సచివాలయం
- తీవ్ర అసహనంతో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే
- భీమునిచెరువులో తాను చదువుకున్న స్కూల్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్వగ్రామమైన నారాయణవనం మండలంలోని భీమునిచెరువు గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఉదయం 10.30 గంటలు కావస్తున్నా గ్రామ సచివాలయం తాళాలు తెరవకపోవడం తో ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేయడంతో పాటు జడ్పీ సీఈఓ తో పాటు ఉన్నతాధికారులకు ఫోన్ చేసి సమస్యను వివరించారు.ఇలాంటి ఘటనలు తన స్వగ్రామంతో పాటు నియోజకవర్గంలో ఎక్కడా పునరావృతం కాకుండా చూడాలని జడ్పీ సీఈఓ, డిఎల్ పిఓ లకు ఎమ్మెల్యే సూచించారు.గ్రామంలో తాను చదువుకున్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాలలో వంటగది తో పాటు రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు, వంట కార్మికులకు దిశ నిర్దేశం చేశారు.పాఠశాలలో వసతులు లేమి స్పష్టంగా కనిపించడం పై ఎమ్మెల్యే ఆదిమూలం ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పాఠశాలకు అవసరమైన వసతులకు నిధులు కేటాయించి వెంటనే ఏర్పాటు చేయాలని జడ్పీ సీఈఓ ను ఎమ్మెల్యే ఆదిమూలం ఫోన్ ద్వారా కోరారు.అనంతరం క్లాస్ రూమ్ లోకి వెళ్ళి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు హిత బోధ చేశారు.



# తిరునగరిలో ఎస్ఎఫ్ఐ ర్యాలీ -కదం తొక్కిన విద్యార్థి లోకం



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

తిరుపతిలో శుక్రవారం విద్యార్థుల స్ఫూర్తి నినాదాలతో మారు మ్రోగింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు సందర్భంగా కేంద్ర, రాష్ట్ర, నాయకత్వ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. భారత విద్యార్థి సమైక్య ( ఎస్ఎఫ్ఐ) 25వ రాష్ట్ర మహాసభలను 12, 13,14 తేదీలలో మూడు రోజులు పాటు తిరుపతిలో నిర్వహిస్తున్నారు. రాష్ట్ర మహాసభలు ప్రారంభం సందర్భంగా మొదటి రోజు తిరుపతి నగరంలో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. విద్యా కేంద్రంగా ఎదుగుతున్న తిరుపతిలో విద్యార్థులు ఉదయం 8 గంటలకే శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల ముంగిటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్యమ స్ఫూర్తి గీతాలను ఆలపిస్తూ యువతను ఉత్తేజపరిచారు. సరిగ్గా 11 గంటలకు ఐన్ స్టీన్ విగ్రహం నుంచి వేలాదిమంది విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ కేంద్ర నాయకత్వం ముందు నడవగా విద్యార్థుల భారీ ప్రదర్శన ప్రారంభమైంది. క్రమశిక్షణకు మారుపేరైన ఎస్ఎఫ్ఐ వాలంటరీల భద్రత నడుమ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వ పర్యవేక్షణలో ప్రారంభమైన ఈ ర్యాలీ కదిలింది. కామ్రేడ్ కదలగా దాని వెనకే అనుసరించగా, ఎస్ సాంస్కృత కళారూ పార్టీ ఆగడాలను ముందు నడవగా కదిలింది. విద్యార్థి ప్రదర్శన 3 కిలోమీటర్లు దూరం సుమారు రెండు గంటల పాటు సాగింది.







కొట్టవిట్టం పెంచులయ్య విప్లవ జ్యోతి వాహనం ముందు జాతీయ నాయకుల్లో స్ఫూర్తి దాతలు చిత్రపటాలతో బాలికలు ఎఫ్ఐ వాలంటరీలు వెంటరాగా, డప్పుల దరువులతో, పాలతో, దేశాన్ని, యువత జీవితాన్ని ఛిద్రం చేస్తున్న కాషాయి తలపించే వేషధారణలతో, ఎస్ఎఫ్ఐ కేంద్ర నాయకత్వం వారు వెనువెంటే రాష్ట్ర నాయకత్వం విద్యార్థి లోకం కెరటాలతో మహాసముద్రాన్ని తలపించేలా ఈ భారీ ప్రదర్శన 3 కిలోమీటర్లు దూరం సుమారు రెండు గంటల పాటు సాగింది. బాలాజీ కాలనీలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలు వేసిన తరువాత టౌన్ క్లబ్ సర్కిల్, మహతి ఆడిటోరియం, తిరుపతి క్రైమ్ పోలీస్ స్టేషన్, పాత జ్యోతి థియేటర్, రామకృష్ణ ఢీలాక్స్ సర్కిల్, స్విమ్స్ ఎదుట ఉన్న వాల్మీకి సర్కిల్ మీదగా తిరుపతి కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ మైదానం వరకు విద్యార్థుల ర్యాలీ ఉద్యమ స్ఫూర్తిని రగిలించే నినాదాలతో సాగింది. పిల్లలనుంచి వృద్ధుల వరకు రెట్టించిన ఉత్సాహాన్ని నింపింది ఈ మహా ర్యాలీ. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 25వ మహాసభల సందర్భంగా మొదటి రోజు ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు ఆదర్శ యం సాజీ, ప్రధాన కార్యదర్శి శ్రీజన్ భట్టాచార్య, రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్ భగత్ రవి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర జిల్లా పూర్వ నాయకులు, ఎస్ఎఫ్ఐ సభ్యులు ప్రతినిధులు, విద్యార్థులు భారీ ఎత్తున హాజరయ్యారు.

# శ్రీసిటీ పరిశ్రమల సామాజిక బాధ్యత కార్యక్రమాలు

- చెరివి, నాగనందాపురం పాఠశాలలకు క్రీడా పరికరాలు పంపిణీ
- జిల్లా అగ్నిమాపకశాఖకు 6 పోర్టబుల్ జనరేటర్లు వితరణ



ప్రజాభూమిప్రతినిధి – శ్రీసిటీ(వరదయ్యపాలెం)

శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని జపనీస్ కంపెనీస్ గ్రూప్ (ఎస్ జె సి జి ), టి హెచ్ కె పరిశ్రమల తమ కార్పొరేట్ సామాజిక భాధ్యత చర్యల్లో భాగంగా శుక్రవారం వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించారు. సత్యవేడు మండలం చెరివి, వరదయ్యపాళెం మండలం నాగానందపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు జపనీస్ కంపెనీస్ గ్రూప్ రూ. 2 లక్షల విలువైన క్రీడా పరికరాలు అందచేసింది. ఇందులో చిన్న పిల్లలు ఆరుబయట ఎంతో ఇష్టంగా ఆడుకునే ఊయల, స్వింగ్, సీసా వున్నాయి. ఈ కార్యక్రమంలో జపనీస్ కంపెనీస్ గ్రూప్ ప్రతినిధులు తకేషి ఒగావా (మియామా ఎలక్ట్రిక్ ఇండియా), మగోషి (ఆల్సోక్), తోమిటా (ఐసాన్), ఉచిదా (డైకి అల్యూమినియం), కొమోరి (డైకి అల్యూమినియం), రాజీవ్ (ఐఎంటిపి) హాజరై విద్యార్థులను ఉత్సాహపరుస్తూ ఆటల్లో పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో ప్రకృతి విపత్తుల సమయాల్లో విద్యుత్ లైట్లకు వినియోగించే రూ. 3.5 లక్షల విలువైన 6 మినీ జనరేటర్లను టి హెచ్ కె పరిశ్రమ జిల్లా అగ్నిమాపకశాఖకు పంపిణీ చేసింది. శ్రీసిటీ ఫైర్ స్టేషన్ ఆవరణలో టి హెచ్ కె డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ మకొటొ సాడో, హెచ్ ఆర్ జనరల్ మేనేజర్ పురుషోత్తమన్ చేతుల మీదుగా జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్యకు జనరేటర్లను లాంఛనంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు అగ్నిమాపక అధికారి రాజయ్య, శ్రీసిటీ సెక్యూరిటీ చీఫ్ రమేష్, టి హెచ్ కె మరియు శ్రీసిటీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు. జపనీస్ కంపెనీస్ గ్రూప్ (ఎస్ జె సి జి), టి హెచ్ కె సీఎస్సార్ చర్యలను శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి అభినందించారు. శ్రీసిటీ ప్రత్యేక చొరవకు పరిశ్రమల చురుకైన భాగస్వామ్యం తోడై ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా సంస్థల మౌళిక సదుపాయాలు చాలా వరకు మెరుగుపడ్డాయన్నారు. అలాగే పలు విపత్తుల సమయాలలోను శ్రీసిటీ పరిశ్రమలు తమ వంతు మద్దతును తెలియచేస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు.

# టీటీడీ ఛైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీశైలం దేవస్థానం బోర్డు ఛైర్మన్



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడును శ్రీశైలం దేవస్థానం బోర్డు ఛైర్మన్ పి.రమేష్ నాయుడు, బోర్డు సభ్యులు హైదరాబాద్ లోని టీటీడీ ఛైర్మన్ వ్యక్తిగత కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని టీటీడీ ఛైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. శ్రీశైలంలో కాటేజీల నిర్మాణానికి కూడా సాయం అందించాలని కోరారు. ఈ విషయంపై టీటీడీ బోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని టీటీడీ ఛైర్మన్ శ్రీశైలం దేవస్థానం ఛైర్మన్ కు తెలియజేశారు. అనంతరం టీటీడీ ఛైర్మన్ కు శ్రీశైలం దేవస్థానం బోర్డు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# తూపిలి సోదరులకు రామ్ కుమార్ రెడ్డి ఆత్మీయ పలకరింపు

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం కోట గ్రామానికి చెందిన తూపిలి సోదరులైన పరంధామ రెడ్డి, రామ చంద్రారెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి లను వైకాపా వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తూపిలి వారి ఇంటికి వచ్చి ఆత్మీయంగా పలకరించారు. గత నెలలో తూపిలి సోదరులలో ఒకరైన తూపిలి.పరంధామ రెడ్డి కుమార్తె అన్విత రెడ్డి వివాహం తిరుపతికి చెందిన ఇసనాక విష్ణువర్ధన్ తో జరిగిన నేపథ్యంలో ఆ వివాహానికి రామ్ కుమార్ రెడ్డి హాజరు కాలేక పోవడంతో శుక్రవారం నాడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కోటలోని తూపిలి సోదరుల



ఇంటికి వచ్చి నూతన దంపతులైన అన్విత విష్ణువర్ధన్ రెడ్డి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తన తండ్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డికి తూపిలి కుటుంబంతో ఉన్న బంధుత్వం గురించి చర్చించుకొని తూపిలి సోదరుల పెద్దమ్మ తూపిలి శ్రీదేవమ్మతో ఆప్యాయంగా మాట్లాడారు. తూపిలి.శ్రీదేవమ్మ రామ్ కుమార్ రెడ్డితో మాట్లాడుతూ..మా నాన్నమ్మ నాగారెడ్డి పిచ్చమ్మ, మీ తండ్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి నాన్నమ్మ సీతమ్మ స్వంత అక్క చెల్లెల్లని రామ్ కుమార్ రెడ్డికి చెప్పారు. అప్పటి రోజుల విషయాలను కూడా శ్రీదేవమ్మ రామ్ కుమార్ రెడ్డికి చెప్పడంతో ఆసక్తి గా విన్నారు. ఈ కార్యక్రమంలో కోట మండల వైకాపా అధ్యక్షుడు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు దేవారెడ్డి నాగూర్ రెడ్డి, పాపారెడ్డి.శశిధర్ రెడ్డి, చెన్నూరు.శ్రీహరి రెడ్డి, నెల్లూరు పెంచల రెడ్డి, కూచివాడ పరంధామరెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, వాకాడు ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, కోట మండల వైకాపా మహిళా విభాగం అధ్యక్షురాలు షేక్.రేష్మ తదితరులు పాల్గొన్నారు...

# అవనిలో అతివల అభివృద్ధి సాధికారతతో సాధ్యం

## - ఏపిఎం ధనుంజయ రెడ్డి

ప్రజభూమి ప్రతినిధి నారాయణ వనం

పేదరికం లేని విస్తృత జీవనోపాదులు కలిగిన గ్రామాలు అవనిలో అతివల అభివృద్ధి సాధికారతతో సాధ్యమని ఏపిఎం టి ధనంజయ రెడ్డి పార్కొన్నారు. నారాయణవనంలోని మండలమహిళా సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం ఎంఎస్ కార్యవర్గ సభ్యులకు ఎంసిఎల్ఎఫ్ఎస్ ముగింపు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో నాల్గవరోజు మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను కమలకథ ద్వారా తెలియజేశారు. ప్రతి మహిళా జీవితంలో సవాళ్లను ఏ విధంగా ఎదుర్కొనాలనేది, పచ్చదనం పరిశుభ్రతతో సామాజిక న్యాయం కలిగి ఆరోగ్యకర స్నేహపూర్వక పిల్లల సమృద్ధి కలిగిన మంచి పాలనతో కూడిన గ్రామం దీని ద్వారా తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. అత్యంత దయనీయమైన సంఘం, గ్రామ సంఘం, మండల సమైఖ్య మరియు అభివృద్ధి పథంలో ఉన్న సంఘం, గ్రామ సంఘం, మండల సమాఖ్య అభివృద్ధిని తెలియజేయడం జరిగిందన్నారు. మహిళల చైతన్యంతోనే కుటుంబంలో అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. పల్లె మేలుకోవాలి ప్రతి ఇల్లు మేలుకోవాలి, అక్కలారా చెల్లెలా రా జగతిలోని వనితలారా, కలగందామే చెలి కలగందామే పాటలతో చైతన్యం కల్పించి







పటిష్ట ఐకమత్యం తో సంస్థలు పరి పుష్టి సాధించాలని కోరారు. గ్రామస్థాయిలో రెండు రోజులు మహిళా సంఘం సభ్యుల అవగాహణ కార్యక్రమాల తో ప్రణాళికలు తయారు చేసుకొని నివేదికలు మండల సమస్యకు సమర్పించగలరని సూచించారు. ఆ నివేదికల ఆధారంగా అన్ని రకాల వసతులు కల్పించి ఆదర్శగ్రామం గా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జెండర్ కార్యక్రమాలు ప్రధాన ప్రజా స్థలాలు, సేవలు, పని ప్రదేశంలో వెళ్ళుటకు మహిళలు మరియు పిల్లలకు భద్రంగా, స్వేచ్ఛగా ప్రయాణించుటకు ఉన్న భద్రతా పరిస్థితుల పైన మండల సమాఖ్యలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, జెండర్ రిసోర్స్ సెంటర్ నేతృత్వంలో భద్రత మరియు సురక్షితం కాని ప్రదేశాలను గుర్తించడం వాటికి పరిష్కార మార్గాలను సూచించారు. మారకద్రవ్యరహిత సమాజం తయారు చేసే విధంగా అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేసి, మానవహారం నిర్వహించి నారాయణవనం పోలీస్ స్టేషన్ నుంచి బైపాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిసిలు అరుణ్ కుమార్, రాజేశ్వరి, నాగేంద్రరావు,నిమ్మి, అకౌంటెంట్ మల్లిక, మండల సమైక్య అధ్యక్షులు రామతులసి, కార్యదర్శి శాంతి, కోశాధికారి జ్యోతి, పాలకవర్గ సభ్యులు, విఓఏలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై పోరాటానికి తుడా అవగాహన కార్యక్రమాలు

## - ప్రజల కోసం అవగాహన మరియు స్క్రీనింగ్ టెస్ట్ కార్యక్రమాలకు శ్రీకారం

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తురక.అమరనాథ్ – తిరుపతి



తిరుపతిలోని తుడా కార్యాలయంలో శ్రీవెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో తుడా సిబ్బందికి క్యాన్సర్ అవగాహన మరియు ఆరోగ్య పరీక్షల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ డైరెక్టర్ డా. పి.ప్రణీత్ మాట్లాడుతూ..క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం



చేయవచ్చని ఆధునిక సాంకేతికతతో ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని వివరించారు. ప్రజారోగ్య పరిరక్షణలో అవగాహన మరియు ముందస్తు పరీక్షలు కీలకమని ఆయన పేర్కొన్నారు. టాటా ట్రస్ట్ క్యాన్సర్ బాధితులకు అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, శ్రీవెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ మరియు టాటా ట్రస్ట్ అందిస్తున్న సేవలను అభినందిస్తూ..తుడా సిబ్బంది సంక్షేమంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణను కూడా తుడా ముఖ్య లక్ష్యంగా తీసుకుంటుందని ఇలాంటి క్యాన్సర్ అవగాహన మరియు స్క్రీనింగ్ కార్యక్రమాలను త్వరలో సాధారణ ప్రజలకు కూడా విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా కార్యదర్శి డా. ఎన్.వి.శ్రీకాంత్ బాబుతో పాటు ఇతర తుడా అధికారులు పాల్గొన్నారు. శ్రీవెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ క్యాన్సర్ ఆసుపత్రి బృందం నుంచి డా.వెంకయ్య, పి.వి.హేమంత్ కుమార్, రమేష్, వినిత, లిజిత, సునిత, అర్చన తుడా సిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం తుడా సిబ్బందికి ఆరోగ్య జాగ్రత్తలు, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యత పై మంచి అవగాహన కల్పించింది...

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతినీ ఎండగట్టాలి

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి - సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మతాలు ప్రాంతాలు భాషలు ఆహారం అలవాట్లు మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తి సిపిఐ నగర సమితి సమావేశం సిపిఐ నగర కార్యాలయంలో ఉదయం 11 గంటలకు గోపి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ..కులాలు, మతాల మధ్య ఘర్షణలు పెట్టడంతో పాటు పాకిస్తాన్ ని ఎన్నికల్లో వాడుకున్న గత ఎన్నికల్లో బీజేపీకి సీట్లు గణనీయంగా తగ్గిపోయింది అన్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఉన్న ఓట్లు తొలగించాలి అని కొత్త ఎత్తుగడ వేసారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్క హామీని కూడా మోడీ అమలు చేయలేదు అన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కారం చేయడం లేదు అన్నారు. కార్మిక చట్టాలను హరించి వేస్తున్నారు అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ కొత్తగా ఒక్క వ్యుద్యోగం ఇవ్వలేదు అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతి విపరీతంగా పెరిగిందని అన్నారు. ప్రభుత్వ భూములు బడా బాబులకు ధార దత్తం చేస్తున్నారు



అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పగిస్తున్నారు అన్నారు. దేశంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లాలి అన్నారు. అన్ని రకాల ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలు సాగించాలి అన్నారు. అదే సందర్భంలో పార్టీని గ్రామీణ స్థాయి నుండి బలోపేతం చేయాలి అని పిలుపునిచ్చారు. ప్రజా పోరాటాల తో పాటు ప్రభుత్వ తీరును ఎండ గట్టాలీ అంటే కమ్యూనిస్టులు చట్ట సభలలో అడుగు పెట్టాలి అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి అన్నారు. పార్టీ చేస్తున్న పోరాటాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి అన్నారు. ఈ సమావేశం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనామాల.గురవయ్య, నగర కార్యదర్శి గోపి, రైతు సంఘం నాయకులు పద్మనాభ రెడ్డి, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు చార్లెలత, తదితరులు పాల్గొన్నారు...

# ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల 2025 ప్రచారహోరు

## యునైటెడ్ రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ పానల్ కు మద్దతుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పి.నాదముని ప్రచారం.



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా డి.ఎల్.ఓ. ఆఫీస్ ప్రచార కార్యక్రమంలో 12వ డిసెంబర్ నెలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఫార్మసీ ఆఫీసర్ల అందరికీ కూడా ఓటు ఎలా వేయాలి ఎందుకు వేయాలి అని అవగాహన కల్పిస్తున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పినాదముని, జిల్లా కార్యదర్శి నరేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ, మరియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ చంద్రకళ పాల్గొన్నారు. ఫార్మసీ కౌన్సిల్లో రిజిస్టర్ చేసుకున్న ప్రతి రిజిస్టర్ ఫార్మసిస్టుకు సంక్షేమం కోసం యునైటెడ్ రిజిస్టర్ ఫార్మసిస్ట్ ప్యానల్ సభ్యులు మాలతి, లుక్క.నరేష్, నాగ కృష్ణ రాజు, కోటపాటి.రాధాకృష్ణ కృషి చేస్తారని తెలియజేశారు...



# డక్కిలి మండలంలో నేడు విద్యుత్ అంతరాయం



ప్రజాభూమి ప్రతినిధి డక్కిలి

తిరుపతి జిల్లా డక్కలి మండలంలో విద్యుత్ అంతరాయం ఉందని ఎ,ఇ అశోక్ తెలియజేశారు. 33/11కె వి సబ్ సస్టేషన్ నందు రెండవ శనివారం మరమ్మత్తులు కారణంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు తాత్కాలిక విద్యుత్ అంతరాయం ఉంటుందని డక్కిలి మండలం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్ అశోక్ తెలియజేశారు. కాబట్టి డక్కిలి మండల ప్రజలు సహకరించి వారి గృహ అవసరాల నిమిత్తం నీటిని నిల్వ చేసుకోవాల్సిందిగా ఆయన తెలియజేశారు.

# మీ భద్రత..మా బాధ్యత

## -తడ ఎస్సై కొండపనాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – తడ



తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తడ మండల ప్రజల కోసం పోలీస్ శాఖ మరింత దృష్టి పెట్టారు. ఈ మధ్య కాలం లో జరిగిన అనేక రోడ్డు ప్రమాధాలను దృష్టిలో ఉంచుకుని మీ



భద్రత మా బాధ్యత అంటూ తడ మండల ఎస్సై కొండపనాయుడు ముందుకు వచ్చి ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ప్రజలకు హెల్మెట్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. ప్రతీ రహదారి కూడలి వద్ద పీకేటింగ్ ఏర్పాటు చేసి వాహనదారులకు పలు సూచనలు ఇస్తున్నారు. ఎస్సై. కొండపనాయుడు మాట్లాడుతూ..ఈ భద్రత కార్యక్రమం మీ కోసం..మీ కుటుంబం కోసం అని..మీ భద్రత మా బాధ్యత అంటూ వెల్లడించారు. అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మీ ప్రాణాలకు ఎలాంటి హాని కలుగకుండా క్షేమంగా ఇంటికి చేరాలని కోరుకుంటున్నాను అని తెలియచేశారు. పోలీస్ శాఖ తీసుకున్న ఈ నిర్ణయం పై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు...

# జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకి ఫిజికల్ డైరెక్టర్ పిడుగు

## భరత్ మహిపతి ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు



చిట్టమూరు మండలంలోని జడ్పీహెచ్ఎస్ గునపాడు గ్రామంలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న పిడుగు భరత్ మహిపతి జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకి ఎంపికైనట్లు పాఠశాల హెడ్మాస్టర్ మరియు మండల విద్యాశాఖ అధికారి 2 అయిన శ్రీ బి భూపయ్య తెలియజేశారు. ఈనెల 10, 11వ తేదీలలో నెల్లూరు నందు ఏసి సుబ్బారెడ్డి స్టేడియం లో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని హేమ్మర్ త్రో విభాగంలో బంగారు పతకం, డిస్కస్ త్రో విభాగంలో బంగారు పతకం, జావాలిన్ త్రో లో వెండి పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలియజేశారు. 2026 సంవత్సరం, జనవరి నెలలో కేరళ రాష్ట్రం, త్రివేండ్రంలో జరిగే జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని తెలియజేశారు. జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల లో మంచి ప్రదర్శనని చూపి జాతీయస్థాయి పతకాలు సాధించాలని హెచ్ఎం కోరారు. పిడుగు భరత్ మహిపతి ని అభినందించిన వారిలో మండల విద్యాశాఖ అధికారి బి వి కృష్ణయ్య , అలాగే వాకాడు చర్చి కాంపౌండ్ పెద్దలు, క్రైస్తవ సోదరి సోదరులు గునపాడు, గునపాటిపాలెం పార్టీ నాయకులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, కేతిరెడ్డి మోహన్ రెడ్డి, లింగారెడ్డి గోపాల్ రెడ్డి, గున పాడు సర్పంచ్ నెల్లూరు సుబ్రహ్మణ్యం, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ, అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అభినందనలు తెలియజేశారు...

# ఎం.పి.ఎస్. పాఠశాలలో మిడ్డే మీల్ పర్యవేక్షణ

## -ఎంఈఓ ముని సుబ్రహ్మణ్యం

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అలాగే ఎంపీఎస్ పాఠశాలలో రెండవ మండల విద్యాధికారి ముని సుబ్రహ్మణ్యం, మిడ్డే మీల్ అమలు పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహారం నాణ్యత, వంటశాల పరిశుభ్రత, నిల్వల నిర్వహణను ప్రత్యక్షంగా పరిశీలించి బాధ్యులకు అవసరమైన సూచనలు అందించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న భోజనం, పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాల పై అభిప్రాయాలు కూడా తెలునుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఈ సందర్భంగా ఎం.ఈ.ఓకు పాఠశాల అకడమిక్ మరియు మిడ్డే మీల్ కార్యకలాపాల వివరాలను వివరించారు. విద్యార్థుల హాజరు పెంపుకు ఆహార నాణ్యత నిరంతరం మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాలని ఎం.ఈ.ఓ సూచించారు...

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శనివారం 13 డిసెంబర్ 2025

# చిట్టమూరు మండల బి టి ఏ నూతన శాఖ ఎన్నిక

## డి ఎ,పి ఆర్ సి బకాయిలను వెంటనే చెల్లించి ఐ ర్ ప్రకటించాలి -రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి యం ఆర్ చక్రవర్తి

## అపరిష్కృత ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి - జిల్లా ప్రధాన కార్యదర్శి టి నాగరాజు.



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

చిట్టమూరు మండలంలో నేడు బహుజన టీచర్స్ అసోసియేషన్ మండల శాఖ సమావేశం మండల అధ్యక్షులు బి సుధాకర్ అధ్యక్షతన మండల ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగినది. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి యం ఆర్ చక్రవర్తి రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, డీఏ బకాయిలను,పి ర్ సి బకాయాలను వెంటనే చెల్లించి ఐ ర్ ను 30 శాతం ఇవ్వాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి టి నాగరాజు రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యలు అలాగే ఉన్నాయని, కౌన్సిలింగ్ ద్వారా ట్రాన్సర్ పొందిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని యాపుల భారాన్ని తగ్గించాలని మాట్లాడారు. తరువాత మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు జి సుధాకరయ్య, సలహాదారులు టీ గిరిబాబు అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు అసోసియేట్ అధ్యక్షులు ఎస్ పెంచలయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్ పెంచలయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ వేణు,ఆర్థిక కార్యదర్శి హెచ్ వెంకటేశ్వర్,అదనపు ప్రధాన కార్యదర్శి వాయ్ శ్యాంసుందర్,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సి హెచ్ సుబ్రహ్మణ్యం ఆర్గనైజింగ్ సెక్రటరీ సి హెచ్ తరుణ్ ఆడిట్ కార్యదర్శి బి శ్రీనివాసు లు ప్రచార కార్యదర్శి సాహుల్ మహిళా కార్యదర్శి పద్మజ,అల్లమ్మ ఉపాధ్యక్షులు ముత్యాలమ్మ,అల్లమ్మ మహిపతి, రమణయ్య, సుబ్బయ్య, కార్యదర్శులు:నాగమణి,చంద్ర, రవి భూపతి అశోక్,వారిని ఎన్నుకున్నారు. అనంతరం మండలం నుండి రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిగా ఎన్నికైన యం ఆర్ చక్రవర్తిని,తిరుపతి జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన బి సుధాకర్ ని మండల శాఖ సన్మానించింది. సమావేశానికి జిల్లా కార్యదర్శి ఎం సి వెంకటయ్య గారు మరియు సంఘ సభ్యులు ఉపాధ్యాయులు హాజరయ్యారు.

# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం




ప్రజాభూమిప్రతినిధి - విజయపురం

మండల కేంద్రమైన విజయపురంలో ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వికలాంగుల సంస్థ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పలువురు ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వికలాంగులు మనోధైర్యంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అతిథులుగా హాజరైన ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి చుక్క ధనుంజయ యాదవ్. రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు చిలకం ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, జిల్లా బిజెపి, ఓ బి సి అధ్యక్షులు కైలాష్ యాదవ్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి స్వామినాథన్, సింగిల్ విండో అధ్యక్షులు ,ఎస్ ఐ మహేష్ బాబు బాబు యాదవ్, ముని భాస్కర్ రాజు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, సమరసింహారెడ్డి, తెలుగు మహిళ అధ్యక్షులు గుణ భూషణమ్మ, పురుషోత్తం రెడ్డి, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు

# భూసార పరీక్షల ఫలితాలపై రైతులకు అవగాహన సదస్సు




ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి:-

భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా వ్యవసాయం రైతులకు ఆదాయం ఉంటుందని గూడూరు డివిజన్ ఓజిలి మండలం నందు జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారి ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాల పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్ష మరియు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తద్వారా ఆహార భద్రత మరియు ఆరోగ్య భద్రత పొందవచ్చని తెలియచేశారు. గూడూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ గోపి నాయక్ మాట్లాడుతూ రైతులకు తప్పక భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగానే పంటలకు ఎరువులను వాడుకోవాలని అది పర్యావరణానికి మేలు చేయడమే కాక నేల ఆరోగ్యమును కూడా కాపాడుతుంది తెలియజేశారు ఖరీఫ్ 2025 లో రైతులు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన వారందరూ తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల నుండి తమ యొక్క భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువులను ఎరువుల వాడకం మరియు యాజమాన్య పద్ధతులను చేపట్టాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వరలకేంద్రం తిరుపతికి చెందిన వ్యవసాయ అధికారులు, సిబ్బంది మరియు ఓజిలి మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ మండల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల.విజయశ్రీ




తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం జరిగే ప్రజా దర్బార్ కార్యక్రమం సూళ్లూరుపేటలోని ఎంపీడీవో కార్యాలయం నందు జరిగింది. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం జరుగుతుందని ప్రజా దర్బార్ కార్యక్రమంలో గ్రామాలలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామని గ్రామాలలో ఏ చిన్న సమస్య ఉన్న తమ వద్దకు తీసుకొని రావాలని ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవంతో అటు అభివృద్ధి ఇటు సంక్షేమం సమపాళ్లలో అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నారని సూళ్లూరుపేట నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వచ్చిన సమస్యను మీ ద్వారా పరిష్కరించ లేకుంటే నా వద్దకు తీసుకుని రావాలని ఎమ్మెల్యే తెలిపారు...

# వాకాడులో చేపల మార్కెట్ కు స్థలం కేటాయించాలి

## -ఫిష్ కా న్ కన్వీనర్ జయపాల్




ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల కేంద్రమైన వాకాడులో అశోక్ పిల్లర్ సెంటర్ వద్ద చేపల మార్కెట్ కొరకు స్థలం కేటాయించాలని శుక్రవారం ఫిష్ కాన్ కన్వీనర్ అప్పంగారి.జైపాల్ సారధ్యంలో చేపలు విక్రయించే మహిళలు పట్టపు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఎంపీడీవో సాయి ప్రసాద్ కు మెమొరండం అందజేశారు. అనంతరం జైపాల్ మాట్లాడుతూ..బల్లి. దుర్గాప్రసాదరావు తిరుపతి ఎంపీగా ఉన్న సమయంలో వాకాడు అశోక్ పిల్లర్స్ సమీపంలో ఉన్న ఏఎంసీకి సంబంధించిన స్థలంలో చేపల మార్కెట్ కు స్థలం కేటాయిస్తామని చెప్పామన్నారు. ఈ విషయాన్ని ఏఎంసీ చైర్మన్ అయిన ప్రమీలక దృష్టికి కూడా తీసుకువెళ్తామని చెప్పారు. ప్రస్తుతం రోడ్డు సమీపంలో చాపల విక్రయం చేయడం వలన చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆదివారం సమయంలో వాహనాలు నిలచిపోయి ట్రాఫిక్ సమస్య కూడా ఎదురవుతుందని ఆయన చెప్పారు. అందువలన చేపల మార్కెట్ కొరకు స్థల సేకరణ జరగాలని ఈ విషయాన్ని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. సహృదయంతో ఎంపీడీవో స్థల సేకరణకైన ప్రయత్నాలను చేయవలసిందిగా మత్స్యకార మహిళల తరఫున కోరడం జరిగింది.

# 74వ ఆల్ ఇండియా పోలీస్ హాకీ ఛాంపియన్షిప్ - 2025కి ఎంపికైన కానిస్టేబుల్ వరముని




ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్నటువంటి కానిస్టేబుల్ వరముని జిల్లా స్థాయిలో జరిగినటువంటి 74వ ఆల్ ఇండియా పోలీస్ హాకీ ఛాంపియన్షిప్ 2025 కు ఎంపిక కావడంతో పోలీస్ ఉన్నత అధికారులు తెలియజేశారు.హా డిసెంబర్ 04 నుంచి 15 వరకు గుజరాత్ రాష్ట్రం రాజ్కోట్‌లో జరుగుతున్న 74వ ఆల్ ఇండియా పోలీస్ హాకీ ఛాంపియన్షిప్ - 2025లో పాల్గొనే అదృష్టం బి.ఎన్. కండ్రిగ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ వరమనికి దక్కింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ సంతోషం వ్యక్తపరిచారు వరమని జాతీయ స్థాయి పోలీసు క్రీడా మైదానంలో తన ప్రతిభను చాటుకునే అవకాశాన్ని సాధించడం పట్ల సహచర ఉద్యోగులు హర్షోత్సాహాలతో అభినందనలు తెలిపారు. స్థానికంగా హాకీ క్రీడలో విశేష ప్రతిభ కనబరుస్తూ వచ్చిన వరమని ఎన్నో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని తనదైన ముద్ర వేసుకున్నారు. ఆయన ప్రతిభను గుర్తించిన ఎంపిక కమిటీ, ఈ ఏడాది జరిగే ఆల్ ఇండియా ఛాంపియన్షిప్‌కు ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించడం గర్వకారణమని సహచరులు పేర్కొన్నారు. క్రీడల పట్ల ఆసక్తి, క్రమశిక్షణ, కఠోర సాధనతో ముందుకు సాగుతున్న వరమని, ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో తన ప్రతిభను మరింత మెరుగుపరుస్తారని రాష్ట్రం పేరును నిలబెడతారని సహచర సిబ్బంది నమ్మకం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌లో సహచరులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు...



# ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే కల్తీ విత్తనాలు విషయంపై అధికారులపై అసహనం



ప్రజాభూమిప్రతినిధి - సూళ్లూరుపేటరూరల్

సూళ్లూరుపేట ఎంపిడిఓ కార్యలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయశ్రీ సహాయ పౌరసమాచారాధికారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 3200 ఎకరాల్లో కల్తీ విత్తనాలు విక్రయించి రైతులకు భారీ నష్టం చేసిన వ్యవహారంలో ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆమె మండిపడ్డారు. రైతులు కేసులు వేస్తామంటూ నా వద్దకు వస్తున్నారు.




ఇది చిన్న విషయం కాదు అంటూ అధికారులు నిర్లక్ష్యంపై తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. దానితోపాటు తుపాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలని స్పష్టంగా ఆదేశించారు. డేటా మొత్తం అప్‌డేట్ చేసి, వెంటనే చర్యలు తీసుకోండి అని ప్రజా దర్బార్ వేదికపైనే అధికారులను నిలదీశారు. రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని కల్తీ విత్తనాలు విక్రయం పై అధికారులు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని సదరు రైతులకు న్యాయం చేయాలని ఆమె ప్రజాదర్బాలలో అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, తహసీల్దారు గోపిరెడ్డి, నాయకులు ఎజి కిషోర్, అన్ని శాఖల మండల అధికారులు కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# తల సేమియా బాధితులను ఆదుకోండి- ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు



ప్రజాభూమి ప్రతినిధి - కోట

రక్తదానం చేసి గర్భవతులకు ప్లేట్లెట్స్ బ్లడ్ అందించడమే కాక మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ అన్నారు. శుక్రవారం కోట మండలం విద్యానగర్ లో కార్ వాష్ సెంటర్ వద్ద చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గూడూరు మెడి పల్స్ రక్త నిధి కేంద్రం సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ఈ శిబిరాన్ని రక్తం ఇది కేంద్రం ఇంచార్జ్ ఎం.సురేష్ ప్రారంభించారు. ముందుగా స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు, ముప్పవరపు ఆదిలక్ష్మి చిత్రపటలకు జ్యోతి ప్రజలవన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రక్తనిది కేంద్రం ఇంచార్జ్ ఎం.సురేష్ మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకు రక్తదానం చేస్తే ఎలాంటి గుండె జబ్బులు గాని ఎలాంటి అనారోగ్య సమస్యలు గానీ దరి చేరవని అంతేగాక రక్తం పలుచబడి ఎలాంటి సమస్యలు దరిచేరమన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఆవుల సుబ్బయ్య మాట్లాడుతూ..ఎం.వి రావు ఫౌండేషన్ నిర్వాహకుడు లీలా మోహన్ కృష్ణ తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన సంస్థ ద్వారా 18 సంవత్సరాల నుండి అను నిత్యం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుతం వారి తల్లిదండ్రులను ఆదర్శంగా తీసుకొని సేవలందిస్తూ..నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వారి పేరును చిర స్థాయిగా నిలుపుతున్నారని ఆయన కొనియాడారు. ఇప్పటి వరకు పదివేలకు పైగా సేవ కార్యక్రమానలను నిర్వహించారని తద్వారా సేవా కార్యక్రమాల్లో గిన్నిస్ బుక్ రికార్డు నమోదు కావాలని ఆయన ఆశించారు. అనంతరం మేడి పల్స్ రతినిధి కేంద్రం ద్వారా రక్తదాతల నుంచి ఆ కేంద్ర నిర్వాహకులు రక్తాన్ని సేకరించారు. రక్తదాతలకు పండ్లు బిస్కెట్లు సర్టిఫికెట్ తో పాటు ఫ్లాస్కోలను రక్తదాతలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ ఎన్.బి.కె.ఆర్. కళాశాలకు సేవలకు చెందిన ఉద్యోగి వైద్యులు షమీ, రతినిధి కేంద్రం సిబ్బంది రక్త దాతలు పాల్గొన్నారు...

# కుప్పం బాదూరులో ఘనంగా రైతు సదస్సు



-ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలోని కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా శ్రీ మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థినులు , ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం తిరుపతి ఆధ్వర్యంలో రైతు సదస్సు ఘనంగా జరిగింది ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా దక్షిణ మండల వ్యవసాయ సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ వి సుమతి మాట్లాడు తూ రైతులకు ప్రకృతి , సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత, పురుగు మందులు, రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించుకుంటూ క్రమంగా ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయం పద్ధతిలో పంటలు సాగు చేస్తూ ప్రజల ఆరోగ్యం పర్యావరణ సమతుల్యతను కాపాడాలని సూచించారు. మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కృష్ణారెడ్డి కుప్పం బాదూరు, వేమూరు, బుచ్చి నాయుడు పల్లి గ్రామాల్లో విద్యార్థినులతో కలిసి పలు పంట సాగు విధానం రైతులకు అవగాహన కల్పించారు రైతు సమస్యలపై భవిష్యత్తులో వారికి మంచి అనుభవానికి ఉపయోగపడుతుందని తెలిపారు ఈ సదస్సులో స్థానిక టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయ అనుబంధంగా పలు రైతులకు పలు పథకాలను సబ్సిడీలను అందిస్తున్ననదని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అదేవిధంగా మండల వ్యవసాయ అధికారులు , శాస్త్రవేత్తలు సలహాలను పాటిస్తూ మంచి దిగుబడులు పొంది రైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు కుప్పం బాదూరు నుండి అభ్యుదయ రైతు నాదముని మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారని అందులో ప్రధానంగా కలుపు, చీడ పీడల సమస్యలను చీడ పీడ సమస్యలను అధికమించేందుకు తగిన పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని శాస్త్రజ్ఞులను కోరారు రామచంద్రపురం మండల వ్యవసాయ అధికారిణి మమత, తిరుపతి రూరల్ మండలం వ్యవసాయ అధికారి సుబ్బారావు లు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరంగా వివరించారు ఈ సదస్సులో భాగంగా పలు పంట సాగు విధానాలు, సమగ్ర వ్యవసాయం, జీవన ఎరువులు, నూతన రకాల వివరాలకు సంబంధించిన విజ్ఞానాన్ని అందిస్తూ చక్కని వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేయగా పలువురు రైతులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సందర్శించారు ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో వివిధ విభాగాలకు చెందిన ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ ప్రతిమ, డాక్టర్ నాగ మాధురి, డాక్టర్ జాన్ రైతులకు పలు సూచనలు చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయం అనుభవం కోఆర్డినేటర్ డాక్టర్ కదిరి మోహన్, డాక్టర్ సునీత, గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సృజన కుమారి, రైతులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.








ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

శనివారం 13 డిసెంబర్ 2025

# మా ఐక్యతే మా ఆయుధం

## అంగన్వాడీల వేతనాల పెంపు కోసం కలెక్టరేట్ వద్ద ఏఐటీయూసీ నేతృత్వంలో ధర్నా



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుపతి జిల్లా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పరిష్కారం, వేతనాల పెంపు కోసం ఏఐటీయూసీ, సిఐటీయూ, ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే.చంద్రశేఖర్ రెడ్డి, యూనియన్ గౌరవాధ్యక్షులు సిహెచ్. శివకుమార్, నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి.రవి పాల్గొన్నారు. 2019 నుండి వేతనాలు పెంచకపోవడం 2023 డిసెంబరులో జరిగిన 42 రోజుల సమ్మె తర్వాత ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకపోవడం పై నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 4687 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చిన ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించినప్పటికీ క్వాలిఫికేషన్ కారణంగా నిలిచిపోయిన 1810 సెంటర్లను కూడా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ల పని తీరు లోపాలు, హెల్పర్ల ప్రమోషన్లో రాజకీయ జోక్యం, గ్రాట్యూటీ అమలు లేకపోవడం, స్నాక్స్ నిలిపివేత, సంక్షేమ పథకాల అమలులో లోపాలు వంటి అనేక సమస్యలను ఎత్తి చూపారు. కనీస వేతనం రూ.26,000 రూపాయలు ఇవ్వడం సహా 9 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నాయకులు కలెక్టర్‌కు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు నాగరాజమ్మ, సుజాత, సావిత్రి, ఆసిఫా, బయ్యమ్మ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు...

# అపహాస్యం చేస్తున్న ఆర్టీఐ యాక్ట్

## - క్వారీల సమాచారం ఇవ్వడంలో దాటవేస్తున్న అధికారులు

## -చిదంబర రహస్యంగానే క్వారీల వివరాలు



ప్రజాభూమిప్రతినిధి – నగరి

సమాచారం తెలుసుకోవడం కోసం ప్రభుత్వం పెట్టిన సమాచార హక్కు చట్టం వివరాలు కోరేవారిని అపహాస్యం చేస్తోందని, అడిగిన సమాచారం అందించక అధికారులు మాటదాటవేస్తున్నారని వైస్ ఎంపీపీ కన్నియప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడారు. మండలంలో ఎన్ని క్వారీలకు అనుమతిచ్చారు, ఎంత విస్తీర్ణం ఇచ్చారు, ఎవరెవరికి ఇచ్చారు, అప్రూవల్ ఏ తేదీల్లో ఇచ్చారు అన్న విషయాలను సమాచార హక్కు చట్టం ద్వారా తహసీల్దార్‌ను కోరడం జరిగిందన్నారు. దీనిపై సమాచారం ఇవ్వడానికి నెలరోజుల సమయం తీసుకున్న అధికారులు అరకొరగానే సమాచారం అందించారన్నారు. దీంతో అప్పిలేట్‌కు వెళ్లామని తాము అడిగిన సమాచారం ఎవరిస్తారన్నారు. దీనిపై ఆర్డీవో అనుపమను వివరాలు కోరామని సంబంధిత వివరాలు మైన్స్ కార్యాలయానికి వెళితే లభిస్తుందని సమాధానమిస్తున్నారన్నారు. ఒక ప్రజా ప్రతినిధికే సమాచారం పొందడం ఇంత కష్టమైతే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఎందుకు రెవిన్యూ అధికారులు పారదర్శకత పాటించడంలో వెనకడుగు వేస్తున్నారన్నారు. క్వారీలకు సంబందిత వివరాలను చిదంబర రహస్యంగా ఉంచడంలో రెవెన్యూ శాఖ పని తీరుపై ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయన్నారు. ప్రజా ప్రయోజనాల దష్ట్యా, కోరిన సమాచారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజల ఆ మేరకు శుక్రవారం ఆర్డీవో కోర్టుకు రమ్మన్నారన్నారు. వివరాల కోసం ఆర్డీవో కార్యాలయానికి వస్తే హక్కుల కోసం మాజీ మంత్రి ఆర్కే రోజా నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. క్వారీల తరపున న్యాయవాది హాజరై వివరాలు వెల్లడించలేమంటో కొన్ని సెక్షన్లు చెప్పి వెళ్లిపోతే అధికారులు సరైన సమాచారం ఇవ్వని పక్షంలో హైకోర్టులో కేసు వేయడానికి కూడా వెనకాడనన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



ప్రజాభూమిప్రతినిధి – నగరి

నగరి దివ్యాంగుల యూనిట్ ఆధ్వర్యంలో 66వ విభిన్న ప్రతిభావంతుల వారోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దివ్యాంగుల దినోత్సవ కేక్‌ను ఎంపీపీ భార్గవి కట్‌చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా డీటీ మేఘవర్ణం మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. తులసి ట్రావెల్స్ వారు మాంగాడుకు చెందిన ధనవేల్‌కు, తడుకుపేటకు చెందిన ప్రసాద్‌కు వినికిడి యంత్రాలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులు మనీ, రాజా తులసిరామ్, మదినబాయ్, దివ్యాంగుల సంఘం నాయకులు కేశవన్, సభ్యులు శ్రీధర్, దాము, వినోద్, కుమారస్వామి, ఎలుమలై, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ జిల్లా కార్యవర్గంలో నగరి మండలానికి ప్రాధాన్యత



ప్రజాభూమిప్రతినిధి – నగరి

ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ జిల్లా కార్యవర్గంలో నగరి మండలానికి అధిక ప్రాధాన్యత దక్కింది. చిత్తూరులోని విజయం విద్యాసంస్థలో జరిగిన 79వ చిత్తూరు జిల్లా వార్షిక కౌన్సిల్‌నందు జిల్లా నాయకులను ఎంపిక చేయడం జరిగినది. కమిటీలో నగరికి చెందిన పురుషోత్తం జిల్లా ఆర్థిక కార్యదర్శిగా, గిరిబాబు అదనపు ప్రధాన కార్యదర్శిగా, సుబ్రమణ్యం రాష్ట్ర కౌన్సిలర్‌గా, లక్ష్మీనారాయణ నగరి డివిజనల్ కన్వీనర్ గా, మహేంద్ర జిల్లా మైనారిటీ కన్వీనర్‌గా, గంగామోహన్, సి.మోహన్‌లను జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మహిళా జిల్లా కౌన్సిలర్‌గా శ్రీదేవి, జిల్లా కౌన్సిలర్‌గా గణేషన్ ఎన్నుకోవడం జరిగినది. నగరి నుంచి జిల్లా కమిటీకి ఎన్నికైన వారిని సంఘ ఉపాధ్యాయులు అభినందించారు.

## సముద్రంలో కొత్త బోట్లు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు... బంగాళాఖాతం సముద్రంలో మత్స్యకారులు చాపల వేటకి బోట్లో వెళ్ళినప్పుడు కొత్తవారు కనిపించిన వెంటనే సమాచారం తెలియపరచాలని మెరైన్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి మత్స్యకారులకు సూచించారు. శుక్రవారం వాకాడు మండలం దుగరాజపట్నం పంచాయతీ పరిధిలోని అంజలాపురం గ్రామంలో మత్స్యకారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రంలో అసాంఘిక కార్యకలాపాలు కనిపించిన,కొత్తవారుతో గొడవ పడకుండా సంబంధించిన బోట్ల వివరాలు తెలుసుకొని వెంటనే సమాచారం తెలియజేయాలని మత్స్యకారులకు సూచించారు, సముద్రంలో వెళ్లే మత్స్యకారులు అందరూ మెరైన్ స్టేషన్,సీఐ,ఎస్ఐ,పోలీస్ సిబ్బంది సెల్ నంబర్లు ఉండాలన్నారు, పూర్తిస్థాయిలో మత్స్యకారులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మెరైన్ ఎస్ఐ సౌమ్య,పంచాయతీ కార్యదర్శి సురేష్,వివిధ శాఖల సిబ్బంది,మత్స్యకారులు తదితరులు ఉన్నారు.

## వైభవంగా కాలభైరవ కాలదోష మహాయజ్ఞం



ప్రజాభూమిప్రతినిధి – నగరి

పట్టణ పరిధిలోని శ్రీకామాక్షీ సమేత కరకంఠేశ్వర ఆలయంలోని శ్రీ కాలభైరవ కాలదోష మహాయజ్ఞం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మహాగణపతి పూజ,కాల భైర ఆవాహన పూజ, నవగ్రహశాంతి హోమం, కాలభైరవ కాలదోష పరిష్కారహోమం చేసి విశేష అభిషేక అర్చనలు నిర్వహించారు. కాలభైరవ ఉత్సవ మూర్తికి, మూలవి రాట్‌కు చేసిన అలంకరణలు భక్తులను ఆకట్టుకుంది. హోమపూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామిని దర్శించుకొని కర్పూర హారతులు, ప్రసాదాలు స్వీకరించారు.

## క్రీకెట్‌లో నగరి విద్యార్థి ప్రతిభ



ప్రజాభూమిప్రతినిధి – నగరి

అండర్ 17 క్రికెట్ క్రీడలో నగరి పీసీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఆఫీస్ అసిస్టెంట్ షిప్ ఒకేషనల్ కోర్సు విద్యార్థి యూకీసిద్ధు ప్రతిభ కనభరిచారు. చిత్తూరు మెసానికల్ క్రీడా ప్రాంగణంలో జరిగిన అండర్ 17 బాలుర క్రికెట్ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనభరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో పాటు చిత్తూరు జిల్లా జట్టుకు కెప్టెన్‌గాను ఎంపికయ్యాడు. ప్రతిభ కనభరచిన విద్యార్థిని కళాశాల ప్రిన్సిపల్ కోట వెంకటా చలపతి, అధ్యాపక బృందం విద్యార్థిని అభినందించారు. కృష్ణా జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో యూకీసిద్దు పాల్గోనున్నాడు.

## తెలుగుదేశం పార్టీ ప్రజలను భయభ్రాంతులను చేస్తుంది... నేదురుమల్లి

**-వాకాడు లో సయ్యద్ నజీర్ అనే వ్యక్తి అపహరన.**

**-ఆ విషయాన్ని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కి తెలియజేసిన కుటుంబ సభ్యులు.**




ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడులో శుక్రవారం రోజు విలేకరుల సమావేశంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిన్న సాయంత్రం వాకాడులో నజీర్ అనే వ్యక్తిని అపహరించారని చెప్పారు.ఎందుకు అపహ రించారంటే నజీర్ కూతురు నెల్లూరు పట్టణములో 34 డివిజన్ చెందిన కార్పొరేటర్ షేక్ ఫమీద నిన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని కలిసి వైసిపి పార్టీ గుర్తు మీద గెలిసి తెలుగుదేశం పార్టీ బెదిరింపు వలన ఆరోజు తెలుగుదేశంతో కొన్ని రోజులు ప్రయాణం చేయడం జరిగిందని తప్పు తెలుసుకుని వైఎస్ఆర్సిపి పార్టీలో కొనసాగుతానని జగన్మోహన్ రెడ్డి కి చెప్పడం జరిగిందని అన్నారు.కూటమి ప్రభుత్వం లో ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఎలాంటి అరాచకాలకు వడగడుతుందంటే కౌన్సిలర్ యొక్క పిల్లలను గాని బంధువులు గాని అపహరించి భయపెట్టి మరల కార్పొరేటర్లు వారి పార్టీలోకి తెచ్చుకోవాలని కొత్త విధానానికి నాంది పలుకుతుంది తెలుగుదేశం పార్టీ. నజీర్ కు ఆరోగ్యం కూడా సరిలేదు అని టయానికి టాబ్లెట్లు వేసుకోవాలని అన్నారు. ఈ విధంగా ఎందుకు చేస్తున్నారంటే ఫమీద ని మరల తెలుగుదేశం లోని తెచ్చుకోవాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ ఇలా చేస్తుందని అన్నారు. నేను వారి కుటుంబ సభ్యులకు చెప్పాను పోలీస్ స్టేషన్ కి వెళ్లి నజీర్ కనబడటం లేదని ఫిర్యాదు చేయమని చెప్పాను. నజీర్ ఎందుకు కనబడలేదో నెల్లూరు జిల్లా ప్రజలందరికి తెలుసు అని అన్నారు.ఈ విధంగా ప్రజలను భయభ్రాంతులను చేసి ఏదో సాధిస్తాం అనుకుంటున్నారు కానీ ప్రజలు వీటన్నిటిని గుర్తిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.పోలీసులు త్వరగా స్పందించి నజీర్ ఎక్కడున్నారో గుర్తించి వాళ్ళ కుటుంబ సభ్యుల దగ్గరకు చేర్చాలని అన్నారు. కానీ పక్షంలో అతనికి ఏమైనా హాని కలిగిన,ఆరోగ్యం దెబ్బతిన్న ఈ ప్రభుత్వమే జవాబు దారి అవుతుందని అన్నారు. వైఎస్ఆర్సిపి తరఫున వాకాడు ప్రజల తరఫున అధికారం ఉన్న లేకపోయినా వారి బాగోగులు చూసుకునే ఈ కుటుంబము తరఫున నేను ఎంత దూరమైనా వెళ్తాను వారికోసం పోరాడతాను వారి పక్షాన ఉంటానని అన్నారు...

## అంగరంగ వైభవముగా" అష్టాష్టక భైరవయాగం"..!- కాలభైరవ గ్రామోత్సవం..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

తొండవాడ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళీ పీఠంలోగురువారం పీఠాధిపతి సూరి స్వామి అష్టాక్షక మహా భైరవ యాగంఅంగరంగ వైభవంగా నిర్వహించారు. తిధి నక్షత్ర దోష నివారణకుశ్రీ ఉగ్ర ప్రత్యంగిరాదేవి అమ్మవారికిఅభిషేకం నిర్వహించారు. ఐశ్వర్య దేవతలుగా పిలువబడే15తిధుల దేవతలనుసేవిస్తూతిధి నిత్య హోమం శాస్త్రోక్తంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ధైనందిన మానవ జీవితంలో ఎటువంటి దోషాలు ఉన్నప్పటికీ తిధి నిత్య హోమం ద్వారావాటన్నిటినీ తొలగించి,సర్వ కార్యసిద్ధి, సుఖశాంతులు, పొందగలరనిఅన్నారు. తదుపరిమహా పూర్ణాహుతి.నైవేద్య సమర్పణ,తీర్థ ప్రసాద వినియోగం గావించిరి.సాయంత్రం 4 గంటలకు అష్టాష్టక(64)భైరవ కలశలనుప్రతిష్ట గావించి,గ్రామ దేవత అనుగ్రహ పూజ,సౌభాగ్య ద్రవ్య సమర్పణగావించిరి.తదుపరిశ్రీ ప్రత్యంగిరాహోమం,పూర్ణాహుతి,నైవేద్య తీర్థప్రసాద వినియోగం గావించిరి. అనంతరంకాలభైరవఉత్సవ విగ్రహమునుగ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి చంద్రగిరి,తిరుపతి,చిత్తూరు,ఢిల్లీ తదితరప్రాంతాల నుండిపెద్ద ఎత్తున ఉభయదారులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## ఎమ్మెల్యేని ఎంజీఎం విద్యా సంస్థల సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆహ్వానించిన ఎంజీఎం విద్యా సంస్థలు డైరెక్టర్ డాక్టర్ మయూర్.



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నందు ఎంజీఎం విద్యా సంస్థలు 2001వ సంవత్సరంలో బొజ్జల గోపాల కృష్ణారెడ్డి, నారా రామమూర్తి నాయుడు, చేతుల మీదుగా ప్రారంభమైన ఎంజీఎం విద్యా సంస్థలు 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని నేడు సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న విషయం ఎంజీఎం విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు.మయూర్ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి వివరించారు. విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు. మయూర్ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని సాదరముగా ఆహ్వానించారు. ఎంజీఎం విద్యా సంస్థలు సిల్వర్ జూబ్లీ వేడుకలు 2026 జనవరి నెలాఖరున జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమమునకు బొజ్జల.గోపాల కృష్ణారెడ్డి కుమారుడు స్థానిక శాసన సభ్యులు బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథిగా దగ్గుబాటి.పురందేశ్వరి అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాలనిర్వహణ శాఖ మంత్రి రాజానగరం మాజీ శాసనసభ్యులు పెందుర్తి. వెంకటేష్ ముఖ్య అతిథులుగాపాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాట్లాడుతూ..మా నాన్న బొజ్జల గోపాల కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంబించబడ్డ ఎంజీఎం విద్యా సంస్థల సిల్వర్ జూబిలీ వేడుకలకు తాను తప్పక హాజరువుతానని ఎమ్మెల్యే తెలియజేశారు...

## రగులుతున్న రాపూరు

### -కనుకరించండి మహాప్రభో...!- రోడ్డెక్కిన ప్రజానీకం

### కొవ్వొత్తుల ర్యాలీకి భారీ మద్దత్తు




ప్రజాభూమి ప్రతినిధి – రాపూరు:

మండలంలో నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలనే ఉద్దేశంతో.తిరుపతి జిల్లా వద్దు నెల్లూరు జిల్లా ముద్దు.సేవ్ రాపూరు అనే నినాదంతో మండలంలో గత కొద్దిరోజులుగా నిరసనలు ర్యాలీలు వినతి పత్రాలతో రగిలిపోతుంది.ఇందుకు రోజు రోజుకి మద్దతు పెరుగుతుంది.ఈ క్రమంలోనే శుక్రవారం మండల కేంద్రంలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం ను కుల,మత,రాజకీయ లకు అతీతంగా నిర్వహించడం తో కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

## మధ్యాహ్న భోజన నిర్వహణ పరిశీలన



ప్రజాభూమిప్రతినిధి –నగరి

మున్సిపల్ పరిధి పుదుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణలో మౌళిక వసతులను, భోజన నాణ్యతను డీఎస్‌వోశరవణ శుక్రవారం పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించిన సరుకులు చిక్కి, కోడిగుడ్డు, బియ్యానికి సంబంధించిన అన్ని విషయాలను పరిశీలించి దానికి సంబంధించిన రిజిస్టర్‌లను తనిఖీ చేసి సక్రమంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. వందరోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పదవ తరగతి విద్యార్థుల వద్ద జరుగుతున్న పరీక్షల గురించి తెలుసుకొనిఅందరూ వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ తనిఖీలో మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేని వాహనదారుల పై ప్రత్యేక డ్రైవ్

### -20 వాహనాలు స్వాధీనం



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

డ్రంక్ హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారి పై ఆకస్మిక తనిఖీలు తొట్టంబేడు సిఐ తిమ్మయ్య ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించారు. నియమాలు ఉల్లంఘించిన 20 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ తిమ్మయ్య మాట్లాడుతూ..హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాలకు ముప్పు కలిగించే తీవ్రమైన తప్పిదాలు అని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఎస్.టి.ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## సత్ప్రవర్తనతో మెలిగి గౌరవప్రదమైన జీవితం గడపండి



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, నూజివీడు డీఎస్పీ ప్రసాద్ పర్యవేక్షణలో నూజివీడు గ్రామీణ సీఐ రామకృష్ణ మరియు ఆగిరిపల్లి ఎస్ ఐ శుభ శేఖర్ రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు . నేరాల నియంత్రణలో భాగంగా, నేరచరిత్ర కలిగిన వ్యక్తులను సమాజంలో సత్ప్రవర్తనతో ముందుకు తీసుకెళ్లడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు పేర్కొన్నారు. కౌన్సి లింగ్ సందర్భంగా పోలీసులు రౌడీషీటర్లకు చట్ట వ్యతిరేక చర్యల నుంచి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. నేర ప్రవృత్తిని విడిచిపెట్టి గౌరవప్రదమైన జీవితం గడపాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎవరైనా మళ్లీ నేరాలకు పాల్పడితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఇలాంటి కౌన్సిలింగ్ కార్యక్రమాలు కొనసాగుతాయని, రౌడీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచుతున్నామని రామకృష్ణ తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి
### –రామిశెట్టి సత్యనారాయణ



ప్రజా భూమి ప్రతినిధి–ముదినేపల్లి
ముదినేపల్లి మండలం సింగరాయపాలెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లోఇటీవల మొందా తుఫాన్ కారణంగా భవనం పైకప్పు నుండి నీరు కారి శ్లాబ్ పెచ్చులూడి పడుతున్నాయి. వెంటనే స్పందించిన ఎంపీపీ సత్యనారాయణ . పాఠశాలను సందర్శించారు.. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే మరమ్మతులు చేసుపట్టాలని గ్రామ సర్పంచ్ బోయిన విమల రామరాజు ఆదేశించారు. అనంతరం పాఠశాలను పరిశీలించారు అక్కడ పనిచేసే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను, విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ అమలవుతున్న వివిధ అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అమలు జరుపుతున్న భోజన సదుపాయాన్ని కూడా పరిశీలించారు.. మండలం లోని మండల పరిషత్ పాఠశాలలో ఏ పాఠశాలలో అయినా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో.. గ్రామ సర్పంచ్ బోయిన విమల రామరాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోట హైస్కూల్లో సీనియర్స్, జూనియర్స్ క్రాస్ కంట్రీ రన్నింగ్ పోటీలు

### 200 మంది బాల బాలికలు కోలాహలం



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట
ఏలూరు డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కామవరపుకోట ప్లస్ హై స్కూల్ నందు జూనియర్స్ మరియు సీనియర్స్ క్రాస్ కంట్రీ రన్నింగ్ పోటీలు నిర్వహించారు. బాల బాలికలు అండర్ 16, రెండు కిలోమీటర్లు, అండర్ 18 బాలురు ఆరు కిలోమీటర్లు బాలికలు నాలుగు కిలోమీటర్లు అండర్ 20 బాలికలు ఆరు కిలోమీటర్లు బాలురు ఎనిమిది కిలోమీటర్లు, పురుషులకు మరియు మహిళలకు 10 కిలోమీటర్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ గుళ్ల ప్రసాద్ రావు జనరల్ సెక్రెటరీ దేవరపల్లి ప్రసాద్ మాజీ సీనియర్ అథ్లెటిక్ సౌత్ ఇండియా మెడలిస్ట్ మళ్ళా రాజుకామవరపుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గవరరాజు, కార్యదర్శినల్లమోతుల సత్యనారాయణ, పిడి శ్యామల ఈ క్రాస్ కంట్రీ పోటీలు ప్రారంభ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గుళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ స్వీయ క్రమశిక్షణ గురించి క్రీడాకారిణి క్రీడాకారులకు గురించి వివరించారు . స్వీయ క్రమశిక్షణ ద్వారా సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని అన్నారు. ఈ అథ్లెటిక్స్ క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ కు ఏలూరు జిల్లా నలుమూలల నుండి బాలబాలికలు మరియు మహిళలు, పురుషులు 200 మంది పాల్గొన్నారు. ఈ క్రాస్ కంట్రీ రన్నింగ్ పోటీల లో ప్రతిభ చూపించినటువంటి క్రీడాకారిణి, క్రీడాకారులు ఈనెల డిసెంబర్ 24 వ తారీఖున ఎం,ఆర్, కాలేజి, పెద్దాపురం, కాకినాడ జిల్లాలో రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ అథ్లెటిక్ లో పాల్గొనటం జరుగుతుంది అని ఏలూరు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి దేవరపల్లి ప్రసాద్ చెప్పారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో 16 నెం.జాతీయ రహదారిపై స్పీడ్ లిమిట్ బోర్డు ఏర్పాటు

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా
ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల ప్రకారం 16 నెం" జాతీయ రహదారిపై, ప్రమాదాల నివారణకు సమస్యాత్మక ప్రాంతాలలో స్పీడ్ లిమిట్ బోర్డులను ఏర్పాటు చేశారు. ఇటీవల జిల్లా లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు అధిక వేగం ఒక ప్రధాన కారణంగా గుర్తించిన నేపథ్యంలో ఈ చర్యలు పోలీసు అధికారులు చేపట్టారు.
నేషనల్ హైవే పై తగినన్ని స్పీడ్ లిమిట్ బోర్డులు లేక పోవడంతో వాహనదారులు అధిక వేగంతో ప్రయాణించి ప్రమాదాలకు గురవుతున్నారని ఏలూరు జిల్లా ఎస్పీ గమనించి ప్రమాదాల నిరోధించడానికి ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. ఏలూరు జిల్లా




కలపర్రు, తాళ్లముడి, గుండుగొలను వరకు ఉన్న 22 ప్రమాదకరమైన ప్రదేశాలలో ఈ బోర్డులు ఏర్పాటు చేసినారు. అమ్మ పాలెం పెట్రోల్ బంక్, దుగ్గిరాల, చింతలపూడి బ్రిడ్జి, రత్నాస్ హోటల్, ఆశ్రమం సెంటర్, రామ చంద్ర ఇంజనీరింగ్ కాలేజ్, పున్నమి హోటల్ వంటి ప్రాంతాలలో స్పీడ్ నియంత్రణ బోర్డులు ఏర్పాటు చేశారు. ఏలూరు జిల్లా పోలీసులు సందేశాలతో కూడిన వినూత్న రోడ్డు భద్రతా ప్రచారాలను నిర్వహించారు.
వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని, వాహనదారులు మీ యొక్క కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సురక్షితంగా డ్రైవ్ చేయాలని, వేగం వద్ద ప్రాణం ముద్దు అని గ్రహించాలి ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ తెలియజేశారు తెలియజేశారు.

## సమస్యల పరిష్కార లక్ష్యమే.... ప్రజా దర్బార్

### ప్రతి అర్జీని స్వయంగా పరిశీలించిన మంత్రి పార్థసారధి

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరపల్లి
రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి శుక్రవారం ఆగిరపల్లి గ్రామంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహించగా, మొత్తం 180 అర్జీలు స్వీకరించబడ్డాయి. పింఛన్లు, భూమి వివాదాలు, ఇంటి స్థలాలు, సంక్షేమ పథకాల జాప్యం వంటి సమస్యలు అధికంగా రావడంతో, ప్రతి అర్జీని మంత్రి స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్నింటిని నిలలోనే పరిష్కరించగా, మిగతావాటిని త్వరిత గతిన పూర్తిచేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా విని



పరిష్కరించడమే ప్రజాదర్బార్ లక్ష్యమని మంత్రి పార్థసారధి తెలిపారు. ప్రతి శుక్రవారం మండలాల పర్యటనలో ప్రజాదర్బార్ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. నియోజకవర్గంలో పింఛన్లు, ల్యాండ్, ఇంటి స్థలాలు, అభివృద్ధి పనులు, క్రైమ్ ఫిర్యాదులు వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని మంత్రి పేర్కొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి ప్రజాదర్బార్‌కు తీసుకురావాలని సూచించారు. వచ్చిన అర్జీలన్నీ పారదర్శకంగా, బాధ్యతగా పరిష్కరిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆగిరపల్లి తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో భార్గవి, మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎరువుల బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు

- ఎంపీ పుట్టా మహేష్ కుమార్.
- ఎరువుల బ్లాక్ మార్కెటింగ్, అక్రమాల కేసుల్లో ఉత్తర ప్రదేశ్ మొదటిస్థానం.
- నిత్యవసర వస్తువుల చట్టం 1955 ప్రకారం చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రాలదే.
- (ఐఎఫ్ఎమ్మెస్), ద్వారా కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణ.
- ఏలూరు ఎంపీ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా
దేశవ్యాప్తంగా రసాయన ఎరువుల బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వ, దారి మళ్లించడం వంటి దుశ్చర్యలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని కేంద్ర రసాయనాలు ఎరువులు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు. రైతులకు ఎరువుల సరఫరాలో అక్రమాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ఎరువుల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ కు సంబంధించిన కేసులు అత్యధికంగా ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ లలో నమోదు అయినట్టు కేంద్ర మంత్రి తెలియజేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చెప్పిన మంత్రి, అన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్–నవంబర్ మధ్య దేశవ్యాప్తంగా 12,814 మంది ఎరువుల డీలర్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వటంతోపాటు 5,835 డీలర్ల లైసెన్సులు రద్దు చేసినట్లు, 649 కేసులలో ఎఫ్ఐఆర్



నమోదు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ లో అత్యధికంగా 3,018 ఎరువుల డీలర్ల లైసెన్సులు రద్దు చేయడం లేదా సస్పెండ్ చేయడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ లో ఈ ఏడాదిలో మొత్తంగా 105 ఎరువుల డీలర్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు, 15 మంది డీలర్లపై కేసులు (ఎఫ్ఐఆర్) నమోదు అయిందని, 11 మంది డీలర్ల లైసెన్సులు రద్దు చేసినట్లు తెలిపారు.
ప్రతి ఏడాది పంటకాలం ప్రారంభానికి ముందు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి రాష్ట్రాల వారీగా, నెలవారీగా ఎరువుల అవసరాన్ని అంచనా వేసి రాష్ట్రాలకు తగినంత పరిమాణంలో ఎరువులను కేటాయిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన సబ్సిడీ ఎరువుల సరఫరా వ్యవస్థను "ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం( ఐఎఫ్ఎమ్ఎస్)" ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.
నిత్యవసర వస్తువుల చట్టం 1955, ఎరువుల నియంత్రణ ఉత్తర్వు 1985 ప్రకారం అక్రమార్కులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ వెల్లడించారు.

## కోరుకొల్లు లో పాఠశాల నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడ సిసి రోడ్లు ప్రారంభోత్సవం లో కామినేని

ప్రజా భూమి ప్రతినిధి–కలిదిండి
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామములో ప్రభుత్వ పాఠశాలకు నూతనంగా నిర్మించిన ప్రహరి గోడ మరియు సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం గ్రామములో కొలువై ఉన్న శ్రీ



వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు ,నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల భద్రతే లక్ష్యం



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి
దేవాలయాల వద్ద భద్రతను బలోపేతం చేయడానికి సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. దొంగతనాలు, అసాంఘిక చర్యలు జరుగకుండా ఆలయ ప్రాంగణం, ప్రవేశ–నిష్క్రమణ మార్గాలు, హుండీ ప్రాంతాలు మరియు విలువైన వస్తువుల వద్ద కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆగిరిపల్లి ప్రాంతంలోని దేవాలయాల కమిటీలతో ఎస్ఐ శుభ శేఖర్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి–భద్రతల పరిరక్షణలో దేవాలయ కమిటీల పాత్ర అత్యంత ముఖ్యమని, అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. దేవాలయాల భద్రత కోసం కెమెరాల ఏర్పాటు చాలా అవసరమని ఎస్ఐ శుభశేఖర్ తెలిపారు.

## స్మశాన ఆక్రమణలను తొలగించండి.
### –వీరభద్రపురం దళితుల ఆవేదన.



ప్రజా భూమి ప్రతినిధి –బుట్టాయగూడెం
స్మశాన ఆక్రమణలను తొలగించి, తమకు న్యాయం చేయాలని వీరభద్రపురం దళితులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించి, డిప్యూటీ తహసిల్దార్ పాయం రమేష్ కు వినతి పత్రం అందించారు. ఈ ధర్నాని ఉద్దేశించి కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ. ఫ్రాన్సిస్ మాట్లాడుతూ సుమారు 15 సంవత్సరాల క్రితం కొందరు అక్రమంగా దళితుల స్మశానం దారిని మూసి వేసినప్పుడు, దళితుల అభ్యర్థన మేరకు అధికారులు సమస్యను పరిష్కరించి, స్మశానానికి రహదారి ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఎలాంటి వివాదాలు లేకుండా దళితులు ఆ స్మశానాన్ని వాడుకుంటున్నారని, మళ్ళీ ప్రస్తుతం సమస్యను మొదలు తీసుకొచ్చి స్మశానం ఆక్రమణ గురి చేస్తున్నారని ఆరోపించారు. స్మశాన స్థలాన్ని, దారిని సమగ్రమైన దర్యాప్తు జరిపించి, సర్వే చేసి దళితులకు న్యాయం చేయాలని ఫ్రాన్సిస్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజరుపు రాంబాబు, ఏ రాజశేఖర్, వి రవి, లింగాల వెంకటేశ్వరరావు , టి.పూర్ణచంద్రరావు, వి.బాబురావు, కొల్లి రామచంద్రం, బట్టు మరియన్న, కొత్తపల్లి రవి రాజు, కొత్తూరి బాబురావు, యడ్లపల్లి దానియేలు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం బస్తాలు మోసిన ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్

ప్రజాభూమి ప్రతి నిధి–పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడి విజయభాస్కర్ ధాన్యం బస్తాలు మోసుకుని ట్రాక్టర్ పైకి ఎగుమతి చేశారు. పాలకొల్లు మండలం వెలివెల గ్రామంలో కి వెళ్తూ అక్కడ వ్యవసాయ కార్మికులతో కలిసి ఏ ఏం సి చైర్మన్ కోడి విజయ భాస్కర్ కూడా ధాన్యం బస్తాలు మోసారు. ఈయనకు తోడు గోరింటాడ వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు బోడపాటి వెంకటనారాయణ కూడా పాల్గొని బస్తాలను ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్ భుజం పైకి ఎత్తారు. ఇలా రైతులతో కలసి మెలసి పనిచేయడం ద్వారా వారిలో వ్యవసాయ పనుల్లో మరింత ఉత్సాహం నింపినట్లు అవుతుందని ఎఏం సి చైర్మన్ విజయభాస్కర్, సొసైటీ చైర్మన్ వెంకట్ నారాయణ ఈ సందర్భంగా తెలిపారు.

## బాల సభలో ఉన్న బాలికను దత్తత తీసుకున్న తమిళనాడు వాసులు



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా
మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో నిర్వహిస్తున్న బాలసదనం, శిశు గృహాల ద్వారా ఆశ్రయం పొందుతున్న బాలలను చట్టపరంగా దత్తత ఇవ్వటం జరుగుతుంది. అందులో భాగంగా శుక్రవారం బాలసదనం నందు ఆశ్రయం పొందుతున్న బేబీ భవాని అను ఏడు సంవత్సరాలు బాలికను తమిళనాడు రాష్ట్రానికి చెందిన దివ్యానంగం, పద్మావతి దంపతులకు చట్టబద్ధమైన కేరింగ్స్ పోర్టల్ ద్వారా రిజర్వ్ చేసుకున్న దంపతులకు వారి దరఖాస్తు డాక్యుమెంట్స్ ను హోం స్టడీ రిపోర్టును ఇతర సంబంధిత డాక్యుమెంట్స్ అన్నింటిని వెరిఫై చేసిన తరువాత వారికి ప్రి అడాప్షన్ ఫోస్టర్ కేర్ ఇవ్వటం జరిగింది. అదేవిధంగా శిశు గృహ నందు ఆశ్రయం పొందుతున్న బేబీ మోక్షజ్ఞ అను ఎనిమిది నెలల పాపను చెన్నై తమిళనాడుకు చెందిన సెందిల్ బిఆర్ మరియు భానుప్రియ ఎస్ అను దంపతులు చట్టబద్ధమైన దత్తత కొరకు కేరింగ్స్ పోర్టల్ నందు 2022 సం.లో అప్లై చేసుకోగా వారికి ఈ బేబీ 2025 నవంబర్ నెలలో రిఫరల్ వెళ్లగా వారు ఆన్లైన్ లో రిజర్వ్ చేసుకుని సంబంధిత డాక్యుమెంట్స్ తో జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రీ సెల్వీ ముందు హాజరయ్యి వారి డాక్యుమెంట్స్ అన్ని వెరిఫై చేయించుకున్న తరువాత కలెక్టర్ చేతుల మీదుగా బేబీని దత్తత తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి మరియు సస్ సంక్షేమ శాఖ సాధికారత అధికారి శారద జిల్లా బాలల సంరక్షణ అధికారి సిహెచ్ సూర్యచక్ర వేణి, శిశు గృహ మేనేజర్ భార్గవి పాల్గొన్నారు.

Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .
RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

# 2026కు వెలుగొండ ప్రాజెక్ట్ ను ప్రారంభిస్తాం








## - మంత్రి నిమ్మల రామానాయుడు

పెద్ద దోర్నాల,ప్రజాభూమి

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం,కొత్తూరు గ్రామం వద్ద జరుగుతున్న పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రెండవ సోరంగం18 కిలోమీటర్ల లోపలికి ప్రయాణించి.లైనింగ్ పనులను రాష్ట్ర జలవరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం పరిశీలించారు.స్దానిక రైతులతో కలసి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులు,ఏజెన్సీలతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. వెలిగొండ ప్రాజెక్టు లోజగన్ చేసిన తప్పిదాలు, దగా, మోసం,జిల్లా రైతులకు తెలియాలనే ఉద్దేశంతోరైతులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించామన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకివచ్చాక హెడ్ రెగ్యులేటర్ నందు 2200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తి చేశాం అన్నారు.18నెలల కాలంలోనే టన్నెల్స్ లో క్లిష్టమైన 3 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేశాం అన్నారు.

ప్రస్తుతం 4 గ్యాంట్రీలతో రోజుకు12 మీటర్ల లైనింగ్ పనులు చేస్తుండగా,గ్యాంట్రీల సంఖ్యను పెంచి లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించాం అన్నారు.ఫీడర్ కెనాల్ లో45వేల క్యూబిక్ మీటర్ల హార్డ్ రాక్ పనులు చేయాల్సి ఉండగా ఇప్పటికే 28వేల క్యూబిక్ మీటర్లు పనులు పూర్తి చేశాం అని వివరించారు. ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం 456 కోట్లతో టెండర్లు పూర్తి చేశాం అన్నారు.డిసెంబర్ లోనే పనులు మొదలుపెట్టి,సీజన్ వచ్చేలోపు పూర్తి చేయాలని ఏజెన్సీలను ఆదేశించారు.తీగలేరు కెనాల్ కు సంబందించి 600మీటర్ల టన్నెల్ లైనింగ్ చేసి,గేట్లు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.నల్లమల సాగర్ ముంపుతో9.6 కి.మీ పర్మినెంట్ డైవర్షన్ రోడ్డు నిర్మాణ పనులు మొదలుపెట్టాం అన్నారు.మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు పూడ్చి,జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను పూర్తి చేసి,లైనింగ్ పనులు చేస్తున్నాం అని తెలిపారు.జగన్ వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసేనాటికి ఇంకా4వేల కోట్ల విలువైన పనులు పెండింగ్ లోఉన్నాయి తెలిపారు.

వెలుగొండ ప్రాజెక్టు పూర్తికాకుండానే,పూర్తి చేసినట్టు జాతికి అంకితం చేసి దగా,మోసంకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అయ్యాడు అని విమర్శించారు.వెలిగొండ ప్రాజెక్టుకు ఉత్తుత్తి ప్రారంభం చేసి,జాతికి అంకితం చేసిన జగన్ చరిత్రహీనుడుగా మిగిలి పోయాడు వివరించారు.

ఆర్థిక పరిస్దితి సహకరించకపోయినా,జగన్ విధ్వంశం చేసిన ఇరిగేషన్ రంగాన్ని చంద్రబాబు గాడిలో పెట్టారు అన్నారు.

వెలిగొండ ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టుగా గుర్తించి,పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు అన్నారు.లక్ష్యం మేరకు వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాము అన్నారు.2026 నాటికి వెలిగొండ పూర్తి చేసి నల్లమలసాగర్ ను కృష్ణాజలాలతో నింపుతాం అని వివరించారు.మంత్రితో పాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు వెలుగొండ ప్రాజెక్ట్ ఈ ఈ, డి ఇ తాసిల్దార్ అశోక్ కుమార్ రెడ్డి.దోర్నాల మండలం కన్వీనర్ షేక్ మాబు, పెద్దారవీడు మండల బిజెపి మాజీ అధ్యక్షుడు బొచ్చు కోటిరెడ్డి. దోర్నాల మండల మాజీ అధ్యక్షుడు సురవరం వీరారెడ్డి దోర్నాల మండలంటిడిపి కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి,బట్టు సుధాకర్ రెడ్డి దొడ్డ శేషాద్రి చంటి ఈదర మల్లయ్య జనసేన పార్టీమండల అధ్యక్షుడు కేతి వెంకట మురళి అధికారులుటిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

# సాఫ్ట్ వేర్ ఇంజినీర్ శంకరరావును అభినందించిన మంత్రి నాదెండ్ల మనోహర్




**శంకరరావుకు ఫోన్ చేసి మాట్లాడిన మంత్రి**

**రైతులకు అండగా నిలబడు తున్న తీరుపై మంత్రి ప్రశంసలు**

**మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ శంకరరావు**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

పార్వతీపురం మన్యం జిల్లా, వీరఘ ట్టం మండ లం, కడకెల్ల గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ వేర్ ఇంజనీర్ మరడాన శంకరరావును రాష్ట్ర పౌర సరఫ రాలు, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేకంగా అభినందించారు.శంకరరావుకు ఫోన్ చేసిన మంత్రి రైతులకు శంకర రావు ఉపయోగపడుతున్న తీరుపై ప్రశంసల వర్షం కురిపించారు. కష్టాల్లో ఉన్న రైతులకు శంకరరావు అందించే సేవలు కొనియాడదగినవి అని పేర్కొన్నారు. శంకరరావుకు మంత్రి స్వయంగా ఫోన్ చేయడానికి గల కారణాలను పరిశీలిస్తే ..మరడాన శంకరరావు హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పనిచేస్తున్నాడు. 2019లో తమ స్వగ్రామం పార్వతీపురం మన్యం జిల్లా, వీరఘట్టం మండలం,కడకెల్లలో రైతులు ధాన్యం అమ్ముకునేందుకు ఎదుర్కొంటున్న సమ స్యలను నేరుగా పరిశీలించాడు. అప్పటి రైతు భరోసా కేంద్రాల్లో సంచులు దొరక్కపోవడం, సమయానికి వాహనాలు రాకపోవడం, ధా న్యం కొనుగోలులో జాప్యం వల్ల దళారీలకు రైతులు ధాన్యం అమ్ముకోవడం వంటి సమ స్యల్ని అధ్యయనం చేశాడు. ఆ సమయంలో రైతులు ప్రభుత్వానికే ధాన్యం అమ్ముకోవాలి, అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుంది, పంటలకు గిట్టుబాటు ధర లభిస్తుందని శంకర రావు భావించాడు. తన సొంత డబ్బులతో రైతులకు సంచులు ఇప్పించడం, వాహ నాలు పెట్టి ధాన్యాన్ని మిల్లులకు తరలించడం వంటి పనులు చేస్తూ రైతులకు సహాయసహకారాలు అందించాడు. రైతులకు ధాన్యం డబ్బులు వచ్చిన తర్వాత శంకరరావుకు తిరిగి ఇచ్చే యడం వంటివి చేస్తున్నారు. రైతులకు అవసరమైన సమయంలో శంకర



రావు సగటున రూ.1 లక్ష వరకు వడ్డీలేని పెట్టుబడులు పెట్టడంతో రైతులకు శంకరరావు కొండంత ధైర్యంగా మారారు. ఈ విషయం తెలుసు కున్న మంత్రి నాదెండ్ల మనోహర్ శంకరరావు రైతులకు అందించే సేవల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈరోజు శంకరరావుకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. మంత్రిగారే స్వ యంగా ఫోన్ చేసి మాట్లాడడంతో శంకర రావు, తన కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.



# పేదలకు అన్నదానం చేస్తున్న అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు

## కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు విస్తృతం చేస్తాం

## కళ్ళే లలిత వీధిలో 49నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం..

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

పాయకాపురంపేదలకు మరింత సహాయం చేయడానికికళ్ళే లలిత ట్రస్ట్ సేవలు విస్తృతం చేస్తామని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు .అజిత్ సింగ్ నగర్కళ్ళే లలిత వీధిలో గత 49నెలలు నుండి ప్రతి నెల పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు.సింగ్ నగర్ ప్రాంతంలో స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్ధం, కళ్ళే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ట్రస్ట్ డైరెక్టర్లు ప్రతి నెల క్రమం తప్పకుండా పేదలకు అన్నదానం నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి ,జయదుర్గ,మేఘవాణిలను అభినందించారు. స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 49నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు ఆహారాన్ని



అందజేయడం జరుగుతుందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదల ఆకలి తీర్చాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల పేదలకు బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.ట్రస్ట్ డైరెక్టర్ ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


# నెల్లూరు 'లేడీ డాన్' అరుణపై పీడీ యాక్ట్..

**కడప జైలుకు తరలింపుగత ప్రభుత్వంలో పలు నేరాలకు పాల్పడినట్లు ఆరోపణలు**

**ఎస్పీ ప్రతిపాదనలకు జిల్లా కలెక్టర్ ఆమోదం**

**అరుణతో పాటు మరో ఇద్దరు రౌడీషీటర్లపైనా చర్యలు**

**నెల్లూరు నుంచి కడప జైలుకు ముగ్గురి తరలింపు**



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

నెల్లూరు జిల్లాలో సంచలనం సృష్టించిన 'లేడీ డాన్' అరుణపై పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఆమె నేర చరిత్ర దృష్ట్యా ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ను ప్రయోగించారు. అరుణతో పాటు మరో ఇద్దరు రౌడీషీటర్లపై కూడా ఇదే చట్టం కింద కేసులు నమోదు చేసి, ముగ్గురినీ నెల్లూరు నుంచి కడప కేంద్ర కారాగారానికి తరలించారు.కోవూరు మండలం పెద్ద పడుగుపాడు గ్రామానికి చెందిన అరుణ గత ప్రభుత్వ హయాంలో అనేక నేరాలకు పాల్పడినట్లు పోలీసు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఆమెపై కోవూరు, నవాబుపేట, వేదాయపాలెం పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదై ఉన్నాయి. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ విజయవాడలో మోసాలకు పాల్పడిన కేసు కూడా ఆమెపై ఉంది. రౌడీషీటర్ శ్రీకాంత్ పెరోల్ వ్యవహారంలో పలు కథనాలు ప్రచురితం కావడంతో అరుణ నేర సామ్రాజ్యం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. దీంతో కోవూరు పోలీసులు ఆమెపై రౌడీషీట్ కూడా తెరిచారు.అరుణ నేర కార్యకలాపాలను అరికట్టేందుకు, ఆమెపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల.. కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ప్రతిపాదనలు పంపారు. కలెక్టర్ నుంచి ఆమోదం లభించడంతో కోవూరు పోలీసులు అరుణపై పీడీ యాక్ట్ నమోదు చేశారు. ప్రస్తుతం నెల్లూరు జైలులో ఉన్న ఆమెను కడప సెంట్రల్ జైలుకు తరలించారు.అరుణతో పాటు నెల్లూరు నగరానికి చెందిన మరో ఇద్దరు రౌడీషీటర్లు ఎస్. జయప్రకాశ్, షేక్ షాహుల్ హమీద్లపైనా పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగించారు. వారిని కూడా నెల్లూరు నుంచి కడప కేంద్ర కారాగారానికి తరలించారు.



# " వైబ్రన్స్ 2K26" పోస్టర్ను ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని సెక్రటేరియట్ లో కలిసి రాష్ట్రవ్యాప్త ఇంటర్-కాలేజియేట్ కల్చరల్ & టెక్నికల్ మహోత్సవం "వైబ్రన్స్ 2K26" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయమని విజయవాడ లో ని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సిబ్బంది ఆహ్వానించినట్లు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా "వైబ్రన్స్ 2K26" అధికారిక పోస్టర్ను మంత్రి నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ చలవాది మల్లికార్జున రావు, వైస్ ప్రెసిడెంట్ పొట్టి సురేంద్ర కుమార్, సెక్రటరీ & కర స్పాండెంట్ సి.ఎ డా. చిట్టా అమర్ సుదీర్, జాయింట్ సెక్రటరీ గ్రంధి పవన్ కుమార్, కళాశాల ట్రెజరర్ కాజా రాఘవయ్య, ప్రిన్సిపాల్ డా. యస్. శరవణ కుమార్, ఫెస్ట్ కో-ఆర్డినేటర్లు డా. అక్బర్, నవ్యశ్రీ, మరియు యం. విక్టర్ జాన్సన్ తదితరులు మంత్రిని ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

# మంత్రి నిమ్మలకి ఘన సన్మానం



**మంత్రి నిమ్మలను మర్యాదపూర్వకంగా కలసిన బిజెపి మాజీ అధ్యక్షుడు కోటిరెడ్డి**

పెద్ద దోర్నాల, ప్రజాభూమి

ఎర్రగొండపాలెం నియోజకవర్గం పెద్ద దోర్నాల మండలం కొత్తూరు వద్ద జరుగుతున్న పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పనులను సందర్శించడానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును మర్యాదపూర్వకంగా కలసిన పెద్దారవీడు మండల బిజెపి మాజీ అధ్యక్షుడు బొచ్చు.కోటిరెడ్డి మండల నాయకులు కార్యకర్తలు శాలువలతో ఘనంగా శుక్రవారం సత్కరించారు.ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుంట్ల గ్రామములోఉచిత వైద్య శిబిరం



పెద్ద దోర్నాల ప్రజాభూమి

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం,కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి విజయకుమార్ఆధ్వర్యంలోనల్లగుంట్ల గ్రామం లోఉచిత వైద్య శిబిరం శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని,దోమలు పుట్టకుండ, కుట్టకుండా చూడాలని, ప్రతి ఒక్కరు ఫ్రైడే డ్రై డే పాటించాలని అన్నారు. జ్వరం వస్తే ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. జ్వరము వచ్చిన వెంటనేకొర్రప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యాధికారి ఇచ్చిన మందులనే వాడా లన్నారు.దోర్నాల మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కందుల ఇజ్రాయేల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాల న్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భోజనానికి ముందు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు.వారానికి ఒకసారి నీళ్ల తొట్లు, డ్రమ్ములను శుభ్రం చేసుకోవాలని చెంచు గిరిజనులకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో ఎం,పీ. హెచ్.ఏ(ఎం) బి.విల్సన్,ఏ ఎన్ ఎం.మూగమ్మ,ఆశలు వైద్య సిబ్బంది చెంచు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం నాయకులు పిళ్ళా శ్రీనివాస్ మాతృమూర్తి నూకమ్మ కన్నుమూత



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ, తెలుగు దేశం నాయకులు, ప్రముఖ న్యాయవాది పిళ్ళా శ్రీనివాసరావు (పిసి) మాతృమూర్తి పిళ్ళా నూకమ్మ కన్నుమూశారు. ఆమె వయస్సు 78 సంవత్సరాలు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె గురువారం రాత్రి తన స్వగృహంలో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, పలువురు న్యాయవాదులు, వివిధ సంఘాల ప్రతినిధులు, బంధుమిత్రులు తరలివచ్చి నూకమ్మకు నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. మంచితనం మూర్తిభవించిన నూకమ్మ మృతి తీరని లోటని, ఈ ప్రాంత వాసులందరికీ ఆమె ఎంతో సుపరిచితురాలని వారు నివాళులర్పించారు. తెలుగుదేశం నాయకులు పిళ్ళా శ్రీనివాసరావు, తదితర కుటుంబ సభ్యులకు వారు తమ సానుభూతిని తెలియజేశారు. కాగా నూకమ్మ అంతిమయాత్ర శనివారం ఉదయం తొమ్మిది గంటలకు విజయవాడ వన్ టౌన్ గొల్లపాలెం గట్టు ఆర్సియం చర్చ్ వద్ద ఉన్న ఆమె స్వగృహం నుంచి బయలుదేరుతుందని ఆమె కుమారుడు పిళ్ళా శ్రీనివాసరావు తెలియజేశారు.

ప్రజాభూమి

జనరల్ 14

శనివారం 13, డిసెంబర్ 2025

# అన్నవరంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శ్రీకారం



**ప్రజా భూమి ప్రతినిధి - అన్నవరం**

శంఖవరం మండలం అన్నవరంలో అభివృద్ధి పనులలో భాగంగా, పెంద్యాల సతీష్ కుమార్ ఇంటి దగ్గర నుండి ములగపల్లి వీరబాబు ఇంటివరకు నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా శుక్రవారం శంకుస్థాపన చేశారు. సుమారు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఈ రహదారి పనులను ఎమ్మెల్యే సత్య ప్రభ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన రహదారులు ,డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు,ఇతర మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం అన్నారు.సీసీ రోడ్ ఏర్పాటుతో మురుగు సమస్యలు తొలగుతాయని స్థానికులు ఎమ్మెల్యే కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతూరు మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో ఘోర ప్రమాదం



**ప్రజా భూమి ప్రతినిధి - మారేడుమిల్లి**

**బోల్తాకొట్టిన ప్రైవేటు బస్సు.. 9 మంది మృతి**

**20 మందికి తీవ్ర గాయాలు**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం ఇలా ఉంది. కొన్ని పుణ్యక్షేత్రాలు చూసేందుకు చిత్తూరు నుండి బయల్దేరిన 37 మంది యాత్రికులతో వెళుతున్న ప్రైవేటు బస్సు శుక్రవారం తెల్లవారుజామున టైగర్ క్యాంప్ ఘాట్ రోడ్డులో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో 9 మంది అక్కడికక్కడే మృతిచెందగా, 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు వివరాలు ఇలా ఉన్నాయి శైలా రాణి, (తెనాలి )దొరబాబు, ఎస్ .వి నాగేశ్వర రావు, చిత్తూరు ,శ్రీ కళా, గిరింపేట (చిత్తూరు), పి. సునంద , పలమనేరు ( చిత్తూరు),శివశంకర్ రెడ్డి పలమనేరు ( చిత్తూరు),శ్యామల, (తిరుపతి), కృష్ణ కుమారి, (కె.ఆర్.పురం) (బెంగళూరు),కావేరీ కృష్ణ, (బెంగుళూరు( కు చెందినవారు. ఈ ప్రమాద



విషయం తెలుసుకున్న అధికారులు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి బస్సు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చింతూరు ఏరియా ఆసుపత్రికి అంబులెన్సుల ద్వారా తరలించి వైద్యం అందించారు. ప్రమాదంలో మృతి చెందిన మృత దేహాలను చింతూరు ఏరియా ఆసుపత్రిలో ఉంచారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో చింతూరు ఏజెన్సీకి రాష్ట్ర హెూం శాఖ మంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ట్రైబల్ వెల్ఫర్ మంత్రి స్థానిక ఎమ్మెల్యే అల్లూరి జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ పర్యటించి మృతుల కుటుంబాలకు క్షతగాత్రుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.మెరుగైన వైద్యం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## రేచర్ల గ్రామంలో నాటు సారా కలిగి ఉన్న మహిళ అరెస్ట్



**ప్రజాభూమి ప్రతినిధి - చింతలపూడి**

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ,ఏలూరు బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్,ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి. ఎన్.ప్రభు కుమార్, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు ఏ.ఆవులయ్య ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చింతలపూడి మండలం రేచర్ల గ్రామంలో దాడులు నిర్వహించగా ఇస్లావతు దివ్య అను మహిళ వద్ద నుండి (06) లీటర్ల నాటు సారాయిని స్వాధీనపరచుకుని ఆ మహిళపై కేసు నమోదు చేయడమైనదని ఎక్సైజ్ సి ఐ పి.అశోక్ తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ ఐ అబ్దుల్ ఖలీల్, ఎస్ ఐ జె. జగ్గారావు, సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ. పి. అశోక్ తెలిపినారు. అలాగే చింతలపూడి మండలం పరిధిలోని చింతలపూడి మరియు ప్రగడవరం గ్రామాలలోని లైసెన్స్ కలిగిన మద్యం దుకాణాలను పరిశీలించి సంబంధిత షాపు యజమాను లకు ఎక్సైజ్ శాఖ నియమావళి ప్రకారం వ్యాపారం నిర్వహించాలని, అన్ని మద్యం సీసాలను " ఏ. పి. ఎక్సైజ్ సురక్షా " యాప్ ద్వారా స్కాన్ చేయాలని సూచనలు ఇచ్చినట్లుగా చింతలపూడి ఎక్సైజ్ సి. ఐ. పి. అశోక్ తెలిపారు.

## చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుంది : ఎస్ ఐ



**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

రహదారిపై జరిగే ప్రమాదాలు తగ్గించాలన్న లక్ష్యంతో ఆగిరిపల్లి ఎస్సై శుభశేఖర్ ఆగిరిపల్లి గ్రామ ప్రజలకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రాణ రక్షణలో అది ఎంతో కీలకమని వివరించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని స్పష్టం చేశారు. యువతలో రోడ్డు భద్రతపై మరింత జాగ్రత్త పెంపొందించేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు మరియు గ్రామ ప్రజలు ఎస్సై శుభశేఖర్ సేవలను అభినందించారు.

## వాటర్ లిటరసీ సెంటర్ వెబ్ సైట్ ప్రారంభం : మురాలశెట్టి సునీల్ కుమార్

**ప్రజా భూమి - యు. కొత్తపల్లి**

వాటర్ లిటరసి సెంటర్ వెబ్‌సైట్‌ను గోదావరి ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్ట్‌చైర్మన్ మురలశెట్టి సునీల్‌కుమార్ శుక్రవారం పిఠాపురం కార్యాలయంలో ప్రారంభించారు. ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా సేవ్ గోదావరి పేరుతో వాటర్ లిటరసి పిఠాపురం నియోజక వర్గంలో ప్రారంభించాం అని, భవిష్యత్ తరాలకు సాగునీరు, సురక్షితమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూసుకోవడానికి నీటి అక్షరాస్యత ఒక శక్తివంతమైన సాధనం అని తెలియజేసారు. నీటి సంరక్షణ, స్థిరమైన పద్ధతులు, నీటి నిర్వహణ పై అవగాహన కల్పించడం, నీటికొరత, కాలుష్యం, నదులు, భూగర్భ జలాలను రక్షించడం యొక్క ప్రాముఖ్యత వంటి విషయాలపై అవగాహన పెంచడం ఈ సెంటర్ ఒక్కలక్ష్యం.వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాలు, వర్షపు నీటి సేకరణ, క్లీన్ అప్ డ్రైవ్స్, సాంకేతిక



పురోగతులు, కాలేజ్, స్కూల్ విద్యార్థులకు అవగాహన పెంచే ఫీల్డ్ ట్రిప్‌లు, సర్టిఫికేషన్ కోర్సులు మొదలగు కార్యక్రమాలు వాటర్ లిటరసీ సెంటర్ చేపడుతుంది.ట్రైనింగ్స్ వివరాలు ,రిజిస్ట్రేషన్, అవగా హనా కార్యక్రమాల్లో పాల్గునేందుకు వాలంటీర్స్ రిజిస్ట్రేషన్ , నీటి కాలుష్యం అక్రమడంపింగ్, ఆక్రమణలు వంటిసమస్యలు https://www.savego-davari.com వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునే విధంగా రూపొందించాం అని చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ తెలిపారు.

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సుడిగాలి పర్యటన

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు**




**ప్రజాభూమిప్రతినిధి - అన్నవరం**

శంఖవరం మండలం అన్నవరంలో ఎమ్మెల్యే సత్యప్రభ శుక్రవారం సుడి గాలి పర్యటన నిర్వహించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేసి, ప్రారంభోత్సవాలు చేశారు.ముందుగా గ్రామపంచాయతీ సచివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బీసీ కాలనీ, వెలంపేట, కైలాస భూమి ప్రాంతాల్లో సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. కొత్తపేటలో బోర్వెల్ పనులకు శంకుస్థాపన చేసిన ఆమె, ఎన్టీఆర్ విగ్రహం వెనుక ఉన్న గ్రంథాలయ భవనాన్ని పునఃప్రారంభించారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతిని ధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద ప్రజల విద్య,వైద్యం వంటి సమస్యలను

# గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం



**ప్రజాభూమి - పులివెందుల**

- 18 నెలల్లో రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ
- ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం
- ప్రజాదర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

పేద ప్రజల విద్య వైద్యం వంటి సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, 18 నెలల్లో రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని, కమిటీలతోనే పార్టీ బలోపేతం అవుతుందని, జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక కార్యకర్త సైనికుడి లా పనిచేసే కూటమి కుట్రలను తిప్పి కొట్టాలని, రైతులను దగా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వ మని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే అని చేతల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు . రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు.ఎన్నికలకు ముందు నిరుద్యో గులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంత వరకు ఇవ్వకపోవడం ఏమిటి అన్నారు. నిరుద్యోగు లు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నార న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పెండింగ్లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడం లో విఫలమైందన్నారు. జగనన్న రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తే వాటిని కూడా ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం చూడడం దారుణమన్నారు. గత ప్రభుత్వంలోనే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి కావడం జరిగింద న్నారు.వచ్చిన మెడికల్ సీట్లను వెనక్కి పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. పేద ప్రజల ఉసురు చంద్రబాబు నాయుడుకు కూటమి నాయకులకు తగులుతుందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే వైకాపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయన్నారు. జరగబోయే ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సంసిద్ధమై ఉండాలన్నారు. కూటమి కుట్రలను తెప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## ఘనంగా దుష్యంత్ రెడ్డి 47వ జన్మదిన వేడుకలు



**ప్రజాభూమి - పులివెందుల**

మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ దుష్యంత్ రెడ్డి 47వ జన్మదిన వేడుకలను రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్ ఆధ్వర్యం లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షు డు కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ లు హాజరై ఏర్పాటు చేసిన కేకను కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుష్యంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఇంకా మరెన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, శీను, రవి కుమార్, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి మోటార్ సైకిల్ చెత్త రిక్షా బండి బహుకరణ



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం అడవి పాలెం గ్రామపంచాయతీకి ఎలమంచిలి మండలం తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రామాంజనేయులు( అంజిబాబు )మోటార్ సైకిల్ తో కూడిన చెత్త రిక్షా బండిని బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా పంచాయతీకి చెత్త రవాణా చేసుకునేందుకు కార్మికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తన పుట్టినరోజు,తన కుమార్తె దీక్షిత పుట్టినరోజు సందర్భంగా ఈ మోటార్ సైకిల్ తో కూడిన చెత్త రవాణా రిక్షా బండిని పంచాయతీకి బహుకరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బోనం నాని, సొసైటీ అధ్యక్షులు బొప్పన హరి కిషోర్, చిలుకూరి బాలాజీ, మండల టిడిపి అధ్యక్షులు మామిడి చెట్టి పెద్దిరాజు, ఆరిమిల్లి రామశ్రీనివాస్, పీతల శ్రీనివాస్, రావురి అప్పారావు, కాపిశెట్టి సోమేశ్వరరావు తదితరులు పాల్గొని అంజి అంజి బాబును అభినందించి, అంజి బాబుకు, దీక్షితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్ సి ఎస్ టి గ్రామాల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించండి

**జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు వెంట్రు సుధీర్**



**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**

డాక్టర్ బి. ఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ లో శుక్రవారం జరిగిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ డి వి ఎం సి సమావేశంలో పాల్గొని వివిధ శాఖలులో నెలకొన్న సమస్యలు, ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలులో జరుగుతున్న జాప్యం, ప్రభుత్వ అధికారుల పనితీరు, సాంఘికశాఖ గురుకుల పాఠశాలలులో జరుగుతున్న సంఘట నలు,విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలు,ఎస్సీ ఎస్టీ గ్రామాల్లో ఆర్డబ్ల్యూఎస్ మంచి నీటి సమస్యలు అనేక ఇతర సమస్యలు పై తదితర సమస్యలును జిల్లా ప్రభుత్వ ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకువెళ్లి పరిస్కరించమని కోరిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంట్రు సుధీర్.

# ఎన్ఆర్ఐ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలి : ఐక్య విద్యార్థి సంఘం డిమాండ్

**ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి**

చదువుల ఒత్తిడి భరించలేకనే మొదటి సంవత్సరం చదువుతున్న కుప్పం ప్రాంతానికి చెందిన జశ్విన్ అనే విద్యార్థి ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డాడు. పదో తారీఖున ఉదయం 8 గంటల ప్రాంతంలో తిరుపతి నగరం నడిబొడ్డున ఉన్నటువంటి ఎన్నారై కళాశాల యందు విద్యార్థి మొదటి సంవత్సరం బైపిసి చదువుతున్నాడు. ఈ విద్యార్థి పై అక్కడున్నటువంటి కళాశాల అధ్యాపక బృందంలో ఒక వ్యక్తి కులం పేరుతో దూషించడం నువ్వు చనిపోతే ఎవరికి నష్టం లేదనడం నువ్వు చనిపోతే ఒక రోజు కళాశాలకు సెలవు వస్తుందని చెప్పడం ఆ విధంగా మాన సికంగా వేధించడం, చదువుల ఒత్తిడి తీసుకొని రావడం, ఈ ప్రయత్నంలో భాగంగా ఆ విద్యార్థి ఆత్మహత్య ప్రయ త్నం చేశాడు. కళాశాల యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి డబ్బులు పంపమని ఫోన్ ద్వారా చెప్పడం జరిగింది, తల్లి దండ్రులు అక్కడి నుంచి వెంటనే తిరుపతికి చేరుకొని ఆసుపత్రికి వెళ్లడం జరిగింది, అక్కడికి పోయేంత వరకు తల్లిదండ్రులకు తమ కుమారుడు ఆత్మహత్యాయత్నం చేశాడని విషయం కూడా తెలియదు .ఇప్పటికైనా కళాశాలలు విద్యార్థుల పై ఒత్తిడి తీసుకొని రావడం తగ్గించాలని విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యార్థికి న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తామని ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకూడదని విద్యార్థి సంఘ నేతలు కళాశాల



ఎదుటనే బయటయించారు. విద్యార్థి సంఘాలు కళాశాల ముందు రెండు గంటలు ధర్నా నిర్వహించిన కళాశాల యజమాన్యం నుంచి స్పందన కరువైంది, అకాడమిక్ సీఈవో అక్కడికి చేరుకొని విద్యార్థికి మెరుగైనటువంటి వైద్యం అందిస్తామని ఇలాంటివి మళ్లీ జరగకుండా జాగ్రత్త పడతామని విద్యార్థికి రెండు సంవత్సరాల ఫీజు కూడా భరిస్తామని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేంత వరకు అక్కడే విద్యార్థి సంఘం నేతలు అక్కడే ఉన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ పెద్దలు కార్పొరేట్ కళాశాలల పై దృష్టి సాధించాలని ఇలాంటి సంఘటనకు సంబంధించినటువంటి కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘ నేతలు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్చేటువంటి కళాశాలలు సందర్శించి అక్కడున్నటువంటి వసతులను పరిశీలించి తమ బిడ్డల భవిష్యత్తును కాపాడుకోవాలని విద్యార్థి సంఘం నేతలు తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘం నేతలు డాక్టర్ బి.ఓబుల్ రెడ్డి, స్వరూప్ కుమార్, శివ బాలాజీ, ప్రవీణ్, చెంగల్ రెడ్డి, ప్రేమ్ కుమార్, సుందర రాజు, తేజ, యుగంధర్, సుధాకర్, యశ్వంత్ రెడ్డి, గూడూరు.రఫీ, ప్రదీప్, పునీత్, వినోద్, నితిన్, నీరజ్ రెడ్డి, శేష రెడ్డి, వెంకట్ నాయక్, వరుణ్, కరుణాకర్, ముని, తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల మహా పాదయాత్రకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంఘీభావం

### జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభమైన అయ్యప్ప మహా పాదయాత్ర

**ప్రజాభూమి - పులివెందుల**

శబరిమల మహా పాదయాత్ర అయ్యప్ప స్వాములకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. శబరిమల అయ్యప్ప దర్శనా నికి మహా పాదయాత్ర చేపట్టిన వైఎస్ఆర్సిపి నాయకులు బండి శ్రీనివాసుల రెడ్డి గురుస్వామికి మాజీ ముఖ్యమంత్రి చరవాణి ద్వారా మహా పాదయాత్ర విశేషాలు, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అయ్యప్ప మహా పాద యాత్ర విజయవంతంగా సాగి శబరిమల చేరుకోవడంతో వైయస్ జగన్మో హన్ రెడ్డి బండి శ్రీనివాసులరెడ్డి స్వామి కి అభినందనలు తెలిపారు.



# ఉపాధి, పరిశ్రమల పేరుతో కూటమి ప్రభుత్వ భూదోపిడీ

- ఊరూ పేరు లేని సంస్థకు కారుచౌకగా భూములు అప్పగింత
- రూ.1, 50 పైసలకే రియల్ సంస్థలకు భూపందేరం
- ఆపై అడ్డగోలుగా అదనపు రాయితీలు
- ఏం ఉద్యోగాలిస్తాయని రియల్ సంస్థలకు భూకేటాయింపులు
- లులూ మాల్ కు చంద్రబాబు అడ్డగోలు దోపిడీ
- 13.50 ఎకరాలు భూమి, స్టాంప్ డ్యూటీ మినహాయింపు, రూ.250 కోట్లు రాయితీలు
- ఇదే లులూ గుజరాత్ లో భూమలు ఎందుకు కొంటోంది?
- ఏపీకి గుజరాత్ కి ఏంటి తేడా?
- సూటిగా ప్రశ్నించిన గుడివాడ అమర్నాథ్
- లోకేష్ ప్రమోషన్ కోసం ప్రభుత్వ ధనంతో ప్రచారం
- ఆత్మస్తుతి పరనింద- ఇదే చంద్రబాబు నైజం
- మండిపడ్డ అమర్నాథ్

**ప్రజాభూమి ప్రతినిధి - విశాఖపట్నం**

విశాఖ విజన్ డాక్యుమెంటు రూపొందించిన ఘనత వైయస్.జగన్ దేనని.. అందులో భాగంగానే వైజాగే రాష్ట్రానికి ఎకనమిక్ గ్రోత్ ఇంజన్ అన్న విషయాన్ని ఆనాడే చెప్పారని వైయస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... నాటి వైయస్సార్సీపీ ప్రభుత్వ కార్యాచరణ ప్రణాళికే... నేడు చంద్రబాబు నోట వినిపిస్తుందన్న ఆయన... మా విజన్ డాక్యమెంటులో భాగమే విశాఖలో ఇన్ఫోసిస్ ఏర్పాటైందన్నారు. తద్వారా ఇతర పరిశ్రమల రాకకూ మార్గం సుగమం అయిందన్న అమర్... ఎవరది విజన్? ఎవరు విజనరీ? ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉపాధి, పరిశ్రమల పేరుతో కూటమి భూదోపిడీ పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం... ఊరూ పేరు లేని సంస్థకు కారుచౌకగా భూములు అప్పగిస్తోందని మండిపడ్డారు. ఏం ఉద్యోగాలిస్తాయని రియల్ సంస్థలకు కారుచౌకగా భూకేటాయింపులు చేస్తున్నారని ప్రశ్నించారు. మరోవైపు 13.50 ఎకరాలు భూమి, స్టాంప్ డ్యూటీ మినహాయింపు, రూ.250 కోట్లు రాయితీలు కల్పిస్తూ... లులూ మాల్ కు చంద్రబాబు అడ్డగోలుగా కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్ ప్రమోషన్ కోసం ప్రభుత్వ ధనంతో ప్రచారం చేస్తూ, ఆత్మస్తుతి పరనింద తప్ప... చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని తేల్చి చెప్పారు. ఇంకా ఏమన్నారంటే...

**విశాఖ విజన్ వైయస్.జగన్ దే...**

విశాఖ నగరానికి ఉన్న అవకాశాలు, ఇక్కడ ఉన్న వనరులు, వైయస్.జగన్ హయాంలో విశాఖ నగరానికి ఇచ్చిన విజన్ డాక్యుమెంట్లు, ఈ ప్రాంత భవిష్యత్తు గురించి మేం రూపొందించిన కార్యాచరణ ప్రణాళికే.. ఇవాళ సీఎం చంద్రబాబు నోటి నుంచి వస్తున్నాయి. రాష్ట్రంలో నాలుగోదఫా ముఖ్యమంత్రిగా చేస్తున్న చంద్రబాబు గతంలో 2014-19 మధ్యలో విశాఖపట్నం వనరులు, ఇక్కడున్న అవకాశాలను మీలాంటి విజనరీ ఎందుకు గుర్తించలేకపోయారు? అమరావతి అని చెబుతూ నాటి నుంచి నేటి వరకూ అదే పాట ఎందుకు పాడుతున్నారు? ఇవాళ విశాఖలో కాగ్నిజెంట్ వంటి సంస్థలతో పాటు మరికొన్ని కంపెనీలకు శంకుస్థాపన చేశారు. పరిశ్రమలు, కొత్త కంపెనీలు రావడం ఒక నిరంతర ప్రక్రియ. కోవిడ్ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను బేరీజు వేసుకుని, దేశంలో కొన్ని నగరాలకే ఐటీ కంపెనీలు అనుబంధమై ఉన్న తరుణంలో, టయర్ టూ సిటీల వైపు పెద్ద సంస్థలను అడుగులు వేస్తున్న తరుణంలో వాటిని మా హాయాంలో అవకాశంగా తీసుకున్నాం. పెద్ద కంపెనీలను విశాఖ వస్తే.. మిగిలినవి కూడా ఇక్కడకి రావడానికి ఆసక్తి చూపుతాయన్న ఆలోచనతోనే ఆ రోజు ఇన్ఫోసిస్ కంపెనీని విశాఖపట్నం తీసుకొచ్చాం.

**చంద్రబాబు అడ్డగోలు భూకేటాయింపులు...**

ఆ రోజు ఏ సంస్థకూ రూపాయికే భూములిచ్చిన పరిస్థితులు లేవు. ప్రభుత్వం మీద నమ్మకం, ఆ ప్రాంతంలో ఉన్న వనరులు సౌలభ్యం మేరకు ఏ కంపెనీ అయినా పెట్టుబడి పెడుతుంది. ఇన్ఫోసిస్ ను విశాఖలో నెలకొల్పాలని చెప్పినప్పుడు.. విశాఖ చుట్టుపక్కల ప్రాంతాలకు చెంది, దేశంలో వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్నవాళ్లు ఎంతమంది విశాఖపట్నం రీలొకేట్ కావడానికి సిద్ధంగా ఉన్నారని ఇన్ఫోసిస్ సర్వే చేస్తే... దాదాపు 3000-3500 మంది ఆసక్తి చూపారు. అప్పుడే దాదాపు 1000 మందితో డెవలప్ మెంట్ సెంటర్ ప్రారంభిస్తే... ఇవాళ అది కాస్తా రెండువేలకు చేరింది. తర్వాత టీసీఎస్ తో మాట్లాడం. ఇవాళ మంత్రిగారు మాట్లాడుతూ.. కాగ్నిజెంట్ చేసిన సర్వేలో ఈ చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన 3వేల మంది విశాఖ రీలొకేట్ అవ్వడానికి ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. కానీ టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్ వంటి మేజర్ కంపెనీలు పేరిట వీటిని ముందుపెట్టి.. ఆయా సంస్థల పేరుతో పెద్ద ఎత్తున భూపందేరం జరుగుతుందని ప్రజలు గమనించారు. పెద్ద సంస్థలకు భూములివ్వడంలో తప్పులేదు. వారిని తీసుకువచ్చి భూములివ్వడంలో తప్పులేదు. వారిని మేము కూడా ఆహ్వానిస్తాం. కానీ రియల్ ఎస్టేట్ సంస్థలకు మీరు ఎందుకు రూ.1, 50 పైసలకే భూములు కేటాయిస్తున్నారు. ఇందులో ఉన్న మీ స్వలాభం ఏమిటి? ఎందుకు ఈ పెద్ద కంపెనీల పేరిట ఈ రకమైన భూపందేరాలు చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సత్వా గ్రూపు, కపిల్ గ్రూపు అని రకరకాల పేర్లతో రూ.20, రూ.25 కోట్ల ఖరీదు చేసే భూములను కేవలం రూ.50 లక్షలు, రూ.1 కోటికి కేటాయిస్తుంటే.. దీని వెనుక ఉన్న మీ లాలూచీ ఏమిటి? ఇవే గ్రూపులకు పక్కనున్న తెలంగాణా, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తుంటే.. మనం కూడా ఇస్తున్నామని చెప్పడంలో ఓ అర్థం ఉంటుంది. ప్రజలు కూడా అంగీకరిస్తారు. కానీ ఇవే సంస్థలు పక్కరాష్ట్ర ప్రభుత్వాలు భూములుకు వేలం నిర్వహిస్తే.. రూ.100, రూ.150 కోట్లకు భూములు కొంటుంటే.. ఇక్కడ ఎందుకు ఇంత తక్కువ ధరకు ఇస్తున్నారు? అవేవీ ఐటీ సంస్థలు కావే? అవన్నీ రియల్ ఎస్టేట్ సంస్థలు. వాటికి రూ.1, 50 పైసలకే ఎలా భూములు కట్టబెడతారు? విశాఖలో ఉన్న ప్రభుత్వ భూములే తక్కువ, ఇక్కడున్న ప్రతి సెంటు భూమీ విలువైనది, దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కానీ ఈ మధ్య కాలంలో ప్రభుత్వం 400-500 ఎకరాల భూముల కట్టబెట్టింది. ఏదీ కూడా మార్కెట్ లో ఎకరా రూ.10 నుంచి రూ.20 కోట్లు తక్కువ లేని భూములను రూ.1, 50 పైసలకే కట్టబెడుతున్నారు. ప్రజలకు, ప్రభుత్వ ఆస్తులకు కస్టోడియన్ గా ఉండాల్సిన ప్రభుత్వం .. కంచే చేను మేసిన చందంగా వ్యవహరిస్తుంటే ఈ ప్రభుత్వం ఎందుకు?

**రియల్ ఎస్టేట్ సంస్థలకూ దోపిడీ...**

ఈ ప్రభుత్వం జారీ చేసిన జీవోలు చూస్తే... సత్వా, కపిల్ సంస్థలకిచ్చిన భూముల్లో 50 శాతం రెసిడెన్షియల్ కింద వాడుకోవాలని జీవో ఇచ్చారు. అంటే విల్లాలు, అపార్టమెంట్లు కట్టుకోవాలని జీవో ఇచ్చారు. విల్లాలు, అపార్ట్ మెంట్లు కట్టుకుంటే ఉద్యోగాల కల్పన జరుగుతుందా? భూములను తక్కువకే కట్టబెట్టడంతో పాటు వారి నిర్మాణఖర్చులో ఎస్ ఎఫ్ టి కి రూ.2వేల వరకు క్యాపిటల్ సబ్సిడీ ఇన్సెంటివ్ గా ఇస్తామని చెబుతున్నారు. భూములు చౌకగా ఇవ్వడంతోపాటు వారు భవనాలు కట్టడానికి డబ్బులు కూడా ప్రభుత్వం ఇవ్వడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ప్రయోజనం ఏమిటి? పైగా కంపెనీలకు ఇచ్చిన జీవోల్లో మీరు మీకిచ్చిన లక్ష్యాలు సాధిస్తేనే రిజిస్టర్ చేస్తామని ఎక్కడా నిబంధన లేదు. సాధారణంగా ఏపీఐఐసీ ద్వారా ప్రభుత్వాలు భూమిలిచ్చిన తర్వాత... వారు ఏడాదో, రెండేళ్ల తర్వాతే మీ నిర్మాణాలు ఎందుకు పూర్తిచేయలేదు అని అడిగితే కోర్టులనాశ్రయిస్తున్నారు. అలా ఈ రాష్ట్రంలో ఏపీఐఐసీకి సంబంధించి 17వేల ఎకరాలు లీగల్ ఇష్యూష్ లో ఉన్నాయి. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఇవాళ భూమిలిచ్చిన సంస్థలు మార్కెట్ లేదన్న సాకుతో నిర్మాణాలు చేయకపోతే.. రెండేళ్ల తర్వాత మీరు నోటీసులిస్తే కోర్టుకు వెళతారు. అప్పుడు ఆ భూములన్నీ నిరుపయోగంగా పడి ఉంటాయి. ఎవరికీ ఉపయోగం లేదు.ఇవాళ లులూ మాల్ నే తీసుకుంటే 13.50 ఎకరాలు, 99 సంవత్సరాల లీజు, స్టాంప్ డ్యూటీ మినహాయింపు, రూ.250 కోట్లు ఇన్సెంటివ్స్ ఇచ్చినా.. 14 ఏళ్లుగా లులూ మాల్ విశాఖలో కడతామని చెబుతున్నారు. ఇదే లులూ మాల్ గుజరాత్ లో తమ మాల్స్ నిర్మాణం కోసం భూమి కొనుగోలు చేస్తుంది. ఏపీకి, గుజరాజ్ తి ఏంటి తేడా అని చూస్తే... అక్కడ చంద్రబాబు లేడు, ఇక్కడ చంద్రబాబు ఉన్నాడన్నదే తేడా. ఇదే లులూ సంస్థ హైదరాబాద్ లో అద్దెకు భవనాలు లీజుకు తీసుకుంటుంది. సొంత రాష్ట్రం కేరళలో కూడా భూములు కొంటుంది. ఇక్కడ మాత్రం చంద్రబాబు సంతర్పణ చేస్తారు. ఉచితంగా ఇవ్వడానికి చంద్రబాబు ఉన్నాడు కాబట్టి తీసుకుంటున్నారు. ఇదంతా కొడుకు పబ్లిసిటీ, ప్రమోషన్ కోసమే. ప్రభుత్వ పెయిడ్ ప్రచారాన్ని, తన కొడుకు ప్రమోషన్ కోసం వాడుకుంటున్న ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉండడం బాధాకరం.

**ఇస్తామన్న 20 లక్షల ఉద్యోగాలెక్కడ...**

ఇవాల ఏడెనిమిది సంస్థలకు శంకుస్థాపనల చేస్తున్నామని పత్రికల్లో యాడ్స్ ఇస్తూ.. 40వేల ఉద్యోగాలిస్తామని ప్రకటనలు ఇచ్చారు. పూర్తి వివరాలు చూస్తే.. ఒక సంస్థ 8 సంవత్సరాల తర్వాత 25వేల ఉద్యోగాలిస్తుందని, మరో సంస్థ 500 ఉద్యోగాలిస్తుందని ఉంది. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగఅవకాశాలిస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తై దాదాపు రెండేళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ఇంతవరకు ఎంతమంది యువతకు ఎన్ని ఉద్యోగాలిచ్చారు? ఎంతమందిని ఉద్యోగాల్లోంచి తొలగించారో, ఎంతమందిని రోడ్డున పడేశారో నేను చెబుతాను. రెండేళ్లలో మీరిచ్చిన ఉద్యోగాలేవీ కనిపించడం లేదు, మరో మూడేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఎలా ఇస్తారు? ఉద్యోగాలు లేని యువతకు రూ.3వేల నిరుద్యోగభృతి ఇస్తామన్నారు, అదీ లేదు. ఏడాదికి 3 ఉచిత సిలెండర్లు అన్నారు, అది కూడా లేదు. ప్రచారం తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఇవాళ కూడా హైదరాబాద్, చార్మినార్ అదే సొంత డబ్బా మొదలుపెట్టారు. ఆత్మస్తుతి పరనింద తప్ప మరొకటి లేదు. ఇప్పిటికైనా మార్కెటింగ్ ఆపి, చేయాల్సిన పనుల మీద దృష్టిపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ రాష్ట్రానికి విశాఖపట్నమే ఎకనమిక్ గ్రోత్ ఇంజన్ అని వైయస్.జగన్ విశాఖ శక్తి సామర్థ్యాలు గురించి చెప్పిన మాట ప్రకారం మీరు ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన పరిస్థితి వచ్చిందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఎవరు విజనరీయో అన్న విషయాన్ని ప్రజలు గమనించాలని అమర్నాద్ విజ్ఞప్తి చేశారు. అనంతరం పాత్రికేయుల ప్రశ్నలకు బదులిస్తూ....డేటా సెంటర్ విషయంలో ఇప్పటికే మా పార్టీ విధానం స్పష్టం చేశాం. తాజాగా ప్రభుత్వం కూడా కేబినెట్ లో మొత్తం గూగుల్ సంస్థ తమ హక్కులన్నీ ఆదానీకి ఇస్తున్నాం. భూమి కేటాయింపులు, రాయితీలు, మినహాయింపులు అన్నీ అనుబంధ సంస్థ అయిన ఆదానీకీ ఇమ్మని చెప్పారు. దీని ప్రకారం ఎవరి తీసుకొచ్చారో మీరు అర్థం చేసుకోవచ్చు. ఆ రోజు మేము ఆదానీకీ డేటా సెంటర్ గురించి భూములు కేటాయిస్తే... మొత్తం ఆదానీకీ దోచిపెడుతున్నారని గగ్గోలు పెట్టిన మీరందరూ ఇవాళ అదే ఆదానీతో కూర్చుని మాట్లాడుతున్నారు. వైయస్.జగన్ తో ఆదానీ మాట్లాడితే ఆదానీ తప్పు, ఇవాళ మీతో కూర్చుని మాట్లాడితే ఆదానీ మంచివాడు, ఇదేనా చంద్రబాబు ఉద్దేశం? డిప్యూటీ సీఎం ఇటీవల కాలంలో పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్ళడం చూశాం. పత్రికల్లో ఇవాల యాడ్స్ చూస్తే.. గతానికి ఇప్పటికీ తేడా చాలా స్పష్టంగా తెలుస్తుంది. ఎన్నికలకు ముందు మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఉండేవాళు.. ఇవాళ సీఎం చంద్రబాబు, సకలశాఖా మంత్రి లోకేష్ తప్ప మరెవ్వరూ కనబడ్డం లేదు. భివృద్ధి వికేంద్రీకరణ మా పరిపాలన, విజన్. దాన్ని కూటమి నేతలు అనుసరించే పరిస్థితి మేం తీసుకొచ్చాం. స్కూళ్లు, ఆసుపత్రులు ఎలా మార్పు చేశామో చూశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ దాదాపు 1.50 కోట్లకు పైగా సంతకాలు చేశారు. ప్రభుత్వ వ్యతిరేకతకు ఇదే నిదర్శనం. 2014-19 మధ్యలో 20 లక్షల కోట్ల పెట్టుబడులు, 40 లక్షల ఉద్యోగాలని చంద్రబాబు చెప్పారు. మరలా అదే చెబుతారు. ఆ రోజు చెప్పిన 20 లక్షల కోట్లకు వచ్చింది రూ.35వేల కోట్లు పెట్టుబడులు మాత్రమే. అంటే ఇంచుమించు 2 శాతం వచ్చింది, అంతకంటే ఆయన గురించి, ఆయన ప్రచార పిచ్చి గురించి ఇంకేం చెప్పలేమని స్పష్టం చేశారు.

## టెక్నాలజీతో సమానంగా పోటి పడాలి

### ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



**ప్రజాభూమి - వేంపల్లె**

మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీతో సమానంగా పోటి పడాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. శుక్రవారం డ్రోన్ టెక్నాలజీ పై హ్యాండ్స్ ఆన్ వర్క్ షాప్ ని ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని రిసోర్స్ పర్సన్స్ డా.సందీప్, అఖిల్, అల్తాఫ్ లు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు ప్రాథమిక సుత్రాలు, హ్యాండ్స్ ఆన్ ప్రాక్టికల్స్ శిక్షణని అందిస్తున్నారు. అలాగే డైరెక్టర్ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. వ్యవసాయం, సర్వైలెన్స్, విపత్తు నిర్వహణ, పరిశ్రమల్లో వినియోగించే విస్తృత అన్వయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ కోఆర్డినేటర్ డా.కొండారెడ్డి, ట్రిపుల్ ఐటీ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలి

### - వార్షికోత్సవ వేడుకల్లో షీలా రెడ్డి విద్యార్థులకు పిలుపు



**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య ఛేదన కోసం పట్టుదలతో శ్రమించాలని కేంద్ర విశ్వవిద్యాలయ డీన్ షీలా రెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం పూలకుంట సమీపంలో ఉన్న లోటస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు నీలకంఠారెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర విశ్వవిద్యాలయం డీన్ షీలా రెడ్డి, కేశవరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో గ్రామీణ ప్రాంతంలో లోటస్ పాఠశాలలు స్థాపించి విద్యార్థులకు విద్యాదానం చేయడంపై నీలకంఠారెడ్డిని అభినందించారు.శఎంతోమంది విద్యార్థులను లోటస్ పాఠశాల ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిందన్నారు. ఉపాధ్యాయులు చిన్నారులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది దేశానికి అందించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించారు. అనంతరం విద్యాసంస్థల డైరెక్టర్ ప్రజిత్ రెడ్డి కార్యక్రమానికి హాజరైన ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కార్యదర్శి అనిల్కుమార్, ఇతర ప్రముఖులతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా దాసరి భానుప్రకాష్



**ప్రజాభూమి - పులివెందుల**

కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పులివెందులకు చెందిన బీజేపీ సాంస్కృతిక శాఖ రాష్ట్ర కన్వీనర్ దాసరి భానుప్రకాష్ నియామకమ య్యారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 13 జిల్లాలకు గ్రంథాలయ సంస్థ చైర్మన్లను నియ మిస్తూ ఉత్తర్వులు విడుదల చేయగా అందులో బీజేపీకి కడప జిల్లాను కేటాయించగా భారతీయ జనతాపార్టీలో గత పది సంవత్సరాలుగా కీలకంగా వ్యవహరిస్తూ పార్టీలో భానుప్రకాష్ తనదైన ముద్ర వేసుకున్నారు. బీజేపీలో చురుకుగా ఉంటూ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో ఆయనకు ఈ పదవి దక్కినట్లు తెలుస్తోంది. ఈసందర్భంగా భానుప్రకాష్ మాట్లాడుతూ తనను కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## డిశంబరు 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం

- 18 నుంచి జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాలు
- ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాల్లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహణ
- జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు



**ప్రజాభూమి ప్రతినిధి - అనకాపల్లి**

జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 18 నుంచి 24 వరకు జాతీయ వినియోగదారుల వారోత్సవ వేడుకలు జరగనున్నాయని జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు తెలిపారు. ఈ నెల 24వ తేదిన జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకలు ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అదికారులతో కలెక్టరు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ 2025 సంవత్సరానికి 'డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం' అనే థీమ్ తో ఈ వేడుకలను రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 18 నుంచి 24 వరకు నిర్వహిస్తున్న జాతీయ వినియోగదారుల వారోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 'డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం' అంశంపై విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. పది వేలు, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.7,500, రూ.5 వేలు నగదు, ప్రశంసా పత్రాలను విశాఖపట్నం లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో విజేతలకు అందజేస్తారని, జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిగా రూ.5 వేలు, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.3 వేలు, రూ. 2 వేలు నగదు, ప్రశంసా పత్రాలను జిల్లా స్థాయి కార్యక్రమంలో విజేతలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు, కన్స్యూమర్ క్లబ్ విద్యార్థులతో వినియోగదారుల ప్రవర్తన, బాధ్యతాయుతమైన వినియోగదారునిగా వ్యవహరించడం మొదలగు అంశాలపై ప్రతిజ్ఞ ఉంటుందన్నారు. అదే విధంగా వారం రోజులపాటు జరగనున్న జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకల సందర్భంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో %×జుజ% (సమాచారం, విద్య, కమ్యూనికేషన్) సామగ్రితో ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాలలలో నిర్వహించే అన్ని కార్యక్రమాల ఫోటోలు LEAP (పాఠశాల విద్య) మరియు జ్ఞానభూమి (ఇంటర్మీడియట్ విద్య) డిజిటల్ ప్లాట్ఫారమ్లలో అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లయి, వాణిజ్య పన్నులు, లీగల్ మెట్రాలజీ, ఆరోగ్యం, విద్య, రవాణా, వినియోగదారుల సంఘాలు, ఆహార భద్రత మొదలగు వినియోగదారుల వ్యవహారాలకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి జాతీయ వినియోగదారుల వారోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సప్లయి అధికారి కె.వి.ఎల్.ఎన్.మూర్తి, జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావునాయుడు, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాఅధికారి ఎం. వినోద్ కుమార్, తూనికల కొలతలశాఖ సహాయ కంట్రోలర్ బి.రామచంద్రయ్య, ఫుడ్ ఇనస్పెక్టరు కె.సతీష్ కుమార్, వినియోగదారుల సంఘాల అద్యక్షులు కాండ్రేగుల వెంకటరమణ, ఎన్. సంజీవరావు, బి.త్రినాధరాజు, రెడ్డి సత్యనారాయణ, పి. భువనేశ్వరరావు, ఆర్. రాంబాబు, ఆర్. శివసత్యనారాయణ, ఎం. యల్లారావు, పి.రాజు, ఇ.ఎస్.ఎన్. మూర్తి, డి.ఎన్.ఎస్.భవాని, కె.వి. సత్యనారాయణ పాల్గొని కార్యక్రమం నిర్వహణపై సలహాలు అందజేసారు.